భవిష్యత్ ప్రజాపాలన

మా వార్త రేపటి భవిష్యత్తుకు నిదర్శనం

bhavishyatprajapalana.in / epaper.bhavishyatprajapalana.in

తెలుగు దినపత్రిక

ASN NEWS

ఎడిటర్ : చిట్ల విజయ్‌కుమార్ రెడ్డి తెలంగాణ - రంగారెడ్డి సంపుటి : 01 సంచిక : 272 ఆదివారం , నవంబర్ 01, 2026 , పేజీలు - 12 వెల : 1 /-

తెలంగాణలో బ్యాలెట్ ఎన్నికలకు సిద్ధమా?

హైదరాబాద్, అక్టోబరు 31 : తెలంగాణలో బ్యాలెట్ పేపర్ ద్వారా ఎన్నికలకు వెళ్తే బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు రాజీనామా చేసేందుకు సిద్ధమని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ సవాల్ చేశారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సిద్ధమైతే తాను, తమ పార్టీ కేంద్ర నాయకత్వాన్ని ఒప్పిస్తామని స్పష్టం చేశారు. ఈనాటి ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (సర్) ప్రక్రియతోనే దేశంలో కాంగ్రెస్ అధికారం కోల్పోయిందా..? అని ప్రశ్నించారు. తమిళనాడులో 60 ఏళ్ల నుంచే కాంగ్రెస్ అడ్రస్ లేకుండా పోయిందని ప్రస్తావించారు. (శనివారం) హైదరాబాద్‌లోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో మీడియాతో బండి సంజయ్ మాట్లాడారు. మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు 2004లో చనిపోతే ఆయన ఓటు ఇంకా ఉందని, తొలగించాలా? వద్దా అని ప్రశ్నించారు. ఈ దేశం కాని వాళ్లు అక్రమంగా వలస వచ్చి ఓటర్‌గా నమోదు చేసుకుని ఈ దేశ రాజకీయాలను శాసిస్తామంటే ఊరుకోవాలా అని ధ్వజమెత్తారు.

'ఎలాంటి సాయానికైనా సిద్ధం'

ఏపీ మంత్రికి తెలంగాణ డిప్యూటీ సీఎం ఫోన్

హైదరాబాద్ : మంత్రి గొట్టిపాటి రవి కుమార్‌కు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఫోన్ చేశారు. ఆర్నబ్ తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్ పునరుద్ధరణ పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయి పరిస్థితులను ఉపముఖ్య మంత్రికి మంత్రి గొట్టిపాటి రవి వివరించారు. సిబ్బంది, సామాగ్రిని కొరత ఉంటే తెలియజేయాలని భట్టి కోరారు. తెలంగాణ నుంచి ఎలాంటి సాయమైనా చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో 1,100 మందికి పైగా తెలంగాణ విద్యుత్ సిబ్బంది పని చేస్తున్నారని ఏపీ మంత్రి తెలిపారు. ఏపీ డిస్కంలకు చెందిన 4,400 మంది సిబ్బంది విద్యుత్ పునరుద్ధరణ పనుల్లో ఉన్నారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు.

'ఢిల్లీ మార్చ్'కు రాహుల్ పిలుపు

అనుమతి లేదన్న పోలీసులు

న్యూ ఢిల్లీ : నవంబర్ 1న ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో ఇండి కూటమి తలపెట్టనున్న భారీ ర్యాలీలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ప్రజలకు పిలుపునిచ్చారు. రాజకీయ పార్టీలు, పౌరులు, యువకులు అధిక సంఖ్యలో తరలిరావాలని అన్నారు. శనివారం తన 'ఎక్స్'? ఖాతాలో ర్యాలీకి సంబంధించిన వివరాలను ప్రకటించారు. ఆదివారం మధ్యాహ్నం 12గంటలకు మింటో రోడ్- కన్నాట్ ప్లేస్ జంక్షన్ నుంచి ప్రారంభమయ్యే మార్చ్, రామ్‌లీలా మైదానం వరకు సాగుతుందని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఎన్నికల కమిషన్ కలిసి భారత ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యం చేస్తున్న తీరుపైనే ఈ నిరసన చేపడుతున్నట్లు రాహుల్ పేర్కొన్నారు.

తెలంగాణలో క్రాప్ హాలిడేపై మంత్రి తుమ్మల క్లారిటీ

రైతన్నలు ఆయిల్‌పామ్ సాగు వైపు మొగ్గు చూపాలి.

హైదరాబాద్, అక్టోబరు 31 : రాష్ట్రంలో క్రాప్ హాలిడేపై తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు క్లారిటీ ఇచ్చారు. తెలంగాణలో ప్రభుత్వం ఎక్కడా క్రాప్ హాలిడే ప్రకటించలేదని స్పష్టం చేశారు. (శనివారం) హైదరాబాద్‌లో మీడియాతో మంత్రి తుమ్మల మాట్లాడారు. క్రాప్ హాలిడేపై ప్రతిపక్షాల నేతలు చేస్తున్న ప్రచారం అవాస్తవమని.. రైతులు ఈ విషయాన్ని నమ్మొద్దని అన్నారు. ఎల్‌నినో ప్రపంచవ్యాప్త విపత్తు అని.. ఈ విషయంలో ముందస్తు జాగ్రత్తలను తాము తీసుకుంటున్నామని తెలిపారు. ఆరు నెలలుగా రైతన్నలకు ఎల్‌నినోపై అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు. అధిక నీరు అవసరమయ్యే పంటలకు బదులుగా ఆరుతడి, సమీకృత పంటల సాగుకు ప్రోత్సాహం కల్పిస్తున్నామని చెప్పుకొచ్చారు.ప్రతి వారం వాతావరణం, వర్షపాతం, భూగర్భ జలాల వివరాలను అన్నదాతలకు చేరవేస్తున్నట్లు మంత్రి తుమ్మల వెల్లడించారు. రైతులకు సబ్సిడీపై ప్రత్యామ్నాయ పంటల విత్తనాలను పంపిణీ చేస్తున్నామని అన్నారు. తెలంగాణలో 365 మండలాలను కరవు మండలాలుగా ప్రకటించి, రైతన్నలకు అండగా తమ ప్రభుత్వం ఉందని స్పష్టం చేశారు. ఖరీఫ్ పంటలను కాపాడేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటాన్నామని చెప్పారు. అన్నదాతలకు కనీస మద్దతు ధర కంటే ఎక్కువ ధర లభిస్తోందని తెలిపారు. రైతన్నలను నష్టాల నుంచి కాపాడేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

ఐపీటీవీ, సెక్రటేరియట్ కార్డుల కోసం ఆస్కాని మారుతి సాగర్ గట్టి డిమాండ్!

కేబుల్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని ఐ అండ్ పీఆర్ కమిషనర్‌కు వినతి

హైదరాబాద్, అక్టోబర్ 31 (భవిష్యత్ ప్రజాపాలన): కేబుల్ జర్నలిస్టుల హక్కుల సాధన కోసం ఆస్కాని మారుతి సాగర్ మరోసారి తన గళాన్ని వినిపించారు. ఆయన ఆధ్వర్యంలో కేబుల్ జర్నలిస్టుల ప్రతినిధి బృందం ఐ అండ్ పీఆర్ కమిషనర్ ముకుంద రెడ్డి గారిని కలిసి జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించింది.ఈ సందర్భంగా కేబుల్ టీవీ రంగంలో పనిచేస్తున్న జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని ఆస్కాని మారుతి సాగర్ బలంగా డిమాండ్ చేశారు. అదేవిధంగా ఐపీటీవీ (IPTV), సెక్రటేరియట్ మీడియా కార్డుల మంజూరు విషయంలోనూ అధికారులను ప్రశ్నిస్తూ, అర్హులైన జర్నలిస్టులకు గుర్తింపు కార్డులు కల్పించాలని స్పష్టంగా కోరారు.

కేబుల్ టీవీ జర్నలిస్టులు కూడా ప్రజాసమస్యలను ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, అలాంటి జర్నలిస్టులకు ప్రభుత్వ పరంగా తగిన గుర్తింపు, గౌరవం కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన వివరించారు.జర్నలిస్టుల సమస్యలను సానుకూలంగా పరిశీలించి, అక్రిడిటేషన్, ఐపీటీవీ, సెక్రటేరియట్ కార్డుల అంశాలపై తగిన నిర్ణయం తీసుకోవాలని అధికారులను కోరారు.ఈ సమావేశంలో ఐ అండ్ పీఆర్ కమిషనర్ ముకుంద రెడ్డి, జాయింట్ కమిషనర్ జగన్ తదితరులు పాల్గొన్నారు.కేబుల్ జర్నలిస్టులకు న్యాయబద్ధమైన గుర్తింపు, హక్కులు కల్పించే వరకు తమ ప్రయత్నాలు కొనసాగిస్తామని ఆస్కాని మారుతి సాగర్ స్పష్టం చేశారు.

ఎల్ నినో నేపథ్యంలో ప్రత్యామ్నాయ తాగు నీటి ఏర్పాట్లకు ప్రత్యేక నిధులు

హైదరాబాద్, అక్టోబర్ 31: ఎల్ నినో నేపథ్యంలో ప్రత్యామ్నాయ తాగు నీటి ఏర్పాట్లకు ప్రత్యేక నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి సీతక్క వెల్లడించారు. శనివారం హైదరాబాద్‌లో గ్రామీణ ప్రాంతాల్లో తాగు నీటి సరఫరాపై ఇంజినీర్లతో మంత్రి సీతక్క టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సింగూరు ప్రత్యామ్నాయ తాగు నీటి అవసరాలకు రూ.120 కోట్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు.సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాలకు ప్రత్యేక నిధులు విడుదల చేస్తామని మంత్రి సీతక్క చెప్పారు. ఇతర జిల్లాల్లో తక్షణ తాగు నీటి అవసరాల కోసం రూ. కోటి చొప్పున నిధులు మంజూరు చేస్తున్నట్లు వివరించారు. అలాగే తాగు నీటి సరఫరాలో అంతరాయం లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఇంజనీర్లను ఆదేశించారు. నీటి ఎద్దడి ప్రాంతాల్లో బోరు బావులను అద్దెకు తీసుకుని.. ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరాకు ఏర్పాట్లు చేయాలని వారికి సూచించారు.చేతి పంపులు, బావులు, స్థానిక నీటి వనరులను ప్రజలకు అందుబాటులో ఉంచాలని ఇంజనీర్లకు మంత్రి సీతక్క స్పష్టం చేశారు.

కేబుల్ జర్నలిస్టుల హక్కుల సాధనలో ఆస్కాని మారుతి సాగర్ నిరంతర పోరాటం!

అక్రిడిటేషన్ కార్డుల నుంచి ఐపీటీవీ, సెక్రటేరియట్ మీడియా కార్డుల వరకు జర్నలిస్టుల పక్షాన అండగా నిలుస్తున్న నాయకత్వం

హైదరాబాద్, నవంబర్ 1 (భవిష్యత్ ప్రజాపాలన): కేబుల్ టీవీ రంగంలో పనిచేస్తున్న జర్నలిస్టుల సంక్షేమం, హక్కులు, వృత్తిపరమైన గుర్తింపు కోసం ఆస్కాని మారుతి సాగర్ చేస్తున్న కృషి అభినందనీయం. కేబుల్ టీవీ రంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఎన్నో ఏళ్లుగా ఆయన నిరంతరం శ్రమిస్తూ, జర్నలిస్టుల పక్షాన తన గళాన్ని వినిపిస్తున్నారు.కేబుల్ టీవీ రంగానికి సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం అధికారుల నుంచి ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, మంత్రుల వరకు పలుమార్లు తన వాదనను వినిపిస్తూ జర్నలిస్టుల హక్కుల సాధన కోసం కృషి చేశారు. స్టూడియోల సమస్యలు మొదలుకొని కేబుల్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డుల మంజూరు అంశం వరకు ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ ముందుకు సాగారు.

అక్రిడిటేషన్ కార్డుల సాధనలో ఆయన చేసిన నిరంతర ప్రయత్నాలు కేబుల్ జర్నలిస్టుల్లో కొత్త ఆశలు నింపాయి. కేబుల్ టీవీ రంగానికి తగిన గుర్తింపు, జర్నలిస్టులకు సముచిత గౌరవం లభించాలన్నదే ఆయన ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు.

ఇటీవల కూడా ఆస్కాని మారుతి సాగర్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల ప్రతినిధి బృందం ఐ అండ్ పీఆర్ కమిషనర్ ముకుంద రెడ్డి గారిని కలిసి పలు కీలక అంశాలపై చర్చించింది. ఈ సందర్భంగా కేబుల్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులతో పాటు ఐపీటీవీ (ఖాం),

సెక్రటేరియట్ మీడియా అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ అంశాలపై నిరంతరం కృషి చేసి అర్హులైన జర్నలిస్టులకు న్యాయం జరిగేలా చూస్తానని ఆయన హామీ ఇచ్చారు.

కేవలం హామీలకే పరిమితం కాకుండా, జర్నలిస్టుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం దిశగా ముందుకు సాగడమే తన బాధ్యతగా భావిస్తున్న ఆస్కాని మారుతి సాగర్ సేవలు కేబుల్ టీవీ రంగానికి ఎంతో అవసరం.

జర్నలిస్టులారా.. మీ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా మా

ప్రయాణం కొనసాగుతుంది. అక్రిడిటేషన్ కార్డుల సాధనతో ఆగకుండా, ఐపీటీవీ, సెక్రటేరియట్ మీడియా కార్డుల మంజూరు కోసం కూడా నిరంతరం కృషి చేస్తాం. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు న్యాయం జరిగే వరకు మీకు అండగా ఉంటాం అనే సందేశంతో ఆయన ముందుకు సాగుతున్నారు.కేబుల్ జర్నలిస్టుల ఐక్యత, హక్కుల సాధన, భవిష్యత్తు భద్రత కోసం ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా ముందుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. జర్నలిస్టుల సంక్షేమం కోసం సాగుతున్న ఈ ప్రయత్నాలకు అందరి సహకారం, మద్దతు అవసరం.

--- భవిష్యత్ ప్రజాపాలన

ఐడీబీఐ బ్యాంక్ ప్రైవేటీకరణపై కేటీఆర్ ప్రశ్నలు..

కేంద్రం పనితీరుపై ఫైర్

హైదరాబాద్, అక్టోబర్ 31: ఐడీబీఐ బ్యాంక్ ప్రైవేటీకరణలో కేంద్రం పనితీరును బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. బ్యాంక్ ప్రైవేటీకరణలో కేంద్రం పారదర్శకతను పాటించడం లేదని ఆరోపిం చారు.'ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రభుత్వ రంగ బ్యాంకులు దేశ సంపద. వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉంది. ఐడీబీఐ బ్యాంక్ విలువను తక్కువగా అంచనా వేస్తున్నారన్న వార్తలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. బిడ్లు రిజర్వ్ ధర కంటే తక్కువగా వచ్చినప్పుడు నిబంధనలు, వాల్యుయేషన్ విధానాలను ఎందుకు మార్చారు? హైదరాబాద్‌లోని విలువైన భూములతో పాటు ఐడీబీఐకి ఉన్న కీలకమైన రియల్ ఎస్టేట్ ఆస్తుల విలువను పూర్తిస్థాయిలో లెక్కలోకి తీసుకున్నారా? ఐడీబీఐ ఉద్యోగులు లేవనెత్తుతున్న అభ్యంతరాలు, ఆందోళనలను కేంద్ర ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదు? గొప్ప పేరున్న ప్రభుత్వ రంగ బ్యాంకును ప్రైవేట్ సంస్థకు అప్పగించే ముందు కేంద్ర ప్రభుత్వం ప్రజలకు స్పష్టమైన సమాధానాలు చెప్పాలి. పారదర్శకతను ఎందుకు పాటించడం లేదు? బ్యాంక్ ప్రైవేటీకరణలో ఇంత తొందర ఎందుకు?' అని కేటీఆర్ నిలదీశారు.

ఆదివారం,
నవంబర్ 01, 2026

భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక

అక్రమ భూ రిజిస్ట్రేషన్ వ్యవహారం

- **విధుల నిర్వహణలో నిర్లక్ష్యంపై ఉప్పునుంతల తహసీల్దార్ సస్పెన్షన్**
- **జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, ఉత్తర్వులు జారీ**

నాగర్‌కర్నూల్: భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ రఘు సాగర్ : జిల్లా అచ్చంపేట డివిజన్, ఉప్పునుంతల మండలం, అయ్యవారిపల్లి గ్రామంలోని సర్వే నంబర్ 115లో భూ రికార్డుల నమోదుకు సంబంధించి జరిగినట్లు గుర్తించిన అవకతవకలు, సంబంధిత పత్రాల పరిశీలనలో విధుల నిర్వహణలో వైఫల్యంపై విచారణ నివేదిక ఆధారంగా తహసీల్దార్ శ్రీమతి ఎ. సునీతను జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ హేమంత కేశవ్ పాటిల్, సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అయ్యవారిపల్లి గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 115లో 13.17 గుంటల భూమి అక్రమంగా ఇతరుల పేర్లపై నమోదైనట్లు పలు వార్తా దినపత్రికలో ప్రచురితమైన వార్త నేపథ్యంలో జిల్లా కలెక్టర్ విచారణకు ఆదేశించారు. ఈ వ్యవహారంపై అచ్చంపేట సబ్ కలెక్టర్ సలోని చాబ్రాను విచారణ అధికారిగా నియమించగా, ఆమె సమగ్ర విచారణ నిర్వహించి జిల్లా కలెక్టర్‌కు నివేదిక సమర్పించారు. విచారణలో భాగంగా పాత రెవెన్యూ రికార్డులు, పహాణీలు, ఖాస్రా, ఆర్ఓఆర్ రికార్డులు, భూ భారతి పోర్టల్‌లోని దరఖాస్తులు, రిజిస్ట్రేషన్ శాఖకు సంబంధించిన ఎన్‌కంబరెన్స్ వివరాలు తదితర పత్రాలను పరిశీలించారు. విచారణ నివేదిక ప్రకారం, సర్వే నంబర్ 115లో మొత్తం 18.17 గుంటల భూమి ఉన్నట్లు ఖాస్రా రికార్డుల్లో నమోదై ఉంది. 1971-72 నుంచి 1976-77 వరకు

ఉన్న పాత పహాణీలు, ఐబీ రిజిస్టర్ ప్రకారం మొత్తం భూమి ద్యాప రామిరెడ్డి పేరుపై నమోదై ఉన్నట్లు గుర్తించారు. నూతన ఆర్ఓఆర్ రికార్డుల ప్రకారం 13 ఎకరాల 17 గుంటలు సర్వే నంబర్ 115/Aలో ద్యాప రామిరెడ్డి పేరుపై, మిగిలిన 5 ఎకరాలు సర్వే నంబర్ 115/ఆలో పి. యాదమ్మ పేరుపై నమోదై ఉన్నట్లు విచారణలో వెల్లడైంది. భూ భారతి పోర్టల్ ద్వారా దాఖలైన పేర్ల మార్పు, సర్వే నంబర్ ఉపవిభాగాల నమోదుకు సంబంధించిన దరఖాస్తులు, వాటికి జతచేసిన పత్రాలు, డిజిటల్ సంతకాల ప్రక్రియను కూడా విచారణలో పరిశీలించారు. కొన్ని నమోదులు అసలు రెవెన్యూ రికార్డులతో సరిపోలడం లేదని, సంబంధిత పత్రాల ధృవీకరణలో లోపాలు ఉన్నట్లు నివేదికలో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో,అప్పట్లో చారకొండ తహసీల్దార్‌గా పనిచేసి ప్రస్తుతం డిప్యుటేషన్‌పై ఉప్పునుంతల తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న ఎ. సునీత, తనకు అప్పగించిన చట్టబద్ధమైన విధులను సక్రమంగా నిర్వర్తించడంలో విఫలమైనట్లు విచారణ నివేదికలో పేర్కొనడంతో ఆమెపై సస్పెన్షన్ చర్యలు చేపట్టారు. తెలంగాణ సివిల్ సర్వీసెస్ (క్లాసిఫికేషన్, కంట్రోల్ అండ్ అప్పీల్) రూల్స్, 1991లోని రూల్ 8(1)(a) ప్రకారం సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేశారు. క్రమశిక్షణా విచారణ పూర్తయ్యే వరకు లేదా తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు సస్పెన్షన్ అమల్లో ఉంటుంది.

కేంద్ర హోం శాఖ మంత్రి అమిషా ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో మహా పాదయాత్రకు సన్నాహాల సమావేశంలో
పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యదర్శి భరత్ ప్రసాద్ పోతుగంటి

హైదరాబాద్ : భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ రఘు సాగర్ : నవంబర్ 2న హైదరాబాద్‌లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా ముఖ్య అతిథిగా పాల్గొననున్న మహా పాదయాత్రకు బీజేపీ రాష్ట్ర నాయకత్వం భారీ ఏర్పాట్లు చేస్తోంది. ఈ నేపథ్యంలో నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి భరత్ ప్రసాద్ పోతుగంటి పాల్గొన్నారు.

వాయిస్ ఓవర్:

కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు సమక్షంలో ఈ సమావేశం నిర్వహించారు. మహా పాదయాత్ర నిర్వహణ, ఏర్పాట్లు, పార్టీ శ్రేణుల సమన్వయం, నాయకులకు అప్పగించాల్సిన బాధ్యతలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి, రాంచందర్ రావు పార్టీ నాయకులకు పలు సూచనలు చేస్తూ మహా పాదయాత్రను విజయవంతం చేసేందుకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతమ్ రావు, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్ర రెడ్డి, కర్ణాటక ఇన్‌చార్జ్ డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు, మంగరి శృతి, శాంతకుమార్ తదితర సీనియర్ నాయకులు

పాల్గొన్నారు. ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ, ప్రజా సమస్యలపై గళమెత్తడమే లక్ష్యంగా చేపడుతున్న ఈ మహా పాదయాత్రను విజయవంతం చేసేందుకు బీజేపీ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని సమావేశంలో పిలుపునిచ్చారు.

శ్రీశనేశ్వర స్వామికి శాస్త్రోక్తంగా తిలతైల అభిషేక పూజలు...

- **పరమశివునికి రుద్రాభిషేకాలు...**

నాగర్ కర్నూల్ : భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ రఘు సాగర్ : శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆశ్వీయుజ మాసం కృష్ణపక్షం షష్టి సప్తమి ఆరుద్ర పునర్వసు నక్షత్రము నాడు బీజినేపల్లి మండలం పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో గల శ్రీశనేశ్వర స్వామికి భక్తులచే శని గ్రహదోష నివారణకు స్వామివారికి తిలతైలా అభిషేకలు వేద మంత్రోచ్చారణల మధ్య భక్తి శ్రద్ధలతో జరిగాయి. శ్రీసార్థాసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి శనివారం నాడు ప్రత్యేకంగా తిలతైల అభిషేకాల పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ ఈ మాసంలో స్వామివారిని కొలిచిన సంతృప్తి పొంది విశేష ఫలితాన్ని భక్తులకు ఇస్తారని ఆయన అన్నారు.ప్రతి ఒక్కరు జన్మ రిత్యా,గోచార రీత్యా శనిగ్రహ దోష నివారణకు స్వామివారిని శక్తిమేరకు పూజించాలని అన్నారు. ఈ ఆలయంలో గోన బుద్ధారెడ్డి కాలంనాటి బ్రహ్మసూత్రం గల పరమశివునికి భక్తులచే రుద్రాభిషేక పూజలు, అర్చనలు, దీపారాధన నందీశ్వర స్వామి వారికి ప్రత్యేక అర్చనపూజలు భక్తులచేనిర్వహించారు. అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు.ఈకార్యక్రమం లో ఆలయ ఆలయ చైర్మన్ వెల్దండ గోపాల్ రావు, గ్రామ సర్పంచ్ టి.సుగుణమ్మ,కమిటీ సభ్యులు కెంచె రాజేష్, ప్రభాకరచారి,పుల్లయ్య, అడ్వకేట్ వీర శేఖర్ చారి, శ్రీకాంత్ రెడ్డి, ఆలయ అర్చకులు శాంతి కుమార్, ఉమమహేశ్వర్, సిబ్బంది గోపాల్ రెడ్డి భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

NHM ఉద్యోగుల సంకెళ్లు తెంచి భరోసా బతుకును ఇవ్వండి...

- **NHM ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయండి.. ఉద్యోగ భద్రత కల్పించి మా కుటుంబాలకు అండగా నిలవండి**
- **19వ రోజు నిరవధిక సమ్మెలో భాగంగా సంకెళ్లతో శాంతియుత నిరసన**
- **ముఖ్యమంత్రి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రికి NHM JAC బాధ్యుల హృదయపూర్వక విజ్ఞప్తి**

నాగర్‌కర్నూల్: భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ రఘు సాగర్ : NHM JAC నాగర్‌కర్నూల్ జిల్లా ఆధ్వర్యంలో ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం కలెక్టరేట్ ఎదుట కొనసాగుతున్న నిరవధిక సమ్మె శనివారం 19వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా చీఎవీ ఉద్యోగులు తమ చేతులకు సంకెళ్లు ధరించి వినూత్నంగా నిరసన తెలిపి ధీనంగా అర్థించారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ విధానాల నుంచి విముక్తి కల్పించి, తమకు శాశ్వత ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వానికి ఈ నిరసన ద్వారా విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా చీఎవీ జేూజ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బాలకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి దామగట్ల కుమార్ మాట్లాడుతూ.. గత 19 రోజులుగా ఉద్యోగులు తమ న్యాయమైన హక్కుల కోసం శాంతియుతంగా నిరసన తెలుపుతున్నప్పటికీ ప్రభుత్వం నుంచి ఆశించిన స్పందన రాకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజారోగ్య పరిరక్షణలో, ముఖ్యంగా కోవిడ్ మహమ్మారి సమయంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజల ప్రాణాలను కాపాడేందుకు NHM ఉద్యోగులు అందించిన సేవలు మరువలేనివని, ప్రభుత్వాలు ఉన్నిచ్చే ఉద్యోగులను కోవిడ్ వారియర్స్ గా గుర్తించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాల అమలులో కీలక పాత్ర పోషిస్తున్న 78 కేడర్ల చీఎవీ ఉద్యోగులకు నేటికీ ఉద్యోగ భద్రత లేకపోవడం ఆవేదనకరమని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రికి హృదయపూర్వక విజ్ఞప్తి చేస్తూ..

“గౌరవ ముఖ్యమంత్రి గారు, గౌరవ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి గారు.. మేము కోరుతున్నది కొత్తగా ఏమీ కాదు. ఎన్నో సంవత్సరాలుగా ప్రభుత్వ ఆరోగ్య వ్యవస్థలో భాగస్వాములుగా పనిచేస్తున్న మాకు ఉద్యోగ భద్రత, మా శ్రమకు తగిన గుర్తింపు, గౌరవప్రదమైన జీవితం మాత్రమే కావాలి. ఈ రోజు మా చేతులకు సంకెళ్లు వేసుకొని నిరసన తెలుపుతున్నామంటే.. అది కేవలం ఒక నిరసన కార్యక్రమం మాత్రమే కాదు. ఏళ్ల తరబడి కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ విధానాల మధ్య అభద్రతలో కొనసాగుతున్న మా జీవితాలకు ప్రతీక. మా చేతులకు ఉన్న ఈ సంకెళ్ల నుంచి మాకు విముక్తి కల్పించండి. మా కుటుంబాలకు భరోసా ఇవ్వండి. మా పిల్లల భవిష్యత్తుకు భద్రత కల్పించండి. ప్రజల ఆరోగ్యం కోసం నిరంతరం సేవలందిస్తున్న మాకు కూడా ఒక సురక్షితమైన భవిష్యత్తు ఉండాలని కోరుకోవడం తప్పా? మా సేవలను గుర్తించి 78 కేడర్ల చీఎవీ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసి, మా న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని చేతులు జోడించి విజ్ఞప్తి చేస్తున్నాము. మమ్మల్ని ప్రభుత్వ ఆరోగ్య వ్యవస్థలో భాగస్వాములుగా గుర్తించండి. మా ఆవేదనను అర్థం చేసుకుని చర్చలకు ఆహ్వానించండి. మా సమస్యలకు సానుకూల పరిష్కారం చూపించి, మా కుటుంబాల్లో ఆనందాన్ని నింపండి” అని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పెద్దలు ఇప్పటికైనా మానవతా దృక్పథంతో స్పందించి NHM ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోవాలని, ముఖ్యమంత్రి మరియు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఉద్యోగుల ప్రతినిధులతో చర్చలు జరిపి సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరారు. తమ న్యాయమైన హక్కులు సాధించే వరకు ఐక్యంగా, శాంతియుతంగా పోరాటం కొనసాగిస్తామని నాయకులు స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో NHM JAC రాష్ట్ర ఉపాధ్యక్షుడు గౌస్ పాషా, హైమావతి, శ్రీనివాసులు, డాక్టర్ రామకృష్ణ, ప్రవీణ్ కుమార్, గోపి, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

మాతా శిశు మరణంపై వైద్యాధికారుల విచారణ

- **షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో డీసీహెచ్ఎస్ డాక్టర్ అనురాగిణి రెడ్డి ఆకస్మిక తనిఖీ.. వైద్య సేవలు, కేసు రికార్డుల పరిశీలన..**
- **వైద్యులు, సిబ్బందిని విడివిడిగా విచారించిన అధికారి..**
- **కలెక్టర్‌కు సమగ్ర నివేదిక సమర్పిస్తామని వెల్లడి**

మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన, రంగారెడ్డి జిల్లా: షాద్‌నగర్ ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణి, ఆమె కడుపులోని శిశువు మృతి చెందిన విషాద ఘటనపై జిల్లా వైద్యాధికారులు స్పందించారు. ప్రసవం కోసం ఆసుపత్రికి వచ్చిన గర్భిణికి సకాలంలో వైద్య సేవలు అందించలేదని కుటుంబ సభ్యులు ఆరోపించిన నేపథ్యంలో ఈ ఘటనపై ఉన్నతాధికారులు దృష్టి సారించారు. ఈ క్రమంలో రంగారెడ్డి జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి (డీసీహెచ్ఎస్) డాక్టర్ అనురాగిణి రెడ్డి శనివారం షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసి సమగ్ర విచారణ చేపట్టారు. తల్లీబిడ్డల మృతికి దారితీసిన పరిస్థితులు, ఆసుపత్రిలో అందించిన వైద్య సేవలు, వైద్య సిబ్బంది విధుల నిర్వహణపై ఆమె ప్రత్యేకంగా ఆరా తీశారు.

కేసు వివరాలపై క్షుణ్ణంగా పరిశీలన

ఆసుపత్రికి చేరుకున్న డీసీహెచ్ఎస్ డాక్టర్ అనురాగిణి రెడ్డి తొలుత సంబంధిత కేసుకు సంబంధించిన వైద్య రికార్డులు,చికిత్స వివరాలు విధుల పట్టికలను పరిశీలించారు. గర్భిణి ఆసుపత్రికి వచ్చిన సమయం నుంచి ఆమెకు అందించిన వైద్య సేవలు, ఆరోగ్య పరిస్థితిని అంచనావేసిన విధానం, అవసరమైన వైద్య పరీక్షలు, చికిత్సకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అత్యవసర పరిస్థితుల్లో తీసుకున్న నిర్ణయాలు, మెరుగైన వైద్యం కోసం ఇతర ఆసుపత్రికి తరలించే విషయంలో జరిగిన పరిణామాలపై ప్రత్యేకంగా వివరాలు సేకరించారు.

వైద్యులు, సిబ్బందిని విడివిడిగా విచారణ

ఈ ఘటనకు సంబంధించి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విష్ణువర్ధన్, మత్తు మందుల వైద్యురాలు డాక్టర్ స్వాతితో పాటు విధుల్లో ఉన్న ఇతర వైద్యులు, వైద్య సిబ్బందిని డీసీహెచ్ఎస్ విడివిడిగా విచారించారు.గర్భిణికి అందించిన చికిత్స, విధుల్లో ఉన్న వైద్యుల బాధ్యతలు, అత్యవసర వైద్య సేవల నిర్వహణపై వారి నుంచి వివరణలు సేకరించారు. కుటుంబ సభ్యులు చేసిన ఆరోపణలు, ఆసుపత్రి రికార్డుల్లో నమోదైన వివరాలను సమన్వయం చేసుకుంటూ విచారణ కొనసాగించారు.

వైద్య సేవల్లో నిర్లక్ష్యం సహించేది లేదు

ఈ సందర్భంగా డాక్టర్ అనురాగిణి రెడ్డి మాట్లాడుతూ తల్లీబిడ్డల ప్రాణాలకు సంబంధించిన వైద్య సేవల్లో ఏమాత్రం నిర్లక్ష్యం వహించకూడదని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రతి రోగికి సమయానికి తగిన వైద్యం అందించడం వైద్యులు, సిబ్బంది బాధ్యత అని పేర్కొన్నారు. విధుల నిర్వహణలో అలసత్వం, సమయపాలన లోపం, బాధ్యతారాహిత్యం వంటి అంశాలు విచారణలో తేలితే సంబంధిత అధికారులపై, సిబ్బందిపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కలెక్టర్‌కు సమగ్ర నివేదిక

షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగిన ఘటనపై అన్ని కోణాల్లో విచారణ జరిపి పూర్తి వివరాలతో నివేదికను జిల్లా కలెక్టర్‌కు సమర్పిస్తామని డీసీహెచ్ఎస్ వెల్లడించారు. కేసు రికార్డులు, వైద్యుల వివరణలు, సిబ్బంది విధుల వివరాలు, చికిత్సకు సంబంధించిన అంశాలను పరిశీలించిన అనంతరం బాధ్యులెవరో నిర్ధారిస్తామని తెలిపారు. విచారణలో ఎవరైనా విధుల పట్ల నిర్లక్ష్యం వహించినట్లు తేలితే ప్రభుత్వ నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో బాధ్యతాయుతమైన వైద్య సేవలు అవసరం

ప్రభుత్వ ఆసుపత్రులకు పేద, మధ్యతరగతి కుటుంబాల ప్రజలు వైద్యం కోసం ఎక్కువగా వస్తుంటారని, ముఖ్యంగా ప్రసూతి సేవలు అత్యంత కీలకమైనవని ఈ ఘటన మరోసారి గుర్తు చేస్తోంది. గర్భిణుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం, అత్యవసర పరిస్థితుల్లో తక్షణ వైద్యసహాయం అందించడం, అవసరమైనప్పుడు మెరుగైన వైద్యం కోసం సకాలంలో ఉన్నత వైద్య కేంద్రాలకు తరలించడం వంటి అంశాల్లో సమన్వయం ఎంతో అవసరం. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా వైద్య సేవల నిర్వహణపై అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ఎంపీ వద్దిరాజు కాంగ్రెస్ పాలనపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు

హైదరాబాద్ భవిష్యత్ ప్రజాపాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ అక్టోబర్ 31 : రాష్ట్రంలో పాలనను పూర్తిగా గాలికొదిలేసి ముఖ్యమంత్రి, మంత్రులు,అధికార పార్టీకి చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నాయకులంతా ఢిల్లీలో తిష్ట వేశారని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర నిశితంగా విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చీటికిమాటికి ఢిల్లీ బాటపడుతున్నారని,90 సార్లు వెళ్లారని, మంత్రులు ఆయనతో పాటు అక్కడే ఉన్నారని,దీంతో రాష్ట్రంలో ప్రభుత్వ పాలన పూర్తిగా కుంటుపడిందన్నారు. ఖమ్మం తెలంగాణ భవన్‌లో ఎంపీ రవిచంద్ర శనివారం మధ్యాహ్నం ఎమ్మెల్సీలు తాతా మధుసూదన్, తక్కళ్లపల్లి రవీందర్ రావు తదితరులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. రేవంత్ రెడ్డి తన 34 నెలల పాలనలో చేసిందేమీ లేదని, ఢిల్లీ నుంచి నయా పైసా నిధులు కూడా మంజూరు చేయించలేదని, చెప్పుకునేందుకు ఒక మంచి పని కూడా లేదని ఎంపీ రవిచంద్ర దుయ్యబట్టారు. బూటకపు వాగ్దానాలు చేయడం, అబద్ధాలు చెప్పడం, ప్రధాన ప్రతిపక్షంపై తప్పుడు ప్రచారం చేయడం, పోలీసులను, మీడియాను వాడుకుంటూ “డైవర్షన్ పాలిటిక్స్” చేయడం తప్ప ముఖ్యమంత్రి ఒరగబెట్టిందేమీ లేదన్నారు. మియాపూర్‌లోని 550 ఎకరాలు అన్యాక్రాంతం కాకుండా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు సుప్రీంకోర్టులో ప్రముఖ న్యాయవాది వైద్యనాథన్ ను పెట్టి కాపాడడం జరిగిందని ఎంపీ రవిచంద్ర చెప్పారు.కోర్టు తీర్పు వచ్చిన వెంటనే ఆ భూముల్ని అమ్మకానికి పెడుతూ ముఖ్యమంత్రి తన బినామీలకు కట్టబెట్టేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. భవిష్యత్ తరాల వారి సామాజిక ప్రయోజనాలకు లేకుండా హైదరాబాద్ నగరం,దాని చుట్టూ ఉన్న విలువైన భూముల్ని అమ్మడం తీవ్ర అభ్యంతరకరం అని ఎంపీ వద్దిరాజు స్పష్టం చేశారు. ముఖ్యమంత్రితో పాటు మంత్రులు, అధికార పార్టీ ఎమ్మెల్యేలు భూముల్ని ఆక్రమించుకుంటూ, రియల్ ఎస్టేట్ వ్యాపారులుగా మారి రాష్ట్రాన్ని దోచుకుతింటున్నారని మండిపడ్డారు. ఫార్మాసిటీ కోసం కేసీఆర్ భూములను సేకరించి పెడితే ఫ్యూచర్ సిటీ అంటూ రేవంత్ రెడ్డి ఆగమాగం

చేస్తున్నారన్నారు. మహానేత కేసీఆర్ దూరదృష్టితో కాళేశ్వరం బహుళ దశ ప్రాజెక్టును నిర్మించి చెరువులు,కుంటల్ని నీళ్లతో నింపి, భూగర్భ జలాల మట్టాలను పెంచడం ద్వారా పంటలు సమృద్ధిగా పండేలా రాష్ట్రాన్ని ఆకుపచ్చగా తీర్చిదిద్దారని ఎంపీ రవిచంద్ర వివరించారు.కాళేశ్వరం ప్రాజెక్టులో ఒకటి రెండు పిల్లర్లు కుంగిపోలేదని,బాస్టింగ్ చేసినట్లుగా ప్రజలు అనుమానిస్తున్నారని.. అయితే వాటిని మరమ్మతులు చేయకుండా రేవంత్ రెడ్డి తీవ్ర నిర్లక్ష్యం దుర్మార్గమన్నారు. డ్యామ్ సేఫ్టీ ఉన్నతాధికారులు చెప్పినా కూడా వినకుండా గోదావరి జలాలను ఒడిసిపట్టకుండా కిందికి వదిలేసి ముఖ్యమంత్రి తన గురువు చంద్రబాబుకు గురుదక్షణ చెల్లించుకున్నారని ఎంపీ రవిచంద్ర దుయ్యబట్టారు. ఎల్ నినో ప్రభావం తీవ్రంగా ఉంటుందని తెలిసి కూడా కేసీఆర్ పై కక్షపూరిత వైఖరితో ఈవిధంగా సుమారు 800 టీఎంసీల నీళ్లు కిందకు వదిలిపెట్టడం బాధాకరమన్నారు. సింగరేణిపై శ్రద్ధ లేదు, విద్యుదుత్పత్తి పెంచాలనే, బీడు భూములకు నీళ్లివ్వాలనే, కరెంట్ సరఫరా అందించాలనే, రైతులకు మంచి చేయాలనే ధ్యాస లేదని ఎంపీ రవిచంద్ర కాంగ్రెస్ పాలకులపై విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో తీవ్ర కరువు కాటకాలు నెలకొన్నప్పటికీ, ప్రజా సంక్షేమాన్ని విస్మరించి ముఖ్యమంత్రి, మంత్రులు ఢిల్లీలో తిష్ట వేసి ఉండడం అభ్యంతరకరమని ఎంపీ రవిచంద్ర వ్యాఖ్యానించారు.పాలకుల వ్యవహార శైలిని ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని, ఏ ఎన్నికలు జరిగినా కర్రుకాల్చి వాత పెట్టడం ఖాయమని, రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు ఘన విజయం సాధించడం తథ్యమని ఎంపీ వద్దిరాజు స్పష్టం చేశారు.ఈ సమావేశంలో పార్టీ నాయకులు గుండాల కృష్ణ,రాకేష్‌రెడ్డి,ఉప్పల వెంకటరమణ, నరేందర్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ జయంతి వేడుకలు

- ఘనంగా నివాళులర్పించిన మున్సిపల్ చైర్మన్ శైలజ ఉక్కుమనిషి సేవలను స్మరించుకున్న మున్సిపల్ చైర్మన్
- జాతీయ ఐక్యతా దినోత్సవం వేడుక

దేవరకొండ, భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వద్దు: స్వాతంత్ర్య సమరయోధుడు, భారతదేశ తొలి ఉప ప్రధానమంత్రి, భారతరత్న సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ గారి జయంతి సందర్భంగా మున్సిపల్ చైర్మన్ శ్రీమతి పున్న శైలజ వెంకటేశ్వర్లు గారు ఆ మహనీయునికి ఘనంగా నివాళులర్పించారు. స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించి, దేశంలోని వందలాది సంస్థానాలను ఏకతాటిపైకి తీసుకొచ్చి అఖండ భారతదేశ నిర్మాణానికి విశేష కృషి చేసిన ఉక్కుమనిషి సర్దార్ పటేల్ గారని ఈ సందర్భంగా చైర్మన్ గారు కొనియాడారు. సర్దార్ పటేల్ గారి సేవలను స్మరిస్తూ వారి జయంతిని పురస్కరించుకుని నిర్వహించే 'జాతీయ ఐక్యతా దినోత్సవం' సందర్భంగా దేశ ఐక్యత, సమగ్రత, సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని చైర్మన్ గారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామదుర్గా రెడ్డి, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

రేపటి మహా ర్యాలీకి రంగం సిద్ధం

- రాంలీలా మైదాన్ లో ఏర్పాట్లను పరిశీలించిన నేతలు
- న్యూఢిల్లీలో రాంలీలా మైదాన్ పరిశీలన
- వేం నరేందర్ రెడ్డి, చామల కిరణ్, మల్లు రవిలతో కలిసి ఢిల్లీ రమేష్ పర్యటన

న్యూఢిల్లీ, నల్లగొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వద్దు: రేపు నవంబర్ 1న ఓట్ బచావో దేశ్ బచావో అనే మహా ర్యాలీ నిరసన దీక్ష జరగబోయే ప్రాంతాన్ని కాంగ్రెస్ నేతలు పరిశీలించారు. ఈ రోజు న్యూఢిల్లీలోని రాంలీలా మైదాన్‌ను ఢిల్లీ రమేష్, వేం నరేందర్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, మల్లు రవి, అనిల్ కుమార్ యాదవ్ లతో కలిసి పరిశీలించారు. రేపటి ర్యాలీకి సంబంధించిన ఏర్పాట్లు, వేదిక, భద్రతా చర్యలపై చర్చించారు.

నల్గొండలో 5 నెలల ఉద్యోగ అవకాశం

- రూ.16,500 గౌరవ వేతనం
- కలెక్టర్ ప్రకటన PM SHRI పాఠశాలల్లో అతిథి విద్యా బోధకుల పోస్టులు
- దరఖాస్తులకు ఆహ్వానం తాత్కాలిక ప్రాతిపదికన పోస్టులు
- మార్చి 2027 వరకు అవకాశం
- నల్గొండ జిల్లాలో విద్యా బోధకుల నియామకానికి దరఖాస్తులు

కలెక్టర్ బి. చంద్రశేఖర్ వెల్లడి

నల్గొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వద్దు: నల్గొండ జిల్లాలోని 34 PM SHRI పాఠశాలల్లో తాత్కాలిక, స్వల్పకాలిక ప్రాతిపదికన పనిచేసేందుకు అతిథి ప్రత్యేక అవసరాల విద్యా బోధకుల పోస్టుల నియామకానికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కలెక్టర్ బి.చంద్రశేఖర్ తెలిపారు. మార్చి 2027 వరకు 5 నెలల పాటు తాత్కాలికంగా నెలకు 16,500 రూపాయల గౌరవ వేతనంపై పనిచేసేందుకు ఆసక్తి ఉన్నవారు ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.

ఎంపీ వద్దిరాజు నేలకొండపల్లిలో నర్సింహారావు భౌతికకాయాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు

హైదరాబాద్ భవిష్యత్ ప్రజా పాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ అక్టోబర్ 31 : ఖమ్మం జిల్లా నేలకొండపల్లి సర్పంచ్ శీలం వెంకటలక్ష్మీ భర్త నర్సింహారావు మృతి పట్ల బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.బీఆర్ఎస్ నాయకుడు, నేలకొండపల్లి మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ వెంకటలక్ష్మీ భర్త మృతి చెందినట్లు తెలిసిన వెంటనే ఎంపీ రవిచంద్ర శనివారం ఆయన భౌతికకాయాన్ని సందర్శించి పూలదండ వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ, నర్సింహారావు మృతితో బీఆర్ఎస్ ఒక మంచి నాయకుడిని కోల్పోవడం జరిగిందని,ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు. స్వర్గీయ నర్సింహారావు సతీమణి వెంకటలక్ష్మీ,ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు, పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చారు.

పట్టభద్రుల ఐక్యతతోనే సమస్యలకు పరిష్కారం..

ఓటరు నమోదులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి!

- నవంబర్ 6లోగా అర్హులైన పట్టభద్రులందరూ పేర్లు నమోదు చేసుకోవాలి.. నిరుద్యోగ యువత, ఉద్యోగులు, మహిళలు, విద్యారంగ సమస్యలపై చట్టసభల్లో బలమైన గొంతుక వినిపించాలి.. ఓటు హక్కును నిర్లక్ష్యం చేయొద్దు

బంజారా భారత్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జగన్ నాయక్ ఇస్లావత్

రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన: ప్రజాస్వామ్య వ్యవస్థలో విద్యావంతుల భాగస్వామ్యం పెరిగినప్పుడే సమాజ అభివృద్ధికి బలమైన పునాది ఏర్పడుతుందని, పట్టభద్రుల సమస్యలను శాసనమండలిలో సమర్థవంతంగా వినిపించేందుకు ప్రతి అర్హుడైన పట్టభద్రుడు తన ఓటు హక్కును వినియోగించుకోవాలని బంజారా భారత్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జగన్ నాయక్ ఇస్లావత్ పిలుపునిచ్చారు. హైదరాబాద్-రంగారెడ్డి-మహబూబ్‌నగర్ పట్టభద్రుల శాసనమండలి నియోజకవర్గ పరిధిలోని అర్హులైన పట్టభద్రులందరూ నవంబర్ 6వ తేదీలోగా ఓటరు జాబితాలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పట్టభద్రుల ఓటు కేవలం ఒక ఎన్నికల హక్కు మాత్రమే కాదని, విద్యావంతుల ఆకాంక్షలు, యువత భవిష్యత్తు, ఉద్యోగుల సమస్యలు, సమాజ అభివృద్ధికి సంబంధించిన అంశాలను చట్టసభల దృష్టికి తీసుకెళ్లే కీలకమైన ప్రజాస్వామ్య అవకాశం అని ఆయన స్పష్టం చేశారు. హైదరాబాద్ జిల్లా యాకుత్‌పురా నియోజకవర్గ పరిధిలోని చంపాపేట్ వినయ్‌నగర్ కాలనీలో ఉన్న ప్రదీప్ అపార్ట్‌మెంట్‌లోని బంజారా భారత్ కార్యాలయంలో పట్టభద్రుల ఓటరు నమోదు అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బంజారా భారత్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జగన్ నాయక్ ఇస్లావత్ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్టభద్రుల ఓటరు నమోదు ప్రాధాన్యత, శాసనమండలి ఎన్నికల్లో విద్యావంతుల పాత్ర, ప్రజాస్వామ్య వ్యవస్థలో పౌరుల బాధ్యతలపై ఆయన ప్రసంగించారు.

పట్టభద్రుల గొంతుక చట్టసభల్లో బలంగా వినిపించాలి

ఈ సందర్భంగా డాక్టర్ జగన్ నాయక్ ఇస్లావత్ మాట్లాడుతూ.. నేటి సమాజంలో పట్టభద్రులు ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా ఉన్నత విద్యను పూర్తిచేసిన యువతకు తగిన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం, నిరుద్యోగ సమస్యను పరిష్కరించడం, ప్రభుత్వ మరియు ప్రైవేటు రంగ ఉద్యోగుల హక్కులను పరిరక్షించడం, విద్యారంగాన్ని అభివృద్ధి చేయడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం, మహిళా సాధికారతకు ప్రాధాన్యత ఇవ్వడం, విద్యావంతుల సమస్యలకు పరిష్కార మార్గాలు అన్వేషించడం వంటి అంశాలు శాసనమండలిలో చర్చకు రావాలని పేర్కొన్నారు. పట్టభద్రుల సమస్యలు పరిష్కారం కావాలంటే ముందుగా విద్యావంతులు తమ హక్కులపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఎన్నికల సమయంలో మాత్రమే ఓటు గురించి ఆలోచించకుండా, ముందుగానే ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవడం ప్రతి అర్హుడి బాధ్యతగా గుర్తించాలన్నారు. ఓటరు జాబితాలో పేరు లేకపోతే అర్హత ఉన్నప్పటికీ పట్టభద్రుల ఎన్నికల్లో ఓటు వేసే అవకాశాన్ని కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని వివరించారు.

యువత, ఉద్యోగులు, మహిళలు ముందుకు రావాలి

నిరుద్యోగ యువత తమ భవిష్యత్తు కోసం, ఉద్యోగులు తమ హక్కుల పరిరక్షణ కోసం, మహిళలు తమ అభివృద్ధి మరియు సాధికారత కోసం ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. పట్టభద్రుల ఎన్నికలు విద్యావంతులకు తమ సమస్యలను, ఆశయాలను ప్రతిబింబించే నాయకత్వాన్ని ఎన్నుకునే అవకాశాన్ని కల్పిస్తాయని అన్నారు. అందువల్ల ప్రతి పట్టభద్రుడు బాధ్యతగా వ్యవహరించి ఓటరు నమోదును పూర్తి చేసుకోవాలని కోరారు.

నవంబర్ 6 గడువులోగా నమోదు పూర్తి చేయాలి

ఓటరు నమోదు ప్రక్రియను చివరి రోజు వరకు వాయిదా వేయకుండా ముందుగానే దరఖాస్తు చేసుకోవాలని డాక్టర్ జగన్ నాయక్ ఇస్లావత్ సూచించారు. అవసరమైన విద్యార్హత ధ్రువపత్రాలు, ఇతర సంబంధిత పత్రాలతో నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. నమోదు ప్రక్రియపై అవగాహన లేని పట్టభద్రులకు వివరాలు తెలియజేసి, ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా సమిష్టిగా కృషి చేయాలని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఒక్కో ఓటుకు ఎంతో విలువ ఉందని, విద్యావంతులు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నప్పుడే వారి సమస్యలకు తగిన ప్రాతినిధ్యం లభించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల పరిధిలోని పట్టభద్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఓటరు నమోదులో చురుకుగా పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

సామాజిక బాధ్యతగా ఓటరు నమోదు

పట్టభద్రుల ఓటరు నమోదు ఒక వ్యక్తిగత బాధ్యత మాత్రమే కాకుండా సమాజం పట్ల ప్రతి విద్యావంతుడికి ఉన్న బాధ్యత అని ఈ సమావేశంలో స్పష్టం చేశారు. కుటుంబ సభ్యులు, స్నేహితులు, ఉద్యోగ సహచరులు, ఇతర పట్టభద్రులకు అవగాహన కల్పిస్తూ ఓటరు నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. విద్యావంతుల ఐక్యత, చైతన్యం, ప్రజాస్వామ్య భాగస్వామ్యంతోనే సమాజంలో నిర్మాణాత్మక మార్పులకు మార్గం సుగమమవుతుందని డాక్టర్ జగన్ నాయక్ ఇస్లావత్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బంజారా భారత్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు సీతారాం నాయక్, జనరల్ సెక్రటరీ వత్యావత్ జవహర్ లాల్ నాయక్, బంజారా భారత్ అడ్వైజర్ రామావత్ బోస నాయక్, అడ్వైజర్ ఎం.బి. నాయక్, డి. శ్రీరాం నాయక్, వి. అంజి గౌడ్, మహమ్మద్ సజ్జాద్, బంజారా తెలంగాణ రాష్ట్ర మీడియా అధ్యక్షులు జర్నలిస్ట్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

నవంబర్ 7న హైదరాబాద్‌లో 'మాదిగ అడ్వకేట్స్ అలయ్ బలయ్'

భవిష్యత్తు ప్రజాపాలన / హిమాయత్ నగర్ : రాష్ట్ర స్థాయిలో నవంబర్ 7న హైదరాబాద్ లోని ఖైరతాబాద్ విశ్వేశ్వరయ్య భవన్ (ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్)లో నిర్వహించనున్న 'మాదిగ అడ్వకేట్స్ అలయ్ బలయ్' కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మాదిగ అడ్వకేట్స్ అలయ్ బలయ్ సమన్వయ కమిటీ ప్రతినిధులు పిలుపునిచ్చారు. శనివారం హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సమన్వయ కమిటీ ప్రతినిధులు మొళుగూరి సదానంద్, గురజాల ప్రేమలత, నేరేళ్ల పారిజాత మాట్లాడారు. మాదిగ అడ్వకేట్ల ఐక్యతను చాటడంతో పాటు దేశ సమగ్రతను కాపాడటమే ధ్యేయంగా ఈ అలయ్ -బలయ్ వేడుకలను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన జీవో ప్రకారం విద్యా, ఉద్యోగ రంగాలు, ప్రమోషన్లు మరియు బదిలీల్లో ఎస్సీ రిజర్వేషన్లను పక్కాగా అమలు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా జీవో విడుదల చేసినందుకు ప్రభుత్వానికి, ముఖ్యంగా ముఖ్యమంత్రికి ఈ వేదిక ద్వారా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ వేడుకకు రాష్ట్రానికి చెందిన మాదిగ సామాజికవర్గ మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు మరియు ప్రభుత్వ ఉన్నతాధికారులు ముఖ్య అతిథులుగా హాజరవుతారని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమానికి విచ్చేసే ప్రతి ఒక్కరికీ భోజన వసతి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వివరించారు. కావున రాష్ట్రంలోని మాదిగ అడ్వకేట్లు, మేధావులు, నాయకులు మరియు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో ప్రతినిధులు దున్న అంబేద్కర్, డాక్టర్ ఎన్. రవి కుమార్, ప్రొఫెసర్ బి. విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజులను బిసిఏలో చేర్చే ప్రక్రియ వేగవంతం చేయండి

ముదిరాజ్ సంక్షేమ సమితి డిమాండ్

హైదరాబాద్ భవిష్యత్ ప్రజా పాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ అక్టోబర్ 31: ముదిరాజ్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అల్లాడి దుర్గం సురేష్ మాట్లాడుతూ ముదిరాజులను బిసి-డి నుండి బీసీఏలోకి చేర్చే ప్రక్రియ వేగవంతం చేయాలని ముదిరాజ్ సంక్షేమ సమితి డిమాండ్ చేసింది.ఈ మేరకుసోమాజిగూడ, ప్రెస్ క్లబ్‌లో సమితి అధ్యక్షులు అల్లాదుర్గం సురేష్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.గత 50 సంవత్సరాలుగా ముదిరాజులు బ్రిటిష్,రజాకార్ల కాలం లో ఉన్న అణిచివేత కంటే పది రెట్లు ఎక్కువగా అనిచివేతకు గురవుతున్నారని అన్నారు. సామాజికంగా, ఆర్థికంగా, విద్యాపరంగా, రాజకీయంగా రిజర్వేషన్లు దక్కక అనేక విధాలుగా బాధలు అనుభవిస్తున్న ముదిరాజులను వెంటనే బీసీఏలోకి చేర్చే ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు. ఇప్పటికే సుప్రీం కోర్టు నుండి బీసీ కమిషన్ కు మారిన ముదిరాజుల రిజర్వేషన్ ప్రక్రియ రెండు బీసీ కమిషన్ల కాలంలో పరిష్కరించబడలేదు అని ఇప్పుడున్న బీసీ కమిషన్ కాలం ఒక సంవత్సరం తో ముగియ నున్నదని అంతలోపే బీసీఏలోకి ముదిరాజులను చేర్చి కాంగ్రెస్ ప్రభుత్వం తమ మాట నిలబెట్టుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తోట సంజీవ్, నర్సింగ్ ముదిరాజ్, బాబు ముదిరాజ్, రమా ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

పూర్తిస్థాయిలో సహకరిస్తా

బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రవికుమార్ యాదవ్

భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి శేరిలింగంపల్లి: తెలంగాణ రాష్ట్రం హైదరాబాదులోని శేరిలింగంపల్లి పరిధిలోని లక్ష్మీస్ ఎంపీరియా గేటెడ్ కమ్యూనిటీలో యువత క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ కాలనీ ప్రతినిధులు బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి ఇన్‌ఛార్జ్ రవికుమార్ యాదవ్‌కు శని వారం వినతిపత్రం అందజేశారు. 450 కుటుంబాలు నివసిస్తున్న ఈ కమ్యూనిటీలో చిన్నారులు, యువత క్రీడల్లో రాణించేందుకు ప్రాథమిక వసతులు కరువయ్యాయని ప్రతినిధులు తెలిపారు. అందుకోసం దాదాపు రూ. 3 లక్షల వ్యయమయ్యే మూవబుల్ క్రికెట్ నెట్ (రూ. 2.20 లక్షలు), బ్యాడ్మింటన్ నెట్స్ (రూ. 80 వేలు) కొనుగోలుకు చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి నిధుల నుంచి సహకారం అందించేలా చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. ఈ వినతిపై సానుకూలంగా స్పందించిన రవికుమార్ యాదవ్, సమస్యను ఎంపీ దృష్టికి తీసుకెళ్లి నిధుల మంజూరుకు పూర్తిస్థాయిలో సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ ముప్పరాజు శ్రీనివాస్, ప్రతినిధి తంగెళ్ల శివ నరసింహ రాజు, కమిటీ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

ఓట్ చోరీకి వ్యతిరేకంగా సమరశంఖం

- రాంలీలా మైదానంలో నిరసన సభకు ఏర్పాట్లు.. పరిశీలించిన ఎమ్మెల్యే నవీన్ యాదవ్

న్యూఢిల్లీ: ఓటు హక్కు పరిరక్షణ, ప్రజాస్వామ్య విలువల కాపాడటమే లక్ష్యంగా ఢిల్లీలోని చారిత్రాత్మక రాంలీలా మైదానంలో ఆదివారం నిర్వహించనున్న 'ఓట్ చోరీ' వ్యతిరేక నిరసన సభకు ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ సభా ప్రాంగణాన్ని స్వయంగా సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. నిరసన సభకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరుకానున్న నేపథ్యంలో వేదిక, సభా ప్రాంగణం, ఇతర ఏర్పాట్లపై సంబంధిత నాయకులతో ఆయన చర్చించారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేశారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమని, దాని పరిరక్షణ కోసం చేపట్టిన ఈ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు పెద్దఎత్తున పాల్గొనేందుకు సిద్ధమవుతున్నాయి.

ఆదివారం,
నవంబర్ 01, 2026
భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక

పేదలకు నాణ్యమైన వైద్యం అందించండి

- పటాన్చెరులో కార్పొరేట్ స్థాయి ఆసుపత్రి ఏర్పాటు కావడం సంతోషకరం
- ప్రాచీన్ గ్లోబల్ ఆసుపత్రి ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే జిఎంఆర్..

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్చెరు: పటాన్చెరు ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రావడం సంతోషకరమని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలకు సైతం నాణ్యమైన వైద్యాన్ని అందించాలన్న లక్ష్యంతో మరిన్ని ఆధునిక వైద్య సదుపాయాలు అందుబాటులోకి రావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. శనివారం పటాన్చెరులో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రాచీన్ గ్లోబల్ ఆసుపత్రి ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి హాజరై.. ఆసుపత్రిని ప్రారంభించి, అందుబాటులోకి తీసుకువచ్చిన ఆధునిక వైద్య సదుపాయాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పటాన్చెరు పారిశ్రామికంగా, జనాభా పరంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ప్రజల ఆరోగ్య అవసరాలకు అనుగుణంగా కార్పొరేట్ స్థాయి

ఆసుపత్రులు ఏర్పాటు కావడం శుభపరిణామమన్నారు. వైద్య సేవలు కేవలం ఆర్థిక స్తోమత కలిగిన వారికే పరిమితం కాకుండా పేదలకు కూడా అందుబాటులో ఉండాలని సూచించారు. ఆసుపత్రి యాజమాన్యం నాణ్యమైన వైద్య సేవలతో పాటు పేదలకు అందుబాటు ధరల్లో వైద్యం అందించే దిశగా కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి చైర్మన్ వెంకట్ ఆలపాటి, మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, అమీన్పూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి, పృథ్వీరాజ్, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

డిసెంబర్ 9వ తేదీన చలో హైదరాబాద్ లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని ఐదో షెడ్యూ ప్రాంతానికి స్వయం ప్రతిపత్తి కల్పించాలని డిమాండ్ చేస్తూ తుడుము దెబ్బ పిలుపునిచ్చిందని రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మహిపతి అరుణ్ కుమార్ చెప్పారు

హైదరాబాద్ భవిష్యత్ ప్రజా పాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ అక్టోబర్ 31: సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆదివాసి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ప్రెస్మీట్ జరిగింది ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐదవ షెడ్యూల్ ప్రాంతాన్ని ఆగం చేస్తున్న తెలంగాణ పాలకులని ఆరోపించారు బుర్రల్లో నీళ్ళ అంబలి సాధ్యకట్టుకొని డోలి మిమ్ములతో మన తరాలకు బ్రతుకు కోసం లక్షలాదిగా తరలిరావాలని ఆయన ఆదివాసులకు విజ్ఞప్తి చేశారు అక్రమంగా 50 ఏళ్లుగా ఎస్టీ జాబితా లంబాడీలు పట్టించుకోని పాలకులు రాజకీయ పార్టీలు కూడా పట్టించుకోవడంలేదని ఆయన ఆరోపించారు ఆదివాసులు న్యాయం జరగాలంటే లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు ఐదో షెడ్యూల్ ప్రాంతంలో నేటి తెలంగాణ కి కరెంటు ఉత్పత్తి చేసి కేటీపీఎస్ 54,000 మెగావాట్ల విద్యుత్ చేయడంతో పాటు 18 కోట్ల పద్దెనిమిది కోట్ల సంవత్సరాల ఆదాయం వస్తుందని ఆయన చెప్పారు మెగావాట్ల విద్యుత్తు 1500 ఉద్యోగాలు సంవత్సర ఆదాయం 12 వేల కోట్లు భద్రాచలం పేపర్ బోర్డు 36 రెండు సున్నాలు ఉద్యోగాలు సంవత్సర ఆదాయం 3600 ఉద్యోగాలు సంవత్సర ఆదాయం 2200 కోట్లు నా భారత్ పాల్వంచ 2700 ఉద్యోగాలు సంవత్సర ఆదాయం 24 వేల కోట్లు దేవపూర్ సిమెంట్ ఫ్యాక్టరీ 27 ఉద్యోగాలు సంవత్సర ఆదాయం 14000 కోట్లు ఈ కంపెనీలు ఫ్యాక్టరీలు అన్ని ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో ఉన్నవి ఇవి ఉద్యోగాలు ఆదివాసులకు లేవు నిబంధన ప్రకారం నిధులు ఆదివాసుల అభివృద్ధి కోసం ఖర్చు చేయాలని ఉంది వాటిని అమలు చేయడం లేదని ఆయన ఆరోపించారు గోదావరి ఇసుక సంవత్సర ఆదాయం 1200 కోట్లు కానీ సింగరేణి ఆదాయం 48 వేల కోట్లు 42 వేల ఉద్యోగాలు ఉన్నాయి కానీ ఓపెన్ కాస్ట్ బొగ్గు దుమ్ములో ఆదివాసులు గూడెలు పెరుగు మగ్గుతున్నాయి అనేక గ్రామాలు నిర్వాసితమై ఉద్యోగాలు లేక ఇబ్బందులు పడుతున్నారు అక్రమంగా 50 ఏళ్లుగా ఎస్టీ జాబితాలో లంబాడీలు పట్టించుకోని పాలకులు రాజకీయ పార్టీలు కూడా పట్టించుకోవడంలేదని ఆయన విమర్శించారు తెలంగాణ 37 మెడికల్ కాలేజీలు సంవత్సరానికి 10 శాతం రిజర్వేషన్ ఒక సంవత్సరం ఆడికి 10 70 సీట్లు ఎస్టేట్ కూడా వస్తే పది సంవత్సరాల కాలంలో పదివేల సీట్లు ఎంబిబిఎస్ 10% రిజర్వేషన్లు అమలు చేయలేదని ఆయన ఆరోపించారు ఆదివాసీలపై అడవి శాఖ అధికారులు దురాగతాలు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు టైగర్ రిజర్వ్ పేరిట ఆదివాసులు ఆగం చేస్తున్నారని అడవిశాఖ అధికారులు తమ గౌడ్ పట్టించుకోవడంలేదని ఆయన ఆరోపించారు నాన్ షెడ్యూల్ గ్రామాలు షెడ్యూల్ గ్రామాలు గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు సమస్య పరిష్కరించకుంటే ప్రత్యేక గుండు గుండు వాన రాష్ట్ర డిమాండ్ మొదలుపెడతామని ఆయన చెప్పారు ఈ సమావేశంలో సాగబోయిన పాపారావు రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు, జాతీయ అధ్యక్షులు కోట్క విజయ్ కుమార్ ప్రధాన కార్యదర్శి సిద్దబోయిన లక్ష్మీనారాయణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల రవీందర్ ముక్తిరాజు రాష్ట్ర కోశాధికారి కల్తి రాంప్రసాద్ ఆదివాసి విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సాగబోయిన పాపారావు రాష్ట్ర ప్రచార కార్యదర్శి కోరం ఎర్రయ్య ఆదివాసి మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై నాన్చుడు ధోరణి తగదు!

- అర్హులైన జర్నలిస్టులందరికీ ప్రత్యేక జీవో ద్వారా స్థలాలు కేటాయించాలి
- జేఎన్‌జే సొసైటీ స్థలాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం అన్యాయం -ప్రభుత్వ తీరు పై టీడబ్ల్యూజేఎఫ్ ఆగ్రహం

హైదరాబాద్ భవిష్యత్ ప్రజా పాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ అక్టోబర్ 31: రాష్ట్రంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపుపై ప్రభుత్వం అనుసరిస్తున్న జాప్యపు వైఖరిని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) తీవ్రంగా తప్పుబట్టింది. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశంపై ప్రభుత్వం తన వైఖరిని స్పష్టం చేయాలని,అర్హులైన జర్నలిస్టులందరికీ స్థలాలు కేటాయించేలా ప్రత్యేక జీవో జారీ చేయాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు కావస్తున్నా, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల హామీ అమలుకు నోచుకోలేదని విమర్శించారు. గతంలో జవహర్‌లాల్ నెహ్రూ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ సభ్యులకు నిజాంపేటలో కేటాయించిన 32 ఎకరాల భూమిని పోలీసులు, రెవెన్యూ అధికారుల ద్వారా ప్రభుత్వం స్వాధీనం చేసుకొని సీల్ వేయించడం ఏమిటని వారు ప్రశ్నించారు. గత 18 ఏళ్ల క్రితం ప్రభుత్వానికి కోట్లాది రూపాయలు చెల్లించి ఇళ్ల స్థలాల కోసం ఇంతకాలం ఎదురుచూస్తున్న జేఎన్‌జే హౌసింగ్ సొసైటీ సభ్యులకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. గతంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో నిజాం

పేటలో సర్వే నంబర్ 332లో 32 ఎకరాలు, పేట్ బషీరాబాద్ సర్వే నెంబర్ 25/2లో 38 ఎకరాల భూమి కేటాయించారని, ఈ భూమిని ఇప్పుడు ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం జర్నలిస్టుల ఆశలపై నీళ్లు చల్లడమేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చిందని, అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా పలుమార్లు హామీలిచ్చారని వారు గుర్తుచేశారు. సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సైతం పలు సందర్భాల్లో జర్నలిస్టులకు త్వరలో ఇళ్ల స్థలాలు అందిస్తామని ప్రకటించినప్పటికీ, ఆచరణలో మాత్రం ఎలాంటి పురోగతి కనిపించడం లేదని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన జర్నలిస్టులు నేటికీ సొంత ఇంటి స్థలం కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొనడం బాధాకరమని అన్నారు. గత ప్రభుత్వ హయాంలోనూ జర్నలిస్టులకు తీవ్ర అన్యాయం జరిగిందని, ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే తరహాలో వ్యవహరించకూడదని వారు హితవు పలికారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రకటనలకు, హామీలకే పరిమితం కాకుండా ప్రత్యేక ప్రభుత్వ ఉత్తర్వులు (జీవో) జారీ చేసి అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. నిజాంపేటలో జేఎన్‌జే సొసైటీకి కేటాయించిన భూమి విషయంలోనూ ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకొని సభ్యులకు న్యాయం చేయాలని వారు కోరారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులను సమీకరించి చైతన్య యాత్రలు నిర్వహించడంతో పాటు ఇళ్ల స్థలాల సాధన కోసం ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని మామిడి సోమయ్య, తన్నీరు శ్రీనివాస్‌లు హెచ్చరించారు.

ఓట్ చోరీకి వ్యతిరేకంగా ఢిల్లీకి కాంగ్రెస్ శ్రేణులు

- నవీన్ యాదవ్ నాయకత్వంలో ఛలో ఢిల్లీ

హైదరాబాద్: ఓటు హక్కు పరిరక్షణే లక్ష్యంగా ఢిల్లీలో నవంబర్ 1న నిర్వహించనున్న 'ఓట్ చోరీ' వ్యతిరేక నిరసన సభలో పాల్గొనేందుకు జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి.నవీన్ యాదవ్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీనాయకులు, కార్యకర్తలు ఢిల్లీకి బయలుదేరారు. దేశ ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడాలని, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఈ నిరసన కార్యక్రమానికి పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో జూబ్లీహిల్స్

నియోజకవర్గం నుంచి పెద్దసంఖ్యలో నాయకులు, కార్యకర్తలు ఢిల్లీ సభకు తరలివెళ్లారు.

అనారోగ్యంతో మృతి చెందిన వీడియో జర్నలిస్ట్ కుటుంబానికి రూ.15 వేల ఆర్థిక సాయం

- టీఎస్ వీడియో జర్నలిస్ట్ అసోసియేషన్ టీవీ9 వీడియో జర్నలిస్ట్ జోసెఫ్ తంబి మృతికి సంతాపం
- కుటుంబానికి అండగా అసోసియేషన్
- ప్రతి వీడియో జర్నలిస్టుల కుటుంబాలకు అండగా ఉంటాం
- అసోసియేషన్ అధ్యక్షుడు నందూరి హరీష్

హైదరాబాద్ /వరంగల్ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి: అనారోగ్యంతో మృతి చెందిన టీవీ9 వీడియో జర్నలిస్ట్, తెలంగాణ స్టేట్ వీడియో జర్నలిస్ట్ అసోసియేషన్ సభ్యులు పూదోట జోసెఫ్ తంబి కుటుంబానికి తెలంగాణ స్టేట్ వీడియో జర్నలిస్ట్ అసోసియేషన్ తరపున తక్షణ సహాయంగా రూ.15 వేల ఆర్థిక సహాయం అందజేశారు. వరంగల్ జిల్లా చెన్నారావుపేటకు చెందిన జోసెఫ్ తంబి మృతి పట్ల అసోసియేషన్ అధ్యక్షుడు నందూరి హరీష్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మృతి వీడియో జర్నలిస్టుల కుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు. వరంగల్ వీడియో జర్నలిస్ట్ మిత్రుల సహకారంతో ఈ ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగిందని తెలిపారు. వీడియో జర్నలిస్టుల కుటుంబాలకు అసోసియేషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, కష్టసమయాల్లో భరోసా కల్పించడమే తమ ప్రధాన ఉద్దేశమని హరీష్ అన్నారు. ఇప్పటివరకు మరణించిన వీడియో జర్నలిస్టుల కుటుంబాలకు అందిస్తున్న రూ.10,000 ఆర్థిక సహాయాన్ని ఇకపై రూ.15,000కు పెంచి అందించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ప్రెస్ క్లబ్ కోశాధికారి, సీనియర్ వీడియో జర్నలిస్ట్ అమర్, వరంగల్ టీవీ9 బ్యూరో చీఫ్ పెద్దిష్, సీనియర్ వీడియో జర్నలిస్టులు సెంసాని మోహన్, గొర్రె సంజీవ్ రాజు తదితరులు పాల్గొని జోసెఫ్ తంబి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

ఇందిరాగాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయం



- బ్యాంకుల జాతీయకరణతో పేదలు, బడుగు బలహీన వర్గాలకు ఆర్థిక భరోసా కల్పించారు
- ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా నివాళు లర్పించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

?హైదరాబాద్ భవిష్యత్ ప్రజాపాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ అక్టోబర్ 31 : భారతరత్న, ఉక్కు మహిళ, దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా శనివారం హైదరాబాద్ నెక్లెస్ రోడ్డులోని ఇందిరాగాంధీ విగ్రహం వద్ద రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరితో కలిసి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ఇందిరాగాంధీ సామాజిక విప్లవంతో పాటు ఆర్థిక విప్లవానికి కూడా శ్రీకారం చుట్టారని కొనియాడారు. బ్యాంకుల జాతీయకరణ వంటి చారిత్రాత్మక నిర్ణయాలతో పేదలు, బడుగు బలహీన వర్గాలు, నిరుపేద ప్రజలకు ఆర్థికంగా అండగా నిలిచారని పేర్కొన్నారు. ఆమె తీసుకున్న విప్లవాత్మక నిర్ణయాలు దేశంలో హరిత విప్లవానికి, వ్యవసాయ రంగ అభివృద్ధికి మార్గం సుగమం చేశాయని తెలిపారు. దేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో అట్టడుగు వర్గాలకు సైతం ఆత్మవిశ్వాసం, ఆత్మస్థైర్యం కల్పించడంలో ఇందిరాగాంధీ కీలక పాత్ర పోషించారని భట్టి విక్రమార్క అన్నారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు సమాన అవకాశాలు, ఆర్థిక సాధికారత కల్పించాలనే ఆమె ఆశయాలు ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని పేర్కొంటూ ఇందిరాగాంధీకి ఘన నివాళులర్పించారు.

పటేల్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

- ఉక్కుమనిషి డా.సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు ఘన నివాళులు అర్పించిన

జిల్లా అదనపు ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు

నాగర్ కర్నూల్ భవిష్యత్ ప్రజాపాలన జర్నలిస్ట్ రఘు సాగర్ : భారతదేశపు తొలి ఉప ప్రధాని, కేంద్ర హోంశాఖ మంత్రి, ఉక్కుమనిషి డాక్టర్ సర్దార్ వల్లభాయ్ పటేల్ 151వ జయంతి (రాష్ట్రీయ ఏకతా దివస్) వేడుకలు శనివారం నాగర్ కర్నూల్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా అదనపు పోలీసు సూపరింటెండెంట్ (అడిషనల్ ఎస్పీ) ఎన్. వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై, కార్యాలయ ప్రాంగణంలోని సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా కార్యాలయ సిబ్బందితో రాష్ట్రీయ ఏక్తా దివాస్ ప్రతిజ్ఞ చేయించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ మాట్లాడుతూ

"స్వాతంత్ర్యానంతరం 500కి పైగా సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసి, జాతికి ఒకే సార్వభౌమాధికారాన్ని ప్రసాదించి అఖండ భారతాన్ని నిర్మించిన మహానాయకుడు సర్దార్ వల్లభాయ్ పటేల్. ఆయన చూపిన ధైర్యం, రాజనీతిజ్ఞత, పరిపాలనా దూరదృష్టి ప్రతీ భారతీయుడికి మార్గదర్శకాలు. దేశ సమగ్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం విధులు నిర్వర్తించే పోలీస్ వ్యవస్థకు పటేల్ గారి జీవన ప్రస్థానం అత్యంత స్ఫూర్తిదాయకం. ఆయన ఆశయాలకు అనుగుణంగా సమాజంలో ఐక్యతను, భద్రతను కాపాడేందుకు పోలీసు సిబ్బంది అంకితభావంతో పనిచేయాలి." ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ డిఎస్పి బుర్రి శ్రీనివాస్,ఏవో కృష్ణయ్య, ఆర్ఐ జగన్, ఆర్ ఎస్సైలు ప్రశాంత్, గౌస్ పాషా,శివాజీ లతోపాటు జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పట్టభద్రుల ఓటరు నమోదుపై ఎంజీఆర్ ప్రత్యేక దృష్టి

- ప్రతాప్‌నగర్, గౌరీశంకర్ కాలనీల్లో దరఖాస్తుల పంపిణీ
- అర్హులైన ప్రతి పట్టభద్రుడూ ఓటరుగా నమోదు కావాలి

హైదరాబాద్: మహబూబ్‌నగర్–రంగారెడ్డి–హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేసేందుకు బీఆర్ఎస్ పార్టీ క్షేత్రస్థాయిలో కార్యక్రమాలను ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా ఖైరతాబాద్ నియోజకవర్గం వెంకటేశ్వర డివిజన్ పరిధిలోని పంజాగుట్ట ప్రతాప్‌నగర్, గౌరీశంకర్ కాలనీల్లో అర్హులైన పట్టభద్రులకు ఓటరు నమోదు దరఖాస్తు ఫారాలను పంపిణీ చేశారు. ఖైరతాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌ఛార్జి మన్నె గోవర్ధన్‌రెడ్డి (ఎంజీఆర్), డివిజన్ మాజీ కార్పొరేటర్ మన్నె కవిత గోవర్ధన్‌రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంజీఆర్ మాట్లాడుతూ.. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతి అర్హుడి ఓటు కీలకమని పేర్కొన్నారు. ఓటు హక్కును

వినియోగించుకోవాలంటే ముందుగా ఓటరుగా నమోదు కావాలని సూచించారు. నమోదు గడువు సమీపిస్తున్నందున ప్రతి డివిజన్‌లోనూ కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేయాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అర్హులైన పట్టభద్రులెవరూ అవకాశాన్ని కోల్పోకుండా వెంటనే దరఖాస్తులు సమర్పించాలని కోరారు. పట్టభద్రుల సమస్యలు, ఆకాంక్షలను శాసనమండలిలో బలంగా వినిపించేందుకు ప్రతి ఓటు ప్రాధాన్యమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాఖరి గణేష్, శ్రీకాంత్, రాము, విశాల్, శౌరిరాజ్, విజయ్, అభిలాష్, ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు.

బిగ్ బ్రదర్ ఆఫీసులో రాధా రియల్టర్‌కు ప్రత్యేక ఛాంబర్..

ఒక్క బిల్డర్ కోసం 4 వేల కుటుంబాలను రోడ్డున పడేస్తారా?

- ముఖ్యమంత్రి కుటుంబం నిర్మించే స్కూల్ కోసం, బిగ్ బ్రదర్ భాగస్వామి అయిన ఆర్ఆర్ రియాల్టీ హై-రైజ్ భవనాల కోసమే నార్సింగిలో 100 ఫీట్ల రోడ్డు అలైన్‌మెంట్‌ను వంకరటింకరగా మార్చారు.
- కోకాపేట, నార్సింగిలో గజం రూ. 2 లక్షలు పలుకుతుంటే.. రూ. 110 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని గజం రూ. 47 వేల చొప్పున కేవలం రూ. 26 కోట్లకే కట్టబెట్టి, ఇప్పుడు ఆ భూమికి హై-రైజ్ పర్మిషన్ ఇవ్వడం కోసం సామాన్యుల అపార్ట్‌మెంట్లు కూల్చుతారా?
- జనవరి 7న ఒక జీవో, రాత్రికి రాత్రే జనవరి 8న మరో గెజిట్.. ప్రజల వినతిపత్రం తీసుకోవాలంటేనే 'ఇందులో చాలా పెద్దవాళ్లు ఉన్నారు, మేం మాట్లాడలేం' అని అధికారులు భయపడుతున్నారంటేనే రక్షకుడే భక్షకుడిగా మారాడని అర్థమవుతోంది.
- నాడు 400 ఏళ్ల హనుమాన్ ఆలయాన్ని కాపాడేందుకు కేసీఆర్ గారు ఏ ఒక్కరి ఇల్లు పోకుండా 2018లో గెజిట్ ఇస్తే.. నేడు రేవంత్ రెడ్డి ఒక బిల్డర్ ధనదాహం కోసం 10 అపార్ట్‌మెంట్లు, 5 వేల మంది జీవితాలతో చెలగాటమాడుతున్నారు.
- కేసీఆర్ గారు పైసా తీసుకోకుండా కట్టించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేదల దారిని కూడా రాత్రికి రాత్రే రేకులు పెట్టి మూసేశారు.. అడిగితే పోలీసులతో బెదిరిస్తున్నారు.
- నాడు హైదర్‌షాకోట్‌లో బుల్డోజర్లకు అడ్డం పడతామని హెచ్చరించి పేదల ఇండ్లు కాపాడాం.. నేడు నార్సింగిలోనూ ఈ రెడ్ మార్కులు తుడిచేసే దాకా బీఆర్ఎస్ అండగా ఉంటుంది, ఎమ్మెల్యేలమంతా కలిసి బాధితులతో హెచ్ఎండిఏ ఆఫీసుకు వెళ్తాం.
- అర్ధరాత్రి ఫోన్ చేసినా నా ఇల్లయినా, కేటీఆర్ ఇల్లయినా, సబితక్క ఇల్లయినా ఇక్కడికి 10 నిమిషాల దూరమే.. ఏ ఒక్క బిల్డింగ్‌పై చెయ్యి పడినా ఊరుకోం, 2026 నాటి అక్రమ గెజిట్‌ను తక్షణమే రద్దు చేయాల్సిందే

నార్సింగిలో మాజీ మంత్రి హరీశ్ రావు ధ్వజం

హైదరాబాద్ భవిష్యత్ ప్రజా పాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ అక్టోబర్ 31 : రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం నార్సింగిలో 100 ఫీట్ల మాస్టర్ ప్లాన్ రోడ్డు అలైన్‌మెంట్ మార్పు వల్ల నష్టపోతున్న సెవెన్ హిల్స్ , వెస్ట్రన్ మిడోస్ తదితర కాలనీలను మాజీ మంత్రి, బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు ఈరోజు కాలినడకన పరిశీలించారు. పాదయాత్రగా కాలనీల్లో పర్యటిస్తూ, హెచ్ఎండీఏ అధికారులు వేసిన అక్రమ రెడ్ మార్కింగ్‌లను పరిశీలించి, బాధిత కుటుంబాలతో నేరుగా మాట్లాడి వారి ఆవేదనను అడిగి తెలుసుకున్నారు. అన్ని అనుమతులు, ఓసీలు ఉన్నా తమ భవనాలను కూల్చేందుకు మార్కింగ్‌లు వేశారంటూ కాలనీ వాసులు హరీశ్ రావు గారి ఎదుట తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఈ కార్యక్రమంలో హరీశ్ రావు గారి వెంట మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, ఎమ్మెల్సీ దాసోజు శ్రావణ్, రాజేంద్రనగర్ బీఆర్ఎస్ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి, మాజీ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ...

ఇక్కడ తమ ఆవేదనను వ్యక్తం చేసిన అజయ్ కుమార్ , సోదరీమణులు శోభ, శ్వేత, పద్మజ, రిటైర్డ్ జిల్లా జడ్జి విజయ్ కుమార్ , ప్రసన్నత , డాక్టర్ నందగోపాల్ అలెగ్జాండర్ రెడ్డి , అనిల్ కుమార్ , వివిధ అపార్ట్‌మెంట్ల అసోసియేషన్ల కార్యవర్గ సభ్యులు, నష్టపోతున్న అక్కాచెల్లెళ్లు, అన్నదమ్ముల మాటలు వింటుంటే ప్రభుత్వం ఎంత అరాచకంగా వ్యవహరిస్తోందో స్పష్టమవుతోంది. నిజానికి ప్రభుత్వం అనేది ప్రజల కోసం పనిచేయాలి, ప్రజలకు మేలు చేసేలా నిర్ణయాలు తీసుకోవాలి. అంతేకానీ ఒక బిల్డర్ కోసమో, ఒక కాంట్రాక్టర్ కోసమో, కొందరు వ్యక్తుల స్వార్థం కోసమో పనిచేయకూడదు. వాస్తవానికి ఉమ్మడి రాష్ట్రంలో 2013లో ఈ 100 ఫీట్ల రోడ్డు కోసం మాస్టర్ ప్లాన్‌లో మార్క్ ఇచ్చారు. అయితే ఆనాడు ఇచ్చిన గెజిట్‌లో ఇక్కడి గుట్టను తొలగిస్తూ, గుట్ట మీద ఉన్న 400 ఏళ్ల చారిత్రక హనుమాన్ టెంపుల్‌ను కూల్చేస్తూ ఆ 100 ఫీట్ల రోడ్డు అలైన్‌మెంట్ ఉండేది. తెలంగాణ ఏర్పడి బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత.. ఆ హనుమాన్ ఆలయాన్ని కాపాడాలని స్థానికులు సబితక్క దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే సబితా ఇంద్రారెడ్డి గారు నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ గారితో మాట్లాడి, ఆ 100 ఫీట్ల రోడ్డును యథావిధిగా కొనసాగిస్తూనే.. ఆలయం దగ్గర మాత్రం గుడిని కాపాడుతూ పక్కనే ఉన్న ఓపెన్ ల్యాండ్ నుంచి మెయిన్ రోడ్డుకు కలిపేలా 2018లో బీఆర్ఎస్ ప్రభుత్వం కొత్త గెజిట్ (జీవో నం. 181) ఇచ్చింది. ఆ రోజు మేము అలైన్‌మెంట్ ఎందుకు మార్చామంటే.. అందులో పబ్లిక్ ఇంట్రెస్ట్ ఉంది. ప్రజల కోరిక మేరకు ఒక చారిత్రక దేవాలయాన్ని కాపాడుతూ, ఏ ఒక్క అపార్ట్‌మెంట్‌కు గానీ, ఏ ఒక్కరి ఇంటికి గానీ ఇంచు కూడా నష్టం కలగకుండా 2018లో కేసీఆర్ ప్రభుత్వం గెజిట్ ఇచ్చింది. మరి ఈరోజు 2026లో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన కొత్త గెజిట్ వెనుక ఏముంది? ఇందులో ఏమైనా ప్రజాప్రయోజనం ఉందా? ఇందులో అసలు పబ్లిక్ ఇంట్రెస్ట్ లేనే లేదు, కేవలం 'ప్రైవేట్ ఇంట్రెస్ట్' మాత్రమే ఉంది ఒక్క బిల్డర్ ప్రయోజనమే ఈ ప్రభుత్వ ప్రయోజనంగా మారింది. ఒక్క బిల్డర్‌ను సంతోషపెట్టడం కోసం ఇవాళ 2 వేల అపార్ట్‌మెంట్లలో ఉండే 4 వేల కుటుంబాలు, 5 వేల మంది ప్రజల జీవితాలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆడుకుంటున్నారు. దసరా పండుగ ముందు వీళ్ల ఇండ్లకు రెడ్ మార్కులు వేసి, గత రెండు నెలలుగా ఏం జరుగుతుందో తెలియక నిద్రలేని రాత్రులు గడిపేలా చేశారు. ఈ ప్రాంతంలో ఆర్ఆర్ రియాల్టీ అనే బిల్డర్ తమను ఎలా వేధించాడో, ఆయన భూదాహానికి తాము ఎలా ఇబ్బంది పడ్డామో ఇక్కడ ఇల్లు కట్టుకున్న అలెగ్జాండర్ రెడ్డి , కాలనీ వాసులు కన్నీళ్లతో చెప్తున్నారు. ఈ రాధా రియల్టర్ ఎక్కడ ఉంటాడో మా తమ్ముడు కార్తీక్ రెడ్డి చాలా స్పష్టంగా చెప్పాడు.. అతను సాక్షాత్తూ 'బిగ్ బ్రదర్' ఆఫీసులోనే కూర్చుంటాడు, అక్కడ అతనికి ఒక ప్రత్యేక ఛాంబర్ పెట్టారు..ఆ అండ చూసుకునే వాడికి ఇంత ధైర్యం వచ్చింది. లేకపోతే రాత్రికి రాత్రే జీవోలు, గెజిట్‌లు మారుతాయా? జనవరి 7వ తేదీన ఒక జీవో వస్తుంది, తెల్లారేసరికి జనవరి 8వ తేదీన మళ్లీ మార్పులతో ఇంకో గెజిట్ వస్తుంది. దీని వెనుక ప్రభుత్వ పెద్దలు, పెద్ద స్టేక్ హోల్డర్స్ ఉన్నారు కాబట్టే రాత్రికి రాత్రే జీవోలు మారిపోయి, ఇండ్లపై రెడ్ మార్కింగ్‌లు

పడుతున్నాయి. ఇక్కడి వెస్ట్రన్ మిడోస్ ప్రతినిధి డాక్టర్ నందగోపాల్ చాలా ధైర్యంగా ఉన్నది ఉన్నట్టు చెప్పారు.. ఇదంతా జరుగుతున్నది ఒకవైపు ముఖ్యమంత్రి గారి కూతురు స్కూల్ కోసం, అంటే 'బిగ్ బ్రదర్స్' కుటుంబానికి చెందిన కార్పొరేట్ స్కూల్ కోసం.. ఇంకోవైపు బిగ్ బ్రదర్స్ భాగస్వామి, అత్యంత సన్నిహితుడైన ఆర్ఆర్ రియాల్టీ హై-రైజ్ భవనాల కోసమే.. హనుమాన్ టెంపుల్‌ను తప్పిస్తూ 2018లో వేసిన పాత నోటిఫైడ్ రోడ్డులో రాధా రియల్టర్స్ వెంచర్ ఎఫెక్ట్ అవుతుందని దాన్ని మార్పించాడు. అంతేకాకుండా, కొత్తగా వేలంలో కొనుక్కున్న భూమికి, అతని ఇతర భూములకు హై-రైజ్ పర్మిషన్ రావాలంటే ముందు 100 ఫీట్ల రోడ్డు ఉండాలి కాబట్టి, ఆ రోడ్డును రౌండ్‌గా తిప్పి ఇక్కడున్న 10 అపార్ట్‌మెంట్లను కూల్చడానికి సిద్ధమయ్యారు. అంటే వాళ్ల ఒక్క అపార్ట్‌మెంట్ కట్టుకోవడానికి ప్రజల ఇన్ని అపార్ట్‌మెంట్లు కూల్చాలా? వాళ్ల స్కూల్ కోసం ప్రసన్నత గారు ఎంతో ప్యాషన్‌తో, కష్టపడి కట్టుకున్న స్కూల్‌ను కూల్చేస్తారా? ఇదెక్కడి న్యాయం? ఇందులో జరిగిన భూ వేలం కుంభకోణం చూస్తే వీళ్ల దోపిడీ ఎంత బరితెగింపుగా ఉందో అర్థమవుతుంది. సాధారణంగా ప్రభుత్వం ఎప్పుడైనా భూమిని వేలంవేస్తే.. ముందు అక్కడ 100 ఫీట్ల రోడ్డు వేసి, ఆ భూమి 100 ఫీట్ల రోడ్డు మీద ఉందని పేపర్లో నోటిఫికేషన్ ఇచ్చి వేలం వేస్తుంది. అప్పుడు ఆ భూమికి ఎక్కువ ధర పలికి ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది. కానీ వీళ్లు ఏం చేశారు? కోకాపేట, నార్సింగి ప్రాంతంలో ఇవాళ గజం ధర రూ. 2 లక్షలకు తక్కువ లేదు. కానీ ఈ ప్రభుత్వ భూమికి 60 ఫీట్ల రోడ్డే ఉంది, హై-రైజ్ పర్మిషన్ రాదు అన్నట్లుగా చూపించి, 100 ఫీట్ల రోడ్డు విషయం దాచిపెట్టి.. సైలెంట్‌గా గజం కేవలం రూ. 47 వేలకే వేలం వేసేశారు.. దాదాపు రూ. 110 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని కేవలం రూ. 26 కోట్లకే తమ బిల్డర్‌కు కట్టబెట్టారు. తీరా వాడు అగ్గువకు భూమి కొన్నాక.. ఇప్పుడు ఆ భూమికి 100 ఫీట్ల రోడ్డు వేయడం కోసం మధ్యతరగతి ప్రజల ఇండ్లు కూలుస్తామంటున్నారు.. ఒకవైపు HYDRAA అని పెట్టి పేదవాళ్ల గుడిసెలన్నీ కూల్చి వాళ్లను రోడ్డు మీదకు తెచ్చారు. ఇంకోవైపు హైదరాబాద్ చుట్టూ భూములను '22-ఎ' నిషేధిత జాబితాలో పెట్టి ప్రజలను భయభ్రాంతులకు గురిచేశారు. ఇప్పుడు 100 ఫీట్ల రోడ్ల పేరు మీద మధ్యతరగతి ప్రజల అపార్ట్‌మెంట్లు కూల్చే ప్రయత్నం చేస్తున్నారు. హైడ్రా అయినా, 22-A అయినా, 100 ఫీట్ల రోడ్లయినా.. ఇవేవీ ప్రజలకు పనికొచ్చే పనులు కావు; కేవలం వ్యాపారులు, రియల్ ఎస్టేట్ బిల్డర్ల భూదాహం, ధనదాహం తీర్చడానికి చేస్తున్న అరాచకాలే.. చట్టప్రకారం కొత్త గెజిట్ ఇవ్వాలన్నా, మాస్టర్ ప్లాన్ మార్చాలన్నా.. ముందు పేపర్ నోటిఫికేషన్ ఇవ్వాలి, స్టేక్ హోల్డర్స్‌తో మాట్లాడాలి, పబ్లిక్ హియరింగ్ పెట్టాలి. కానీ ఇక్కడ ఏ ఒక్కటీ చేయలేదు.. కనీసం బాధితులు వెళ్లి తమ గోడు చెప్పుకుందామంటే అధికారులు అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వడం లేదు. వినతిపత్రంఇస్తామంటే.. ఇందులో చాలా పెద్దవాళ్లు ఉన్నారు లేండి, మేము మాట్లాడలేం, మీరు ఏమీ అనుకోకండి, మేము కాగితం కూడా తీసుకోలేం అని అధికారులు అంటున్నారంటే రాష్ట్రంలో అసలు చట్టం ఉందా? బాధితుల కాగితం తీసుకోవడానికి కూడా అధికారులు భయపడుతున్నారంటే.. దీని వెనుక ముఖ్యమంత్రి కుటుంబం, 'బిగ్ బ్రదర్స్' ఉన్నారనడానికి ఇంతకంటే సాక్ష్యం ఏం కావాలి? రాష్ట్రాన్ని పాలించే రక్షకుడే ఇవాళ భక్షకుడిగా మారిపోయాడు.. ఇక్కడి సెవెన్ హిల్స్ వారు ఎంతో ఆదర్శంగా నిలిచారు. ఇవాళ రేపు ఇంట్లో నలుగురు అన్నదమ్ములు కలిసి ఉండటమే కష్టమైన రోజుల్లో.. ఏ బిల్డర్ లేకుండా 1,553 మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు ఒక తాటిపైకి వచ్చి, ఒకే కుటుంబంలా కలిసి నిర్మించుకుని 13-17 ఏళ్లుగా ఆనందంగా జీవిస్తున్నారు. అలాంటి సెవెన్ హిల్స్ అపార్ట్‌మెంట్‌కు ఒకవైపు 10 మీటర్లు, ఇంకోవైపు 7 మీటర్లు లోపలికి రెడ్ మార్కులు వేశారు.. దీనివల్ల సెల్లార్‌లోకి వెళ్లే అండర్‌పాస్ పోతుంది, గుడి పోతుంది, వాకింగ్ ట్రాక్ పోతుంది, సెల్లార్ పార్కింగ్ పోతుంది, పిల్లర్లు దెబ్బతిని అసలు బిల్డింగ్ స్ట్రెంత్, అపార్ట్‌మెంట్ లైఫే పోయే ప్రమాదం ఏర్పడింది.. సెవెన్ హిల్స్, వెస్ట్రన్ మిడోస్, అలెగ్జాండర్ రెడ్డి గారి లాంటి వ్యక్తిగత ఇండ్లు, పాఠశాలలు.. ఇలా దాదాపు 10 అపార్ట్‌మెంట్లు ఈ అక్రమ అలైన్‌మెంట్ వల్ల దెబ్బతింటున్నాయి. అంతేకాదు, పక్కనే కేసీఆర్ గారు కట్టించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో

ఉండే పేద అక్కాచెల్లెళ్లు, అన్నదమ్ములు కూడా ఇక్కడికి వచ్చి తమ బాధ చెప్పుకున్నారు. గతంలో వాళ్లు కేవలం 100 మీటర్లలో మెయిన్ రోడ్డు మీదకు వచ్చేలా దారి ఉండేది. కానీ ఈ బిల్డర్ రాత్రికి రాత్రే రేకులు పెట్టి వాళ్ల దారిని మూసేశాడు, డ్రైనేజీ మార్చేశాడు, ఉన్న రోడ్డును తవ్వేశాడు.. పాపం ఆ పేదవాళ్లు ఇప్పుడు కిలోమీటర్ చుట్టూ తిరిగి రావాల్సి వస్తోంది. ఇదేంటని అడిగితే పోలీసులను పెట్టి భయపెడుతున్నారు. నాడు కేసీఆర్ గారు పేదల దగ్గర ఆరు పైసలు కూడా తీసుకోకుండా ఉచితంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించి గృహప్రవేశాలు చేయించారు. కానీ నేడు రేవంత్ రెడ్డి పేదలకు ఇల్లు ఇవ్వాలంటే రూ. 5 లక్షలు, 6 లక్షలు కట్టాలంటున్నాడు.. ఆటోలు, రిక్షాలు నడుపుకునేవాళ్లు, ఇండ్లలో పనిచేసుకునే పేదవాళ్లు రూ. 6 లక్షలు ఎక్కడి నుంచి తెస్తారు.. పైగా కేసీఆర్ గారు ఇచ్చిన ఇండ్లలోకి వెళ్లే దారిని కూడా మూసేస్తారా? డబుల్ బెడ్ రూమ్ కాలనీ వాసులు ఎవరూ అధైర్యపడొద్దు, సబితా మేడమ్, మేమంతా మళ్లీ మీ కాలనీకి వస్తాం, మీ దారిని తెరిపిస్తాం. నాడు కోకాపేట, నార్సింగి ప్రాంతంలో మంచినీళ్ల సమస్య ఉంటే.. కేసీఆర్ గారి ప్రభుత్వం పైప్‌లైన్లు వేసి, మీ వాటర్ ట్యాంకర్ల బిల్లులు తగ్గించి పుష్కలంగా తాగునీళ్లు ఇచ్చింది. పవర్ కట్స్ లేకుండా, ఇన్వర్టర్లు, జనరేటర్లతో పని లేకుండా 24 గంటల కరెంటు ఇచ్చింది. కాంగ్రెస్ రాగానే మళ్లీ వాటర్ ట్యాంకర్ల దందా మొదలైంది, ఇంకో నాలుగు రోజులు పోతే మళ్లీ కరెంటు కోతలు, ఇన్వర్టర్లు, జనరేటర్లు వచ్చే ప్రమాదం కనిపిస్తోంది.. కాలనీ వాసులందరికీ నేను ఒకటే మాట ఇస్తున్నాను.. మీరు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదు. గత దీపావళి అప్పుడు పక్కనే ఉన్న హైదర్‌షాకోట్‌లో మూసీ సుందరీకరణ పేరుతో 40-50 ఏళ్ల నుంచి ఉంటున్న పేదల ఇండ్లకు ఇలాగే రెడ్ మార్కులు ఇచ్చి దీపావళి గిఫ్ట్ ఇచ్చాడు రేవంత్ రెడ్డి. వాళ్లంతా తెలంగాణ భవన్‌కు వస్తే, మేమందరం హైదర్‌షాకోట్‌కు వెళ్లి బుల్డోజర్లకు అడ్డంగా పడుకుంటామని హెచ్చరించాం. బీఆర్ఎస్ పోరాటంతో దిగొచ్చిన రేవంత్ రెడ్డి.. అక్కడ ఇండ్లు, అపార్ట్‌మెంట్లు కూల్చబోమని ప్లాన్ మార్చుకున్నాడు. హైదర్‌షాకోట్‌లో రెడ్ మార్కులు ఎలాగైతే పోయాయో.. నార్సింగిలో కూడా ఈ రెడ్ మార్కులు పూర్తిగా తుడిచిపెట్టుకుపోయే దాకా కేసీఆర్ గారు, బీఆర్ఎస్ పార్టీ మీ వెన్నంటి ఉంటారు.. ఇక్కడి కాలనీల అధ్యక్ష, కార్యదర్శులు, రిటైర్డ్ జడ్జి గారితో కూర్చుని చట్టపరంగా ఎలా ముందుకు వెళ్లాలో కార్యాచరణ రూపొందిస్తాం. అవసరమైతే నేను, సబితక్క, దాసోజు శ్రావణ్ గారు, సుధీర్ రెడ్డి గారు, మా నగర ఎమ్మెల్యేలమంతా మీతో పాటు హెచ్ఎండీఏ ఆఫీసుకు వస్తాం, అధికారులను నిలదీస్తాం. న్యాయస్థానాల్లో, ప్రజాక్షేత్రంలో, అసెంబ్లీలో.. ఏ వేదిక మీదనైనా సరే ఈ 2026 నాటి అక్రమ గెజిట్ రద్దయ్యేదాకా పోరాడుతాం. ప్రభుత్వం డివైడ్ అండ్ రూల్ పాలసీతో రకరకాల ప్రలోభాలకు, భయాలకు గురిచేసే ప్రయత్నం చేస్తుంది. కానీ మీరంతా ఐక్యంగా ఉండాలి. మనం ఏ తప్పు చేయనప్పుడు ఎవరికీ భయపడాల్సిన పనిలేదు. రాజ్యాంగం ప్రకారం ప్రతి పౌరుడికీ ఒకే హక్కు ఉంటుంది.. ప్రభుత్వానికి గానీ, రాధా రియల్టర్‌కు గానీ కొమ్ములేమీ లేవు.. ఇదేదో శాశ్వత ప్రభుత్వం కాదు, ఇంకో ఏడాది, ఏడాదిన్నర పోతే మళ్లీ వచ్చేది కేసీఆర్ బీఆర్ఎస్ ప్రభుత్వమే. మీకు అర్ధరాత్రి ఏ చిన్న ఇబ్బంది వచ్చినా ఫోన్ చేయండి.. నా ఇల్లయినా, కేటీఆర్ గారి ఇల్లయినా, సబితక్క ఇల్లయినా మీ అపార్ట్‌మెంట్ నుంచి కేవలం 10 నిమిషాల దూరమే.. పది నిమిషాల్లో మీ ముందుంటాం, మా కార్తీక్ రెడ్డి 24 గంటలూ మీకు అందుబాటులో ఉంటాడు. ఇష్యూ పెద్దది కాకముందే ప్రభుత్వం తక్షణమే ఈ 2026 గెజిట్‌ను నిలిపివేయాలి, 2018లో బీఆర్ఎస్ ప్రభుత్వం హనుమాన్ ఆలయాన్ని కాపాడుతూ ఇచ్చిన పాత గెజిట్ ప్రకారమే 100 ఫీట్ల రోడ్డును వేయాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నాం.

కూకట్‌పల్లిలో భారీగా ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు కార్యక్రమం!

ఈరోజు కూకట్‌పల్లి నియోజకవర్గంలోని కేపీహెచ్‌బీ కాలనీ రమ్యా గ్రౌండ్స్‌లో ఉమ్మడి హైదరాబాద్-రంగారెడ్డి-మహబూబ్‌నగర్ జిల్లాల ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ సామ రామ్మోహన్ రెడ్డి గారి విజయాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో భారీ ఎత్తున గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు, తెలంగాణ కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి శ్రీ బండి రమేష్ గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి గ్రాడ్యుయేట్లు, ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి తమ ఓటు హక్కు కోసం నమోదు చేసుకున్నారు. గ్రాడ్యుయేట్ ఓటర్లలో కనిపించిన ఉత్సాహం, విశేష స్పందన కాంగ్రెస్ పార్టీ పట్ల వారికున్న విశ్వాసాన్ని ప్రతిబింబించింది.

కాంగ్రెస్ నాయకులు

రంగమోహన్, నలినీకాంత్, రవి, కళ్యాణ్, రమణల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు ఓటర్లతో సమన్వయం చేసుకుంటూ ఓటరు నమోదు ప్రక్రియ విజయవంతం కావడంలో కీలక పాత్ర పోషించారు. ఈ సందర్భంగా బండి రమేష్ గారు మాట్లాడుతూ, గ్రాడ్యుయేట్ల భాగస్వామ్యం కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మరో ముందడుగు అని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణతో పాటు ప్రజల అభివృద్ధి, సంక్షేమం, అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపిశెట్టి రాఘవేందర్, ప్రకాష్ ముదిరాజ్,

సుధాకర్ రెడ్డి, తూము మనోజ్ కుమార్, ఇజాజ్, రమణ, అస్లాం, ఫణిందర్ నవాజ్, సల్మాన్ పాషా, లక్ష్మణ్, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

త్రాగు నీటిపై చర్యలు సిఎస్

హైదరాబాద్, భవిష్యత్ ప్రజా పాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ అక్టోబర్ 31 : కోర్ అర్బన్ ప్రాంతానికి సంబంధించి తాగునీటి సరఫరా పరిస్థితిపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు నేడు సచివాలయంలో సమీక్షి నిర్వహించారు. కోర్ అర్బన్ ప్రాంతంలో గ్రీన్ ట్యాంకర్ల కార్యక్రమాన్ని నవంబర్ 1 నుంచి ప్రారంభించనున్నట్లు ఆయన వెల్లడించారు. అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవడంతో పాటు, వాటి సుస్థిర నిర్వహణకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. నిర్మాణ పనులు, ల్యాండ్‌స్కేపింగ్, శుభ్రత పనులు, ఇతర తాగునీటితో సంబంధం లేని అవసరాల కోసం అన్ని ప్రభుత్వ శాఖలు శుద్ధి చేసిన నీటిని వినియోగించాలని ఆయన ఆదేశించారు. మురుగునీటి శుద్ధి కేంద్రాలలు ద్వారా సరఫరా చేస్తున్న శుద్ధి చేసిన నీటి నాణ్యతను నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా ఉందో లేదో అధికారులు క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని సూచించారు. శుద్ధి చేసిన నీటిని ఎంత పరిమాణంలో రవాణా చేసి సరఫరా చేస్తున్నారో రోజువారీ వివరాలను సమర్పించాలని హైదరాబాద్ వాటర్ వర్క్స్ ఎండి మేనేజింగ్ డైరెక్టర్‌ను ఆదేశించారు. వాటర్ వర్క్స్ ఎండి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి తాగునీటి అవసరాల కోసం రూపొందించిన ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళికను వివరించారు. మిషన్ భగీరథ కింద అదనంగా 40 MGD నీటిని సరఫరా చేసే పథకాన్ని నవంబర్ 15వ తేదీ నాటికి పూర్తి చేయనున్నట్లు తెలిపారు. అలాగే, జిహెచ్ఎంసి, సైబరాబాద్, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్లలో విలీనమైన అన్ని పట్టణ స్థానిక సంస్థలకు వచ్చే ఏడాది ఆగస్టు వరకు మిషన్ భగీరథ ద్వారా బల్క్ వాటర్ సరఫరా కొనసాగుతుందని ఆయన వెల్లడించారు. ప్రస్తుతం అమలులో ఉన్న తాగునీటి ట్యాంకర్ల సేవల తరహాలోనే, డిమాండ్ మేరకు గ్రీన్ ట్యాంకర్ల ద్వారా శుద్ధి చేసిన నీటిని కూడా వాటర్ బోర్డు సరఫరా చేయనుందని, వినియోగదారులు సులభంగా ఈ సేవలను పొందేందుకు ప్రత్యేక అప్లికేషన్ ద్వారా కూడా ఈ సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకురానున్నారని తెలిపారు. నీటి పొదుపు చర్యల్లో భాగంగా, అవగాహన కార్యక్రమాలు మరియు నీటి సంరక్షణ చర్యల ద్వారా వ్యక్తులు, సంస్థలు, పరిశ్రమల స్థాయిలో నీటి వినియోగాన్ని 20 శాతం తగ్గించేందుకు చర్యలు చేపడుతున్నామని ఆయన వివరించారు. ఈ సమావేశంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్, ఎం ఏ యు డి కార్యదర్శి సర్ఫరాజ్ అహ్మద్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఆదివారం, నవంబర్ 01, 2026
భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక

పేదవాడికి అండగా నిలిచే వైద్యుడు దేవుడితో సమానం...

ఆపదలో ఆదుకునే మనిషి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాడు!

- **పేదల వైద్యుడికి ఘనంగా జన్మదిన వేడుకలు**
- **దేవరకొండలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు**
- **ప్రజల గుండెల్లో చిరస్థాయిగా డాక్టర్ కృష్ణ**
- **జన్మదిన వేడుకల్లో ప్రశంసల వర్షం**
- **దేవరకొండ డివిజన్ ప్రముఖ సర్జన్ డాక్టర్ కృష్ణ జన్మదినం - హాజరైన ప్రముఖులు**

దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వర్మ: దేవరకొండ డివిజన్‌లో ప్రముఖ వీదీదూ, మీా సర్జన్, పేదల వైద్యుడిగా పేరుగాంచిన డాక్టర్ కృష్ణ గారి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి డాక్టర్ కృష్ణ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన ఆయురారోగ్యాలతో మరిన్ని సంవత్సరాలు ప్రజలకు వైద్య సేవలు అందించాలని ఆకాంక్షించారు. డాక్టర్ కృష్ణ గారు దేవరకొండ డివిజన్‌లో ఎంతోమంది పేద, సామాన్య ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొనే పేద ప్రజలకు అండగా నిలుస్తూ పేదల డాక్టర్‌గా ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. వైద్య వృత్తిని కేవలం వృత్తిగా కాకుండా ప్రజలకు సేవ చేసే గొప్ప అవకాశంగా భావిస్తూ ముందుకు సాగుతున్న ఆయన సేవలు అభినందనీయమని ఈ సందర్భంగా వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎర్ర బిక్షపతి, అంకూరి రాజేష్, హన్మంత్, శ్రీను తదితరులు పాల్గొని డాక్టర్ కృష్ణ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

మాజీ ప్రధాని, భారతరత్న శ్రీమతి ఇందిరాగాంధీ గారి వర్ధంతి సందర్భంగా.. న్యూఢిల్లీలో "శక్తి స్థల్" వద్ద పుష్పాంజలి ఘటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్ భవిష్యత్ ప్రజా పాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ అక్టోబర్ 31 : ఏఐసీసీ అగ్రనాయకులు శ్రీమతి సోనియా గాంధీ, మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్ తో కలిసి "శక్తి స్థల్" వద్ద నివాళు లు అర్పించిన సీఎం.

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) జి ఎస్ ఎల్ వి-ఎఫ్18 రాకెట్ ద్వారా ఎన్ వి ఎస్-03 నావిగేషన్ ఉపగ్రహాన్ని విజయవంతంగా ప్రయోగించారు



హైదరాబాద్ భవిష్యత్ ప్రజా పాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ అక్టోబర్ 31: ప్రయోగించిన సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి ఇస్రో శాస్త్రవేత్తలు, ఇంజినీర్లు, సిబ్బందికి అభినందనలు తెలిపారు. ఉపగ్రహాన్ని నిర్దేశిత భూస్థిర కక్ష్యలోకి ప్రవేశపెట్టడం భారత నావిగేషన్ సామర్థ్యాలను మరింత బలోపేతం చేసే కీలక మైలురాయి అని ప్రశంసించారు. రవాణా, విమానయానం, సముద్ర నావిగేషన్, పర్యవేక్షణ, అత్యవసర సేవల వంటి కీలక రంగాల్లో ఎన్ విఎస్-03 మెరుగైన సేవలు అందించనుందని పేర్కొన్నారు. ఈ విజయం యావత్ దేశానికి గర్వకారణమని, భవిష్యత్తులో ఇస్రో మరిన్ని విజయాలు సాధించాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

శంకర్‌పల్లిలో ఉడిపి గ్రాండ్ హోటల్‌లో కలకలం.. సాంబార్‌లో గండు చీమ?

- **ఆహారం నాణ్యతపై వినియోగదారుడి ఆందోళన.. హోటల్‌పై తనిఖీలు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్**

భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి । అక్టోబర్ 31 । చేవెళ్ల నియోజకవర్గం : శంకర్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఉడిపి గ్రాండ్ హోటల్‌లో ఆహారం నాణ్యతపై వినియోగదారుడు ఆందోళన వ్యక్తం చేశారు. హోటల్‌లో టిఫిన్ తీసుకుంటుండగా సాంబార్‌లో గండు చీమ కనిపించిందని వినియోగదారుడు ఆరోపించారు. దీనికి సంబంధించిన ఆహార పదార్థాల ఫోటోను సామాజిక మాధ్యమాల్లో వెల్లడించారు. అదే రోజు హోటల్‌కు ఫోన్‌పే ద్వారా రూ.120 చెల్లించినట్లు లావాదేవీ స్క్రీన్‌షాట్‌ను కూడా ఆధారంగా జత చేశారు. హోటళ్లలో ఆహార పదార్థాల తయారీ, నిల్వ, వడ్డింపు విషయంలో పరిశుభ్రత ప్రమాణాలు పాటించాల్సిన అవసరం ఉందని ఈ ఘటన చర్చకు దారితీసింది. వినియోగదారుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని సంబంధిత ఫుడ్ సేఫ్టీ అధికారులు ఉడిపి గ్రాండ్ హోటల్‌ను తనిఖీ చేసి, ఆహార నమూనాలను పరిశీలించాలని స్థానికులు కోరుతున్నారు. ఆరోపణలపై అధికారులు విచారణ జరిపి వాస్తవాలను నిర్ధారించి తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా యువతకు నైపుణ్య శిక్షణ

- **2047 నాటికి 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా భారత్, 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ ఎదగాలంటే 8 శాతం వృద్ధి అవసరం**
- **పరిశ్రమలు, విద్యాసంస్థల మధ్య సమన్వయం పెంపునకు పిలుపు**

మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి

హైదరాబాద్ భవిష్యత్ ప్రజా పాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ అక్టోబర్ 31: భారతదేశం 2047 నాటికి 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, తెలంగాణ రాష్ట్రం 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదిగి అభివృద్ధి చెందిన దేశంగా, రాష్ట్రంగా రూపాంతరం చెందాలంటే ఏటా 8 శాతం ఆర్థిక వృద్ధిని సాధించాల్సిన అవసరం ఉందని రాష్ట్ర కార్మిక, ఉపాధి, శిక్షణ, గనులు మరియు భూగర్భ వనరుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. ఆర్థిక వృద్ధితో పాటు పర్యావరణ పరిరక్షణ, సుస్థిర అభివృద్ధికి సమ ప్రాధాన్యత నివ్వాలని ఆయన స్పష్టం చేశారు. డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ (డాక్టర్ ఎం.సి.ఆర్. హెచ్.ఆర్.డి.ఐ.) స్వర్ణోత్సవాల సందర్భంగా నిర్వహించిన రెండు రోజుల జాతీయ సదస్సు ఆర్థిక వృద్ధి, సుస్థిర అభివృద్ధి మరియు ప్రజా విధానాలు ముగింపు కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాభివృద్ధి

ఆర్థికాభివృద్ధిలో మానవ వనరుల నైపుణ్యాభివృద్ధి కీలక పాత్ర పోషిస్తుందని మంత్రి పేర్కొన్నారు. విద్యాసంస్థల నుంచి బయటకు వస్తున్న యువతకు ఉన్న నైపుణ్యాలకు, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలకు మధ్య అంతరం ఉందని, ఈ వ్యత్యాసాన్ని తొలగించాల్సిన అవసరం ఉందని అన్నారు. విద్యాసంస్థలు తమకు అందుబాటులో ఉన్న కోర్సులు, శిక్షణకే పరిమితం కాకుండా పరిశ్రమలకు వాస్తవంగా అవసరమైన నైపుణ్యాలను యువతకు అందించాలని సూచించారు. ఇందుకోసం పరిశ్రమలు, విద్యాసంస్థల మధ్య సమన్వయం, భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థులకు ఉద్యోగావకాశాలు కల్పించే విధంగా ప్రాయోగిక పరిజ్ఞానం, సాంకేతిక నైపుణ్యాలతో కూడిన శిక్షణ అందించాల్సిన అవసరాన్ని వివరించారు. ఈ దిశగా రాష్ట్ర ప్రభుత్వం 65 పారిశ్రామిక శిక్షణా సంస్థలను (ఐటీఐలు) అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్లుగా ఆధునీకరిస్తున్న విషయాన్ని ప్రస్తావించారు. మరో 54 అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్ల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయని, వచ్చే ఏడాది నాటికి మొత్తం 122 అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్లను అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. తద్వారా యువతకు పరిశ్రమల అవసరాలకు అనుగుణమైన ఆధునిక సాంకేతిక శిక్షణ అందించి ఉపాధి అవకాశాలను మెరుగుపరచవచ్చని పేర్కొన్నారు.

అంతర్జాతీయ ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు.

ప్రపంచవ్యాప్తంగా నైపుణ్యం కలిగిన మానవ వనరులకు పెరుగుతున్న డిమాండ్‌ను ప్రస్తావిస్తూ, ఇటీవల జపాన్, జర్మనీ దేశాల్లో పర్యటించిన సందర్భంగా అక్కడ ప్రతి సంవత్సరం లక్షలాది ఉద్యోగాలు ఖాళీగా ఉన్నప్పటికీ, తగినంత మానవ వనరులు అందుబాటులో లేకపోవడం, వృద్ధాప్య జనాభా పెరుగుదల కారణంగా ఆ ఉద్యోగాలను భర్తీ చేయలేకపోతున్న పరిస్థితిని గమనించినట్లు మంత్రి తెలిపారు. ఈ పరిస్థితి భారతీయ యువతకు అంతర్జాతీయ స్థాయిలో ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేందుకు గొప్ప అవకాశమని పేర్కొన్నారు. ఆయా దేశాల అవసరాలకు అనుగుణమైన నైపుణ్యాలు, సాంకేతిక పరిజ్ఞానం, అర్హతలను యువత సంపాదించుకోవాలని సూచించారు. భారతీయులు ఏ దేశానికి వెళ్లినా అక్కడి

సమాజంతో సులభంగా కలిసిపోగలగడం, పరిస్థితులకు అనుగుణంగా మారగలగడం, కష్టపడి పనిచేసే స్వభావం కలిగి ఉండటం వారి ప్రత్యేకతలని పేర్కొన్నారు. ఈ లక్షణాలను సరైన నైపుణ్యాలతో జోడిస్తే అంతర్జాతీయ ఉద్యోగ విపణిలో మరింత మెరుగైన అవకాశాలను సాధించవచ్చని అన్నారు.

పెట్టుబడులను ఉపాధి కల్పనగా మలచాలని తెలుపుతూ

తెలంగాణలో పెట్టుబడులు, పారిశ్రామిక అభివృద్ధి అవకాశాలను ప్రస్తావిస్తూ, గత సంవత్సరం నిర్వహించిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్ ద్వారా రాష్ట్రానికి రూ.5.74 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులు లభించినట్లు మంత్రి తెలిపారు. ఈ పెట్టుబడి అవకాశాలను పారిశ్రామిక విస్తరణ, ఆర్థిక కార్యకలాపాల పెంపు, యువతకు ఉపాధి కల్పనగా మలచడంలో నైపుణ్యం కలిగిన మానవ వనరులు కీలకమని పేర్కొన్నారు. సుస్థిర ఆర్థిక వృద్ధి సాధనకు పెట్టుబడులతో పాటు మానవ వనరుల అభివృద్ధి, పరిశ్రమలు-విద్యాసంస్థల మధ్య సమన్వయం, మారుతున్న పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా నైపుణ్య శిక్షణ అందించడం అత్యంత అవసరమని మంత్రి ఉద్ఘాటించారు. ఈ ముగింపు కార్యక్రమంలో డాక్టర్ ఎం.సి.ఆర్. హెచ్.ఆర్.డి.ఐ. డైరెక్టర్ జనరల్ శాంతికుమారి, అదనపు డైరెక్టర్ జనరల్ అనితా రామచంద్రన్, ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి. మూర్తి, ఇతర ప్రముఖ విద్యావేత్తలు, పరిశోధకులు, ప్రతినిధులు పాల్గొన్నారు. డాక్టర్ ఎం.సి.ఆర్. హెచ్.ఆర్.డి.ఐ. స్వర్ణోత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఈ రెండు రోజుల జాతీయ సదస్సులో దాదాపు 12 రాష్ట్రాలకు చెందిన సుమారు 200 మంది పరిశోధనా పత్రాల సమర్పకులు, విద్యావేత్తలు, విధాన నిపుణులు పాల్గొన్నారు. ఆర్థిక వృద్ధి, పర్యావరణ సుస్థిరత, ప్రజా విధానాలు, సమర్థవంతమైన పరిపాలన వంటి కీలక అంశాలపై జాతీయ స్థాయిలో చర్చలు, పరిశోధనా పత్రాల సమర్పణలు, అనుభవాల మార్పిడికి ఈ సదస్సు వేదికగా నిలిచింది.

రాజ్యాంగాన్ని రక్షించండి.. ప్రజలను కాపాడండి.. దేశాన్ని కాపాడండి!

- **కార్మిక హక్కుల పరిరక్షణకు ఐక్య పోరాటాలు చేయాలి.. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను అడ్డుకోవాలి.. కార్మిక వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి : ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. దత్తు నాయక్**
- **మహేశ్వరం నియోజకవర్గంలో ఘనంగా ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవం.. జెండా ఆవిష్కరణ, సభ, పండ్ల పంపిణీ**

రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన: కార్మికుల హక్కుల పరిరక్షణ, ప్రజాస్వామ్య విలువల సంరక్షణ, సామాజిక న్యాయం సాధన కోసం కార్మికవర్గం ఐక్యంగా పోరాటాలు సాగించాలని ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బి. దత్తు నాయక్ పిలుపునిచ్చారు. రాజ్యాంగాన్ని రక్షించండి.. ప్రజలను కాపాడండి.. దేశాన్ని రక్షించండి అనే నినాదంతో ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ఉద్యమించాలని కోరారు. ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో జెండా ఆవిష్కరణ, సభ, పండ్ల పంపిణీ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. పి. దేవేంద్ర గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బి. దత్తు నాయక్ హాజరై కార్మిక సంఘం జెండాను ఆవిష్కరించి కార్మికులకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బి. దత్తు నాయక్ మాట్లాడుతూ.. 1920 అక్టోబర్ 31న స్వాతంత్ర్య సమరయోధుడు లాలా లజపతిరాయ్ అధ్యక్షతన స్థాపించబడిన ఏఐటీయూసీ దేశ కార్మిక ఉద్యమ చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందని తెలిపారు. కార్మికుల హక్కుల సాధన, దోపిడీకి వ్యతిరేకంగా పోరాటం, సమానత్వం, సామాజిక న్యాయం కోసం దశాబ్దాలుగా ఏఐటీయూసీ ఉద్యమాలు నిర్వహిస్తోందన్నారు. కార్మికుల శ్రమకు తగిన గుర్తింపు, న్యాయమైన వేతనాలు, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత కల్పించాలనే లక్ష్యంతో సంఘం నిరంతరం పోరాడుతోందని పేర్కొన్నారు.

రాజ్యాంగ హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులకు విఘాతం కలిగిస్తున్నాయని బి.దత్తు నాయక్ విమర్శించారు. భావప్రకటన స్వేచ్ఛ, భిన్నాభిప్రాయాలను వ్యక్తం చేసే హక్కు, బహుళ సంస్కృతులు, మతాలు, భాషలు, సమానత్వం వంటి రాజ్యాంగ విలువల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునే ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడుకోవడం కేవలం రాజకీయ పార్టీల బాధ్యత మాత్రమే కాదని, కార్మికులు, రైతులు, విద్యార్థులు, యువజనులు, ప్రజలందరి బాధ్యత అని స్పష్టం చేశారు.

కార్మిక హక్కులను కాలరాస్తున్న నాలుగు లేబర్ కోడ్‌లు

కార్మికులు ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులను నాలుగు కార్మిక చట్టాల రూపంలో మార్పులు తీసుకొచ్చి బలహీనపరుస్తున్నారని ఆయన ఆరోపించారు. కార్మిక సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నప్పటికీ కార్మిక వ్యతిరేక విధానాలను ముందుకు తీసుకెళ్తున్నారని విమర్శించారు. ఉద్యోగ భద్రత, కనీస వేతనాలు, పని గంటలు, సామాజిక భద్రత వంటి అంశాల్లో కార్మికులకు న్యాయం జరగాలంటే సంఘటిత పోరాటాలు మరింత బలోపేతం కావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడం, ప్రజల ఆస్తులను కార్పొరేట్ సంస్థలకు అప్పగించడం వల్ల సామాన్య ప్రజలకు తీవ్ర నష్టం కలుగుతోందని అన్నారు.

ధరల పెరుగుదలతో సామాన్యులపై ఆర్థిక భారం

నిత్యావసర వస్తువుల ధరలు రోజురోజుకూ పెరుగుతుండటంతో సామాన్య, మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని దత్తు నాయక్ పేర్కొన్నారు. నిరుద్యోగ సమస్య పెరుగుతున్నప్పటికీ యువతకు తగిన ఉద్యోగ అవకాశాలు లభించడం లేదన్నారు. విద్య, పరీక్షల వ్యవస్థలను బలోపేతం చేయాల్సిన సమయంలో విద్యారంగంలో అనేక సమస్యలు నెలకొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ బడ్జెట్‌లో విద్య, వైద్య రంగాలకు తగిన ప్రాధాన్యత కల్పించాలని, పేదలకు నాణ్యమైన విద్య, వైద్యం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

దేశానికి అన్నం పెట్టే రైతులు కనీస మద్దతు ధర కోసం పోరాటాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. రైతులకు చట్టబద్ధమైన కనీస మద్దతు ధర కల్పించి వ్యవసాయ రంగాన్ని సంక్షోభం నుంచి కాపాడాలని కోరారు. కార్మిక సంఘాలు, రైతు సంఘాలు వ్యతిరేకిస్తున్నప్పటికీ దేశ ప్రయోజనాలకు భంగం కలిగించే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోందని విమర్శించారు. దేశీయ వ్యవసాయం, పరిశ్రమలు, కార్మికుల ఉపాధి అవకాశాలకు రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.

కార్మిక, రైతు, విద్యార్థి యువజన ఐక్యతతోనే మార్పు

ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థులు, యువజనులు, కార్మికులు, రైతులు తమ హక్కులపై అవగాహన పెంచుకొని ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఐక్యంగా ముందుకు రావాలని బి. దత్తు నాయక్ పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం కేవలం వేడుకలకు మాత్రమే పరిమితం కాకుండా కార్మికుల హక్కుల సాధనకు కొత్త ఉత్సాహాన్ని నింపే రోజుగా నిలవాలని ఆకాంక్షించారు. రాజ్యాంగ పరిరక్షణ, కార్మిక సంక్షేమం, రైతుల అభ్యున్నతి, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన లక్ష్యంగా ప్రజా ఉద్యమాలను మరింత బలోపేతం చేయాలని అన్నారు. అనంతరం కార్మికులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఏఐటీయూసీ స్థాపన నుంచి కొనసాగుతున్న పోరాట స్ఫూర్తిని కొనసాగిస్తూ కార్మికుల ఐక్యతను మరింత బలోపేతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కొమ్మగల రాజు, ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు శ్రీశైలం, కార్యదర్శి కోటేష్, యాదగిరి, ప్రవీణ్, సీనియర్ నాయకుడు బ్రహ్మాచారి, నాయకులు రవి, అంజయ్య, రాకేష్, బాలరాజు, పప్పు, సాంసంగ్ తదితరులు పాల్గొన్నారు.

13వ వార్షిక ఢిల్లీ మెగా పోటీల విజేతలను సత్కరించిన ఏహెచ్‌పీఎస్

భవిష్యత్తు ప్రజాపాలన / హైదరాబాద్ : అకడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ (AHPS), ఎస్.ఆర్. నగర్‌లో 13వ వార్షిక ఢిల్లీ మెగా పోటీలలో విజయం సాధించిన విద్యార్థులను అభినందిస్తూ, శనివారం ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ టాక్స్ బార్ అసోసియేషన్‌కు చెందిన రిజిస్టర్డ్ ఆదాయపు పన్ను, జీఎస్టీ ప్రాక్టీషనర్ హుస్సేన్ వలీ విచ్చేశారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ మురళీధర్ రెడ్డి తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, విజేతలైన విద్యార్థులను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించే దిశగా నిరంతరం కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాల ప్రిన్సిపాల్ నీరజ్ కక్కర్ విద్యార్థుల అంకితభావం, పట్టుదలను

ప్రశంసించారు. పిల్లల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు, వారి ఆశయాలను నెరవేర్చేందుకు తల్లిదండ్రులు నిరంతరం ప్రోత్సాహం అందించాలని కోరారు. ఢిల్లీలో జాతీయ స్థాయిలో నిర్వహించిన మెగా పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విజయం సాధించిన విద్యార్థులకు వారి ఘనతకు గుర్తింపుగా పతకాలు మరియు జ్ఞాపికలను అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యానికి, ప్రిన్సిపాల్‌కు, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలను తెలియజేశారు. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి పాఠశాల నిరంతరం అందిస్తున్న ప్రోత్సాహం, అవకాశాలను ప్రశంసిస్తూ పలువురు తల్లిదండ్రులు తమ అభిప్రాయాలను, అనుభవాలను పంచుకున్నారు. విద్యార్థుల విజయోత్సాహం, సమష్టి కృషి, ప్రతిభకు ప్రతీకగా నిలిచిన ఈ సన్మాన కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య ముగిసింది. విద్యా రంగంలో నాణ్యతతో పాటు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్న ఏహెచ్‌పీఎస్, ఎస్.ఆర్. నగర్ మరోసారి తన ప్రత్యేకతను చాటుకుంది.

వైభవంగా రామావత్ సాధన కృష్ణ లక్ష్మణ్ నాయక్‌తో నిశ్చితార్థ వేడుక

మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన, హైదరాబాద్ : జిల్లా యాకుత్‌పురా నియోజకవర్గ పరిధిలోని చంపాపేట్ రెడ్డి కాలనీ, వినయ్‌నగర్‌లో రామావత్ సాధన కృష్ణ, లక్ష్మణ్ నాయక్‌ల నిశ్చితార్థ వేడుక అంగరంగ వైభవంగా జరిగింది. బంజారా భారత్ అడ్వైజర్ రామావత్ నిర్మల, పకీరా నాయక్ దంపతుల కుమార్తె సాధన కృష్ణ లక్ష్మణ్ నాయక్‌తో ఇరు కుటుంబాల పెద్దలు, బంధుమిత్రుల సమక్షంలో సంప్రదాయబద్ధంగా నిశ్చితార్థం నిర్వహించారు. తమ స్వగృహంలో జరిగిన ఈ శుభకార్యానికి బంధువులు, స్నేహితులు, ఆత్మీయులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో ఇల్లు పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. మంగళ వాయిద్యాలు, సంప్రదాయ ఆచారాలు, కుటుంబ సభ్యుల ఆనందోత్సాహాల మధ్య వేడుక వైభవంగా సాగింది. ఈ వేడుకకు తెలంగాణ రాష్ట్ర బంజారా భారత్ ఉపాధ్యక్షురాలు వనిత సీతారాం నాయక్, బంజారా భారత్ తెలంగాణ రాష్ట్ర మీడియా అధ్యక్షులు జర్నలిస్ట్ పద్మ సింగ్ ముఖ్య అతిథులుగా హాజరై నూతన జంటకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. సాధన కృష్ణ లక్ష్మణ్ నాయక్‌లకు పుష్పగుచ్ఛాలు అందించి అభినందించారు. వారి నూతన జీవిత ప్రయాణం ప్రేమానురాగాలు, సుఖసంతోషాలు, పరస్పర నమ్మకం, గౌరవంతో నిండాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ.. నిశ్చితార్థం అనేది రెండు మనసుల కలయికకు తొలి అడుగు మాత్రమే కాకుండా, రెండు కుటుంబాల మధ్య ఆత్మీయత, అనుబంధాలు మరింత బలపడే అపురూపమైన సందర్భమని పేర్కొన్నారు. దాంపత్య జీవితంలో ఒకరి అభిప్రాయాలను మరొకరు గౌరవించుకుంటూ, కష్టసుఖాల్లో పరస్పరం తోడుగా నిలుస్తూ ఆదర్శంగా జీవించాలని నూతన జంటకు సూచించారు. "వివాహ బంధం అంటే కేవలం ఇద్దరు వ్యక్తుల కలయిక కాదు.. జీవితాంతం ఒకరికొకరు అండగా నిలిచే నమ్మకం, ప్రేమ, అనురాగాల పవిత్ర ప్రయాణం. ఆ ప్రయాణం ప్రతిరోజూ సంతోషాలతో, విజయాలతో నిండిపోవాలి" అని ఆకాంక్షించారు. ఈ వేడుకలో సాధన కృష్ణ సోదరుడు శివకృష్ణ నాయక్ కుటుంబ సభ్యులతో కలిసి అతిథులకు ఆత్మీయ స్వాగతం పలికారు. లక్ష్మణ్ నాయక్ తల్లిదండ్రులు భామిని భాయి, పుణ్య నాయక్, వడిత్య కిమా నాయక్‌తో పాటు ఇరు కుటుంబాలకు చెందిన పెద్దలు, బంధువులు, స్నేహితులు, ఆత్మీయులు పాల్గొన్నారు. నూతన జంటకు పసుపు, కుంకుమలతో ఆశీస్సులు అందిస్తూ వారి భవిష్యత్తు సంతోషమయం కావాలని ఆకాంక్షించారు.

పట్టభద్రులారా.. మీ ఓటును నమోదు చేసుకోండి

- **ప్రజాస్వామ్య పరిరక్షణకు ముందుకు రండి గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదులో దేవరకొండ ముందుండాలి**
- **మాజీ చైర్మన్ వడ్త్య దేవేందర్ నాయక్ పిలుపు**
- **అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు కావాలి - ఆన్‌లైన్‌లోనే అవకాశం**
- **ఓటే మన ఆయుధం, ఓటే మన హక్కు - పట్టభద్రులు సద్వినియోగం చేసుకోవాలి**

దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వడ్త్య: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియలో దేవరకొండ నియోజకవర్గానికి చెందిన అర్హులైన ప్రతి పట్టభద్రుడు తప్పనిసరిగా పాల్గొని తమ పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్త్య దేవేందర్ నాయక్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని,దానిని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ముఖ్యంగా ఉన్నత చదువులు చదివిన పట్టభద్రులు తమ విజ్ఞతతో సరైన నాయకుడిని ఎన్నుకునే బాధ్యతను కలిగి ఉంటారని, అందుకే గ్రాడ్యుయేట్ ఓటరు నమోదు అత్యంత కీలకమని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంతో పాటు దేవరకొండ నియోజకవర్గంలో వేలాది మంది పట్టభద్రులు ఉన్నారని, అయితే చాలా మంది ఇప్పటికీ ఓటరుగా నమోదు చేసుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరూ నిర్లక్ష్యం వీడి వెంటనే నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు.

ఆన్‌లైన్‌లో సులభంగా నమోదు:

ఓటరు నమోదు కోసం ఎన్నికల సంఘం ఆన్‌లైన్ సదుపాయాన్ని కల్పించిందని తెలిపారు. అర్హులైన పట్టభద్రులు ceot-serms2.telangana.gov.in/MLC/Form18.aspx అనే అధికారిక వెబ్‌సైట్‌లోకి వెళ్లి ఫారం-18 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు. దీనికోసం గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, ఓటరు ఐడి, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో వంటి పత్రాలు అవసరమవుతాయని, పూర్తి వివరాలు ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. గడువు ముగిసేలోపు అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకుని, తమ ఓటు హక్కును పదిలం చేసుకోవాలని, దేవరకొండ నియోజకవర్గం నుండి అత్యధిక నమోదు జరిగేలా కృషి చేయాలని వడ్త్య దేవేందర్ నాయక్ విజ్ఞప్తి చేశారు.

శంకర్‌పల్లిలో బీఆర్‌ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

- **పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై కార్తీక్ రెడ్డి దిశానిర్దేశం**
- **పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలి: గండిచెర్ల గోవర్ధన్ రెడ్డి**
- **అర్హులైన పట్టభద్రులందరినీ ఓటర్లుగా నమోదు చేయించాలి: బద్దం శశిధర్ రెడ్డి**
- **పట్టభద్రుల ఓటరు నమోదుపై పార్టీ శ్రేణులు ప్రత్యేక దృష్టి సారించాలి: మాజీ ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి**

భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి । అక్టోబర్ 31 । చేవెళ్ల నియోజకవర్గం : ఉమ్మడి రంగారెడ్డి-మహబూబ్‌నగర్-హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను లక్ష్యంగా చేసుకుని శంకర్‌పల్లి మండల కేంద్రంలోని సిటిజన్ ఫంక్షన్ హాల్‌లో శనివారం బీఆర్‌ఎస్ ముఖ్య కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బీఆర్‌ఎస్ యువ నాయకుడు కార్తీక్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించేందుకు ఇప్పటి నుంచే క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని సూచించారు. గ్రామాలు, వార్డుల వారీగా డిగ్రీ పూర్తి చేసిన పట్టభద్రులను గుర్తించి, అర్హులైన ప్రతి ఒక్కరి ఓటును నమోదు చేయించేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని పిలుపునిచ్చారు. గత పదేళ్లలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హామీలు, వాటి అమలుపై పార్టీ వైఖరిని పట్టభద్రులకు

వివరించాలని కార్యకర్తలకు సూచించారు. ప్రతి పోలింగ్ బూత్‌లో పార్టీ కమిటీలను బలోపేతం చేయడంతో పాటు పట్టభద్రుల జాబితాలను సిద్ధం చేసుకోవాలని, స్థానిక సంస్థల ఎన్నికలకు కూడా సన్నద్ధం కావాలని అన్నారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ శంకర్‌పల్లి మున్సిపల్ అధ్యక్షుడు బద్దం శశిధర్ రెడ్డి మాట్లాడుతూ పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియపై పార్టీ శ్రేణులు ప్రత్యేక దృష్టి సారించి, అర్హులైన ఓటర్లందరినీ నమోదు చేయించాలని పిలుపునిచ్చారు. మాజీ ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి కూడా పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియను ప్రాధాన్యంగా తీసుకుని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు అయ్యేలా కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. సమావేశంలో మాజీ ఎంపీపీ నర్సింలు, ధర్మాన గోవర్ధన్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ ఉషా విజయ్ కుమార్, ప్రశాంత్, మాజీ సర్పంచ్ బీసోలా శ్రీధర్, వాసుదేవ్ కన్నా, శ్రీకాంత్ రెడ్డి, శ్రీనాథ్, తొండ యాదయ్య, మన్నెలింగం, మహాలింగాపురం సర్పంచ్ రాఘవేందర్ రెడ్డి, చందిప్ప సర్పంచ్ మల్లికార్జున్‌తో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శంకర్‌పల్లిలో నారాయణ ప్రీమియర్ లీగ్ క్రీడా సంబరాలు

- **వికారాబాద్ జోన్ స్థాయి పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థులు.. విజేతలకు బహుమతుల ప్రదానం**

భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి । రంగయ్య గారి శ్రీనివాస్ । అక్టోబర్ 31 । చేవెళ్ల నియోజకవర్గం : వికారాబాద్ జోన్ పరిధిలోని నారాయణ విద్యాసంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన నారాయణ ప్రీమియర్ లీగ్ (ఎన్‌పీఎల్) క్రీడా పోటీలు శంకర్‌పల్లి పాఠశాల ఆవరణలో ఘనంగా జరిగాయి. ఈ పోటీల్లో వికారాబాద్, శంకర్‌పల్లి, సంగారెడ్డి, తాండూర్ బ్రాంచ్‌లకు చెందిన వందలాది మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శంకర్‌పల్లి ఎస్సై సురేష్, పటాన్‌చెరు మండల విద్యాధికారి రవీందర్ రావు, ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ చైర్మన్ బద్దం శశిధర్ రెడ్డి, నారాయణ సంస్థ డిప్యూటీ జనరల్ మేనేజర్ వల్లి కుమార్ హాజరయ్యారు. అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు. విద్యార్థులు నిర్వహించిన మార్చ్‌పాస్ట్, ఒలింపిక్ జ్యోతి ర్యాలీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా ఎంఈఓ రవీందర్ రావు మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడలు కూడా విద్యార్థుల సమగ్ర వికాసానికి ఎంతో అవసరమని, గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ

క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. ఎస్సై సురేష్ విద్యార్థులకు క్రమశిక్షణ, సమయపాలన ప్రాముఖ్యతను వివరించారు. నారాయణ సంస్థ జీఎం గోపాల్ రెడ్డి, డీజీఎం వల్లి కుమార్ విజేతలను అభినందిస్తూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఆకాంక్షించారు. ఈ పోటీల్లో కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్, క్రికెట్, అథ్లెటిక్స్, 100 మీటర్ల పరుగు, లాంగ్ జంప్, షాట్‌పుట్, చెస్, క్యారమ్స్ తదితర విభాగాల్లో పోటీలు నిర్వహించారు. వివిధ విభాగాల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ట్రోఫీలు, మెడల్స్, సర్టిఫికెట్లను అతిథుల చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో వికారాబాద్ జోన్ ప్రిన్సిపాల్ దివ్య, తెరిసా జాన్సన్, అశోక్, భవ్య, జోన్ కోఆర్డినేటర్ కనకరాజు, సమతా రాణి, ఆఫ్రిన్, అకాడమిక్ డీన్ సంగమేశ్వర్, అశోక్, శ్రీకాంత్, నజీష్, ఈవోలు రమేష్, భీమయ్య, రాజేందర్ రెడ్డి, శంకర్, పీఈటీలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆపదలో నేనున్నానంటూ.. నిరుపేద కుటుంబాలకు దశరథ్ నాయక్ అండ

- **రెండు విషాద కుటుంబాలకు రూ.10 వేల ఆర్థిక సహాయం..**
- **ఒక్కో కుటుంబానికి రూ.5 వేల చొప్పున ఆపన్నహస్తం..**
- **కన్నీటిలో ఉన్న కుటుంబాలను పరామర్శించి ధైర్యం చెప్పిన మాజీ జెడ్పీటీసీ జర్పుల దశరథ్ నాయక్..**
- **సేవా గుణానికి స్థానికుల ప్రశంసలు**

మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం, కడ్తాల్ : కష్టం వచ్చినప్పుడు పలకరించే మనిషి కంటే.. కష్టంలో ఉన్నప్పుడు పక్కన నిలిచే మనిషి గొప్పవాడని అంటారు. ఆ మాటకు నిదర్శనంగా నిలుస్తూ కడ్తాల్ మండల పరిధిలోని రెండు నిరుపేద కుటుంబాలకు ఆపన్నహస్తం అందించారు కడ్తాల్ మాజీ జెడ్పీటీసీ, రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్. కుటుంబ సభ్యులను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న బాధిత కుటుంబాల పరిస్థితిని తెలుసుకున్న ఆయన ఏమాత్రం ఆలస్యం చేయకుండా నేరుగా వారి ఇళ్లకు చేరుకుని పరామర్శించారు. మృతుల పార్థివదేహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించడంతో పాటు కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అంతటితో ఆగకుండా రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ తరఫున రెండు కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.5 వేల చొప్పున మొత్తం రూ.10 వేల ఆర్థిక సహాయం అందించి తన సేవా నిరతిని, మానవత్వాన్ని చాటుకున్నారు.

రెండు కుటుంబాల్లో విషాదం.. ఆప్తులను కోల్పోయి కన్నీరుమున్నీరు

కడ్తాల్ మండల పరిధిలోని న్యామంతపూర్ గ్రామపంచాయతీకి చెందిన ఓర్సు సరస్వతి తుక్కుగూడ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందారు. ఈ విషాద ఘటనతో కుటుంబ సభ్యులు తీవ్ర శోకసంద్రంలో మునిగిపోయారు. మరోవైపు రావిచేడు గ్రామానికి చెందిన అండే కార్ రామోజీ రాత్రి అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబంలోనూ తీరని విషాదం నెలకొంది. ఒకే మండల పరిధిలో రెండు కుటుంబాలు ఆప్తులను కోల్పోవడం స్థానికులను కలచివేసింది. కుటుంబ సభ్యుల మరణంతో దిక్కుతోచని స్థితిలో ఉన్న బాధితుల పరిస్థితిని తెలుసుకున్న జర్పుల దశరథ్ నాయక్ వెంటనే స్పందించారు. తన వ్యక్తిగత కార్యక్రమాలను పక్కనపెట్టి బాధిత కుటుంబాలకు అండగా నిలిచేందుకు ముందుకు వచ్చారు.

కన్నీటిని తుడిచి.. కష్టంలో తోడుగా ఉంటానని భరోసా

బాధిత కుటుంబాల వద్దకు చేరుకున్న జర్పుల దశరథ్ నాయక్ మృతుల పార్థివదేహాలను సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించి వారి దుఃఖంలో భాగస్వాములయ్యారు. ఆప్తులను కోల్పోయిన కుటుంబ సభ్యులను ఓదారుస్తూ ధైర్యం చెప్పారు. ఈ కష్ట సమయంలో మీరు ఒంటరివారు కాదని, మీకు అండగా ఉండేందుకు తాను ఉన్నానని భరోసా కల్పించారు. ఆర్థిక ఇబ్బందులు ఎదురైనప్పుడు అధైర్యపడవద్దని, అవసరమైన సమయంలో తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. దుఃఖంలో ఉన్న కుటుంబాల పట్ల ఆయన చూపిన ఆప్యాయత, పలకరింపు అక్కడున్న వారిని భావోద్వేగానికి గురిచేసింది.

రెండు కుటుంబాలకు రూ.10 వేల ఆర్థిక సహాయం

మరణంతో కుటుంబాల్లో ఏర్పడిన శూన్యాన్ని ఎవరూ భర్తీ చేయలేరని, అయితే ఇలాంటి క్లిష్ట సమయంలో బాధితులకు ఆర్థికంగా కొంతైనా అండగా నిలవడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని భావించిన జర్పుల దశరథ్ నాయక్ తక్షణ సహాయం అందించారు. రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ తరఫున న్యామంతపూర్ గ్రామపంచాయతీకి చెందిన ఓర్సు సరస్వతి కుటుంబానికి రూ.5 వేలు, రావిచేడు గ్రామానికి చెందిన అండే కార్ రామోజీ కుటుంబానికి రూ.5 వేల చొప్పున మొత్తం రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన చేతుల మీదుగా బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడంతో కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కష్టకాలంలో తమను పరామర్శించడమే కాకుండా తక్షణ ఆర్థిక సహాయం అందించి మనోధైర్యం కల్పించడం తమకు ఎంతో ఊరటనిచ్చిందని పేర్కొన్నారు.

పదవులకే పరిమితం కాకుండా ప్రజల కష్టాల్లో భాగస్వామ్యం

కడ్తాల్ మాజీ జెడ్పీటీసీగా ప్రజలకు సేవలందించిన జర్పుల దశరథ్ నాయక్, రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్‌గా సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ చురుకుగా వ్యవహరిస్తున్నారు. లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కూడా బాధ్యతలు నిర్వహిస్తూ ప్రజా సమస్యలపై తన వంతు కృషి చేస్తున్నారు. మండలంలోని ఏ గ్రామంలో ఎవరికి ఆపద వచ్చినా తనకు తోచిన విధంగా స్పందిస్తూ సహాయం అందించేందుకు ముందుంటున్నారని స్థానికులు చెబుతున్నారు. ప్రత్యేకించి నిరుపేద కుటుంబాల్లో మరణాలు సంభవించినప్పుడు వారి బాధను అర్థం చేసుకుని, కుటుంబ సభ్యులకు మానసిక ధైర్యం కల్పించడంతో పాటు ఆర్థికంగా సహకరించడం ఆయన సేవా కార్యక్రమాల్లో భాగంగా కొనసాగుతోంది. సేవ చేయడానికి అధికారం, హోదా మాత్రమే అవసరం లేదని, ఎదుటివారి కష్టాన్ని అర్థం చేసుకునే మంచి మనసు ఉండాలని ఆయన తన చర్యల ద్వారా చాటిచెప్పారు.

చిన్న సహాయం.. బాధిత కుటుంబాలకు కొండంత ధైర్యం

ఒక కుటుంబంలో మరణం సంభవించినప్పుడు ఆ ఇంట్లో ఏర్పడే బాధ వర్ణనాతీతం. ఆప్తులను కోల్పోయిన దుఃఖంతో పాటు అంత్యక్రియలు, ఇతర అవసరాల కారణంగా నిరుపేద కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులను కూడా ఎదుర్కొంటుంటాయి. అలాంటి సమయంలో బాధితుల వద్దకు వెళ్లి పరామర్శించడం, వారి అవసరాలను తెలుసుకోవడం, చేతనైన సహాయం అందించడం ఎంతో విలువైనదని

పలువురు పేర్కొన్నారు. జర్పుల దశరథ్ నాయక్ అందించిన రూ.10 వేల ఆర్థిక సహాయం రెండు కుటుంబాలకు కష్టకాలంలో కొంత ఊరటనిచ్చే చర్యగా నిలిచింది.

సేవలోనే సంతృప్తి.. ప్రజలకు అండగా నిలవడమే లక్ష్యం

ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ప్రజల కష్టసుఖాల్లో భాగస్వాములవుతూ, నిరుపేద కుటుంబాలకు అండగా నిలిచే వ్యక్తుల సేవలను సమాజం ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని పేర్కొన్నారు. ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం, బాధితులకు ధైర్యం చెప్పడం, చేతనైనంత ఆర్థిక సహాయం అందించడం వంటి కార్యక్రమాలు మరింత మందికి స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు. కష్టాల్లో ఉన్న కుటుంబాలకు భరోసా కల్పించడంలో జర్పుల దశరథ్ నాయక్ చూపిన చొరవను అభినందించారు.

పలువురు నాయకుల సమక్షంలో ఆర్థిక సహాయం అందజేత

ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొప్పిడి గోపాల్, ప్రియ రమేష్, మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రంగయ్య, వసంత, గ్రామ కమిటీ అధ్యక్షుడు రమేష్, నాయకులు రామచంద్రయ్య, రవి, మోబిన్, చందు, లింగం, అశోక్, వెంకటేష్, మరో చందు, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు. వీరంతా జర్పుల దశరథ్ నాయక్‌తో కలిసి బాధిత కుటుంబాలను పరామర్శించి, ఆయన చేతుల మీదుగా ఆర్థిక సహాయం అందజేశారు. మొత్తంగా రెండు నిరుపేద కుటుంబాల్లో నెలకొన్న విషాద సమయంలో వారికి అండగా నిలిచి, రూ.10 వేల ఆర్థిక సహాయం అందించిన జర్పుల దశరథ్ నాయక్ సేవా కార్యక్రమం స్థానికంగా చర్చనీయాంశమైంది. మనిషికి మనిషి అండగా నిలిచినప్పుడే సమాజంలో మానవత్వం పరిఢవిల్లుతుందని ఈ సహాయ కార్యక్రమం మరోసారి చాటిచెప్పింది. బాధిత కుటుంబాల దుఃఖంలో భాగస్వాములై, వారికి ధైర్యం చెప్పిన నాయకులందరినీ స్థానికులు అభినందించారు.

పరీక్షలో చీటింగ్ కోసం..



ఒక వ్యక్తి పరీక్షలో చీటింగ్‌కు పాల్పడ్డాడు. శానిటరీ నాప్‌కిన్‌లో ఎలక్ట్రానిక్ పరికరాన్ని ఉంచాడు. దానిని లోదుస్తుల్లో దాచాడు. ఆ పరికరం నుంచి శబ్దాన్ని గమనించిన ఇన్విజిలేటర్ ఆ అభ్యర్థిని తనిఖీ చేయగా ఈ విషయం బయటపడింది.

పరీక్షలో చీటింగ్ కోసం.. శానిటరీ నాప్‌కిన్‌లో పరికరం ఉంచి లోదుస్తుల్లో దాచిన వ్యక్తి

లక్నో: ఒక వ్యక్తి పరీక్షలో చీటింగ్‌కు పాల్పడ్డాడు. శానిటరీ నాప్‌కిన్‌లో ఎలక్ట్రానిక్ పరికరాన్ని ఉంచాడు. దానిని లోదుస్తుల్లో దాచాడు. ఆ పరికరం నుంచి శబ్దాన్ని గమనించిన ఇన్విజిలేటర్ ఆ అభ్యర్థిని తనిఖీ చేయగా ఈ విషయం బయటపడింది. (ఝఱఅ బంవం ఖఅఋఖతీఎ ఋజూఎఱఅ టశీతీ జుఇఖఎ ఎష్ట్రమఫ్‌అఅస్త్ర) ఉత్తరప్రదేశ్‌లోని ఝాన్సీ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. శుక్రవారం ప్రిలిమినరీ ఎలిజిబిలిటీ టెస్ట్ (పీఈటీ) నిర్వహించారు. నవాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక కాలేజీలో మధ్యాహ్నం 3 గంటల నుంచి 5 గంటల వరకు జరిగిన రెండో షిఫ్ట్‌లో ఒక అభ్యర్థి పరీక్ష రాశాడు. కాగా, ఆ అభ్యర్థి నుంచి ఒక శబ్దం రావడాన్ని ఇన్విజిలేటర్ గమనించారు. అతడ్ని తనిఖీ చేయగా ఒక ఎలక్ట్రానిక్ పరికరం లభించింది. ఆ పరికరాన్ని ఒక శానిటరీ ప్యాడ్‌లో దాచి తన లోదుస్తులలో పెట్టుకున్నట్లు గ్రహించారు. ఆ అభ్యర్థిని ప్రయాగ్‌రాజ్‌కు చెందిన ఆకాష్ పటేల్‌గా గుర్తించారు. పరీక్షలో మోసానికి పాల్పడేందుకు ఆ పరికరాన్ని అతడు ఉపయోగించినట్లు అనుమానించారు. మరోవైపు ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు అక్కడకు చేరుకున్నారు. ఆ పరికరాన్ని, దానికి సంబంధించిన వాటిని స్వాధీనం చేసుకున్నారు. అభ్యర్థి ఆకాష్ పటేల్‌పై ఎగ్జామ్ మోసానికి సంబంధించిన సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ అధికారి తెలిపారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలే లక్ష్యం

- **కోతూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన రంగారెడ్డి జిల్లా డీఎంహెచ్ఓ.. రికార్డులు, మందుల నిల్వలు, సిబ్బంది హాజరు, పారిశుద్ధ్యంపై క్షేత్రస్థాయి పరిశీలన..**
- **వైద్య సేవల్లో నిర్లక్ష్యానికి తావివ్వొద్దని సిబ్బందికి సూచన**

మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన, రంగారెడ్డి జిల్లా: ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేద, మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణకు ప్రాధాన్యత ఇస్తున్నారు. ఇందులో భాగంగా రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డీఎంహెచ్ఓ) కోతూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పీహెచ్‌సీ) ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందస్తు సమాచారం లేకుండా ఆసుపత్రికి చేరుకున్న అధికారి అక్కడి వైద్య సేవల నిర్వహణ, సిబ్బంది పనితీరు, రోగులకు అందుతున్న వైద్య సదుపాయాలు, ఆసుపత్రి పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రభుత్వ వైద్య వ్యవస్థపై ప్రజలకు మరింత నమ్మకం కలిగేలా ప్రతి ఒక్కరూ బాధ్యతతో విధులు నిర్వర్తించాలని ఈ సందర్భంగా సిబ్బందికి సూచించారు. తనిఖీలో భాగంగా ఆసుపత్రిలోని వివిధ విభాగాలను సందర్శించిన డీఎంహెచ్ఓ వైద్య సేవలకు సంబంధించిన రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. రోజువారీగా ఆసుపత్రికి వస్తున్న రోగుల వివరాలు, వైద్య పరీక్షలు, చికిత్సల నమోదు, నిర్వహణ పద్ధతులపై ఆరా తీశారు. రికార్డుల నిర్వహణలో పారదర్శకత, క్రమబద్ధత పాటించాలని సూచించారు. ప్రతి రోగికి అందించిన వైద్య సేవలకు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా విధులు నిర్వహించాలని తెలిపారు.

మందుల నిల్వలపై ప్రత్యేక పరిశీలన

ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు అవసరమైన మందులు అందుబాటులో ఉండటం అత్యంత ముఖ్యమని భావించిన డీఎంహెచ్ఓ పీహెచ్‌సీలోని మందుల నిల్వలను పరిశీలించారు. వివిధ రకాల మందుల లభ్యత, నిల్వల నిర్వహణ, రోగులకు మందుల పంపిణీ విధానంపై వివరాలు తెలుసుకున్నారు. అత్యవసరంగా అవసరమయ్యే మందులు

అందుబాటులో ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. మందుల నిల్వలను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ, అవసరమైన మందుల వివరాలను సంబంధిత అధికారులకు తెలియజేయాలని తెలిపారు. వైద్యం కోసం ఆసుపత్రికి వచ్చే రోగులు మందుల కోసం ఇబ్బందులు పడకుండా తగిన చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.

సిబ్బంది హాజరు.. విధుల నిర్వహణపై ఆరా

ఆసుపత్రి వైద్య సేవల నాణ్యతలో వైద్యులు, సిబ్బంది పాత్ర కీలకమని పేర్కొంటూ సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. విధులకు నిర్ణీత సమయానికి హాజరవుతున్నారా? రోగులకు అవసరమైన సమయంలో వైద్య సేవలు అందుబాటులో ఉంటున్నాయా? అనే అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. విధి నిర్వహణలో సమయపాలన పాటిస్తూ, ఆసుపత్రికి వచ్చే ప్రతి ఒక్కరికీ మర్యాదపూర్వకంగా సేవలు అందించాలని సూచించారు. ప్రజలకు వైద్య సేవలు అందించే విషయంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, రోగులను అనవసరంగా తిప్పించకుండా వారి సమస్యలను సత్వరమే పరిష్కరించేలా చూడాలని తెలిపారు.

పారిశుద్ధ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలి

ఆసుపత్రి పరిసరాల్లో పరిశుభ్రత కూడా ప్రజారోగ్యంలో కీలక పాత్ర పోషిస్తుందని డీఎంహెచ్ఓ పేర్కొన్నారు. పీహెచ్‌సీ ఆవరణ, రోగులు వేచి ఉండే ప్రాంతాలు, వైద్య విభాగాలు తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పరిస్థితులను పరిశీలించారు. ఆసుపత్రి ప్రాంగణంలో ఎక్కడా చెత్తాచెదారం పేరుకుపోకుండా నిరంతరం శుభ్రపరచాలని, రోగులకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యం లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.

ప్రజలకు అందుబాటులో ఉండాలి.. నాణ్యమైన వైద్యం అందించాలి

ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ప్రజలకు అందుబాటులో ఉండే వైద్య సేవల కేంద్రాలని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రులపైనే ఆధారపడతారని గుర్తుచేశారు. పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడం ప్రతి వైద్య సిబ్బంది ప్రాథమిక బాధ్యతగా భావించాలని సూచించారు. రోగుల పట్ల మానవతా దృక్పథంతో వ్యవహరిస్తూ, వారి ఆరోగ్య సమస్యలను ఓపికగా తెలుసుకుని తగిన వైద్య సలహాలు, చికిత్స అందించాలని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ ఆరోగ్య పథకాలు, ప్రజారోగ్య కార్యక్రమాలు, వ్యాధుల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ముఖ్యంగా ప్రజలకు అవసరమైన వైద్య సేవలు సమయానికి అందేలా సమన్వయంతో పనిచేయాలని, ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని తెలిపారు. వైద్య సేవల విషయంలో ప్రజల నుంచి ఎలాంటి ఇబ్బందుల ఫిర్యాదులు రాకుండా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. ఈ ఆకస్మిక తనిఖీలో జిల్లా ప్రోగ్రామ్ అధికారి అక్రమ్, డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి పాల్గొన్నారు. ప్రభుత్వ వైద్య సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పనితీరును మెరుగుపరచడం, రోగులకు నాణ్యమైన వైద్యం అందేలా చూడటంలో భాగంగా ఈ తనిఖీ ప్రాధాన్యత సంతరించుకుంది. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి వైద్య సేవలను పరిశీలించడం ద్వారా ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో విశ్వాసం మరింత పెంపొందించేందుకు దోహదపడుతుందని వైద్య వర్గాలు పేర్కొంటున్నాయి.

పట్టభద్రుల ఓటరు నమోదుపై బీఆర్ఎస్ దృష్టి

- **అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలి**
- **ఉదయ్‌నగర్‌లో దరఖాస్తుల పంపిణీ.. నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలి: ఎంజీఆర్**

హైదరాబాద్: మహబూబ్‌నగర్–రంగారెడ్డి–హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేసేందుకు బీఆర్ఎస్ పార్టీ ప్రత్యేక కార్యాచరణ చేపట్టింది. ఇందులో భాగంగా ఖైరతాబాద్ నియోజకవర్గం బంజారాహిల్స్ డివిజన్ పరిధిలోని ఉదయ్‌నగర్‌లో అర్హులైన పట్టభద్రులకు ఓటరు నమోదు దరఖాస్తు ఫారాలను పంపిణీ చేశారు. డివిజన్ సీనియర్ నాయకుడు ముర్తుజా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌ఛార్జి మన్నె గోవర్ధన్‌రెడ్డి (ఎంజీఆర్) పాల్గొని దరఖాస్తులను అందజేశారు. ఈ సందర్భంగా ఎంజీఆర్ మాట్లాడుతూ.. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతి అర్హుడైన పట్టభద్రుడు తన ఓటు హక్కును వినియోగించుకోవాలంటే ముందుగా ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. నమోదు గడువు సమీపిస్తున్నందున ప్రతి డివిజన్‌లోనూ దరఖాస్తుల పంపిణీ, నమోదు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అర్హులైన పట్టభద్రులెవరూ అవకాశాన్ని కోల్పోకుండా వెంటనే దరఖాస్తులు సమర్పించాలని కోరారు. పట్టభద్రుల సమస్యలు, ఆకాంక్షలను శాసనమండలిలో బలంగా వినిపించేందుకు ప్రతి ఓటు కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ నాయుడు, జట్టి విజయ్, రాధమ్మ, తహెర్, పాతర్ల నరసింహ ముదిరాజ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై సమరం.. డ్రైనేజీ సమస్యకు తక్షణ పరిష్కారం

- **ఎంజీఆర్ చొరవతో స్పందించిన జీహెచ్‌ఎంసీ అధికారులు**
- **ఉదయ్‌నగర్‌లో పొంగిపొర్లుతున్న మురుగునీటి సమస్యకు మోక్షం**

హైదరాబాద్: ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఖైరతాబాద్ నియోజకవర్గంలో చేపట్టిన 'సమస్యలపై సమరం' కార్యక్రమంలో భాగంగా బంజారాహిల్స్ డివిజన్ ఉదయ్‌నగర్ ఏడో వీధిలో నెలకొన్న డ్రైనేజీ సమస్యకు పరిష్కారం లభించింది. గత కొన్ని రోజులుగా మురుగునీరు రోడ్డుపై పొంగిపొర్లుతుండటంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ముర్తుజా ఖైరతాబాద్ నియోజకవర్గ పార్టీ ఇన్‌ఛార్జి మన్నె గోవర్ధన్‌రెడ్డి (ఎంజీఆర్) దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎంజీఆర్ ఉదయ్‌నగర్‌కు చేరుకుని సమస్యను పరిశీలించారు. స్థానికులతో మాట్లాడి ఇబ్బందులను తెలుసుకున్నారు. అనంతరం జీహెచ్‌ఎంసీ రోడ్ నంబర్ 7 మేనేజర్ శివతో ఫోన్‌లో మాట్లాడి డ్రైనేజీ సమస్యను తక్షణమే పరిష్కరించాలని కోరారు. దీంతో స్పందించిన అధికారులు వెంటనే చర్యలు చేపట్టి మురుగునీటి సమస్యను పరిష్కరించారు. సమస్య పరిష్కారం కావడంతో స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తూ ఎంజీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యే వరకు కృషి చేయడమే 'సమస్యలపై సమరం' కార్యక్రమం లక్ష్యమని పార్టీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ నాయుడు, జెట్టి విజయ్, రాధమ్మ, పాతర్ల నరసింహ ముదిరాజ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ విద్యార్థులకు మరో అవకాశం

- **పీజేటీఏయూలో మిగిలిన బీఎస్సీ అగ్రికల్చర్ సీట్ల భర్తీకి ప్రత్యేక కౌన్సెలింగ్.. నవంబర్ 2 నుంచి 5 వరకు నాలుగు రోజులపాటు ప్రవేశాల ప్రక్రియ..**
- **ఎన్‌సీసీ, స్పోర్ట్స్, మాప్‌అప్, ఎన్ఆర్ఐ, అగ్రిసెట్ అభ్యర్థులకు అవకాశం.. వివరాలు వెల్లడించిన రిజిస్ట్రార్ డాక్టర్ జి.ఈ.సీహెచ్. విద్యాసాగర్**

మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన, రంగారెడ్డి జిల్లా: వ్యవసాయ రంగంలో ఉన్నత విద్యను అభ్యసించాలనే లక్ష్యంతో ఎదురుచూస్తున్న విద్యార్థులకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం మరో అవకాశాన్ని కల్పిస్తోంది. విశ్వవిద్యాలయం పరిధిలోని వివిధ వ్యవసాయ కళాశాలల్లో బీఎస్సీ (ఆనర్స్) అగ్రికల్చర్ కోర్సుల్లో వివిధ కేటగిరీల కింద మిగిలిపోయిన సీట్లను భర్తీ చేసేందుకు ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ జి.ఈ.సీహెచ్. విద్యాసాగర్ వెల్లడించారు. నవంబర్ 2వ తేదీ నుంచి 5వ తేదీ వరకు విడతలవారీగా ఈ ప్రవేశాల ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. ఆయా కేటగిరీలకు చెందిన అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ మేరకు అక్టోబర్ 31, 2026న విడుదల చేసిన పత్రికా ప్రకటనలో కౌన్సెలింగ్ తేదీలు, కేటగిరీల వివరాలను వెల్లడించారు. వ్యవసాయ విద్యలో ప్రవేశం పొందాలనే ఆసక్తి ఉన్న విద్యార్థులకు అందుబాటులో ఉన్న మిగులు సీట్లను నిబంధనల ప్రకారం భర్తీ చేయడానికి విశ్వవిద్యాలయం ఈ ప్రక్రియను చేపడుతున్నట్లు వివరించారు. ఇప్పటికే ప్రవేశాల ప్రక్రియలో పాల్గొన్న అభ్యర్థులతో పాటు నిర్దిష్ట అర్హతలు కలిగిన వివిధ కేటగిరీల విద్యార్థులకు ఈ కౌన్సెలింగ్ ద్వారా అవకాశం కల్పించనున్నారు.

నవంబర్ 2న ఎన్‌సీసీ, స్పోర్ట్స్ కోటా కౌన్సెలింగ్

కౌన్సెలింగ్ ప్రక్రియలో మొదటి రోజైన నవంబర్ 2వ తేదీ సోమవారం ఎన్‌సీసీ (NCC), క్రీడా (Sports) కోటా కింద మిగిలిపోయిన సీట్ల భర్తీకి కౌన్సెలింగ్ నిర్వహించనున్నారు. ఎన్‌సీసీ, క్రీడా విభాగాల్లో నిర్దేశిత అర్హతలు కలిగిన అభ్యర్థులు ఈ ప్రక్రియలో పాల్గొనవచ్చు. ఆయా కోటాలకు సంబంధించిన ధ్రువపత్రాలు, అర్హత వివరాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని సూచించారు. వ్యవసాయ విద్యలో ప్రవేశం పొందేందుకు ఆసక్తి కలిగిన అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని విశ్వవిద్యాలయ వర్గాలు తెలిపాయి.

నవంబర్ 3న తుది మాప్‌అప్ రౌండ్

నవంబర్ 3వ తేదీ మంగళవారం తుది మాప్‌అప్ రౌండ్ కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు రిజిస్ట్రార్ డాక్టర్ జి.ఈ.సీహెచ్. విద్యాసాగర్ వెల్లడించారు. వివిధ విడతల ప్రవేశాల అనంతరం ఇంకా భర్తీ కాని సీట్లను నిబంధనల ప్రకారం అర్హులైన అభ్యర్థులతో భర్తీ చేసేందుకు ఈ తుది మాప్‌అప్ రౌండ్ నిర్వహించనున్నారు. ఇప్పటికే ప్రవేశ ప్రక్రియలో పాల్గొన్నప్పటికీ సీటు పొందలేకపోయిన అర్హులైన అభ్యర్థులకు అందుబాటులో ఉన్న అవకాశాలను పరిశీలించుకునేందుకు ఇది మరో వేదికగా నిలవనుంది. అభ్యర్థులు కౌన్సెలింగ్‌కు సంబంధించిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పరిశీలించాలని సూచించారు.

నవంబర్ 4న ఎన్ఆర్ఐ, ప్రాయోజిత కోటా సీట్లు

నవంబర్ 4వ తేదీ బుధవారం ఎన్ఆర్ఐ (NRI), ఎన్ఆర్ఐ ప్రాయోజిత (NRI Sponsored) కోటా కింద మిగిలిన సీట్ల భర్తీకి ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహించనున్నారు. ఈ కేటగిరీల్లో ప్రవేశం పొందేందుకు అర్హత కలిగిన అభ్యర్థులు విశ్వవిద్యాలయం నిర్దేశించిన నిబంధనలు, మార్గదర్శకాల ప్రకారం కౌన్సెలింగ్‌కు హాజరుకావాల్సి ఉంటుంది. అవసరమైన ధ్రువపత్రాలు, అర్హతలకు సంబంధించిన వివరాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని రిజిస్ట్రార్ సూచించారు.

నవంబర్ 5న అగ్రిసెట్, అగ్రి ఇంజనీరింగ్ సెట్ అభ్యర్థులకు అవకాశం

నవంబర్ 5వ తేదీ గురువారం అగ్రిసెట్ (AGRiSET), అగ్రి ఇంజనీరింగ్ సెట్ (Agri Engineering SET) అభ్యర్థులకు కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పరీక్షల ద్వారా అర్హత సాధించిన అభ్యర్థులకు బీఎస్సీ (ఆనర్స్) అగ్రికల్చర్ కోర్సుల్లో మిగిలిన సీట్ల భర్తీకి అవకాశం కల్పించనున్నారు. వ్యవసాయ విద్యతో పాటు సంబంధిత ప్రవేశ పరీక్షల ద్వారా ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే అభ్యర్థులు ఈ కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను గమనించాలని సూచించారు.

విద్యార్థులు వెబ్‌సైట్‌ను పరిశీలించాలి

కౌన్సెలింగ్‌కు సంబంధించిన పూర్తి వివరాలు, ప్రవేశ నిబంధనలు, అర్హతలు, అవసరమైన ధ్రువపత్రాలు, ఇతర మార్గదర్శకాలను ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు రిజిస్ట్రార్ డాక్టర్ జి.ఈ.సీహెచ్. విద్యాసాగర్ తెలిపారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు వెబ్‌సైట్‌ను పరిశీలిస్తూ తాజా సమాచారాన్ని తెలుసుకోవాలని సూచించారు. కౌన్సెలింగ్‌కు హాజరయ్యే అభ్యర్థులు తమ కేటగిరీకి సంబంధించిన అర్హతలను నిర్ధారించుకుని, అవసరమైన అన్ని ధ్రువపత్రాలతో సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. వ్యవసాయ విద్యకు పెరుగుతున్న ప్రాధాన్యత నేపథ్యంలో ప్రతిభావంతులైన విద్యార్థులకు అందుబాటులో ఉన్న సీట్లను భర్తీ చేయడం ద్వారా ఉన్నత విద్యా అవకాశాలను విస్తరించేందుకు విశ్వవిద్యాలయం చర్యలు చేపడుతోంది. వ్యవసాయ రంగంలో భవిష్యత్తును నిర్మించుకోవాలని ఆశిస్తున్న విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

కౌన్సెలింగ్ తేదీల వివరాలు:

- నవంబర్ 2, సోమవారం– ఎన్‌సీసీ, స్పోర్ట్స్ కోటా.
- నవంబర్ 3, మంగళవారం– తుది మాప్‌అప్ రౌండ్.
- నవంబర్ 4, బుధవారం– ఎన్ఆర్ఐ, ఎన్ఆర్ఐ ప్రాయోజిత కోటా.
- నవంబర్ 5, గురువారం– అగ్రిసెట్, అగ్రి ఇంజనీరింగ్ సెట్ అభ్యర్థులు.

అధికారిక వెబ్‌సైట్: www.pjtau.edu.in

వ్యవసాయ విద్యలో ప్రవేశం కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థులు నిర్ణీత తేదీలను గుర్తుంచుకుని, విశ్వవిద్యాలయం ప్రకటించిన నిబంధనల ప్రకారం కౌన్సెలింగ్ ప్రక్రియలో పాల్గొనాలని రిజిస్ట్రార్ డాక్టర్ జి.ఈ.సీహెచ్. విద్యాసాగర్ కోరారు.

నాడు మాట నేడు అమలు

- **స్థానిక కౌన్సిలర్ ముద్దం రాజేశ్వరిబి తిరుపతి గౌడ్**

చొప్పదండి. మన నేషనల్ లిస్ట్ వాయిస్. అక్టోబర్ 31: చొప్పదండి మున్సిపాలిటీ పన్నెండో వ వార్డులోని గణేష్ నగర్ వీధిలో పొన్నం రాములు ఇంటి దగ్గర ఎన్నికల్లో భాగంగా వార్డు ప్రజల నీటి సమస్యకు ఇచ్చిన హామీ మేరకు పదిహేనోవ వ సంఘం ఆర్థిక నిధుల నుండి మంచినీటి కోసం బోర్ వేయించిన పన్నెండో వ వార్డు కౌన్సిలర్ ముద్దం రాజేశ్వరి తిరుపతి గౌడ్ ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన చొప్పదండి నియోజకవర్గ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పద్నాలుగు వార్డులలో ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే తక్షణమే స్పందించి సమస్య పరిష్కరిస్తానని చెప్పారు. తమ పరిధిలో ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తానని పన్నెండో వ వార్డు ప్రజల తరఫున ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు

జనగాం జిల్లా అక్టోబర్31 భవిష్యత్ ప్రజాపాలన: మండల కేంద్రం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి పూలమాలవేసి వేడుకలు ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగు శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రేషన్ కార్డుల పంపిణీ

చొప్పదండి. మన నేషనల్ లిస్టు వాయిస్. అక్టోబర్ 31: చొప్పదండి మండలం రుక్మాపూర్ గ్రామంలో శనివారం రోజున సర్పంచ్ శ్రీమతి కర్రె ప్రేమలత శ్రీనివాస్ అధ్యక్షతన స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్లు శ్రీ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మనోహర్ మున్సిపల్ ఛైర్మెన్ తహసీల్దార్ పి. నవీన్ కుమార్ గిర్దావార్ త్రిపాల్ సింగ్ కౌన్సిలర్లు గంగయ్య ముద్దం తిరుపతి కో ఆప్షన్ మెంబర్ మల్లేశం మాజీ సర్పంచులు డైరెక్టర్ గాండ్ల రాజయ్య మాజీ డైరెక్టర్ నరేష్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చందు ఉపసర్పంచ్ శ్రీనివాస్ వార్డు సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.

Edited,Printed,Published and Owend by CHITLA DIVYA ,Printed at POTHUGANTI RACHANA , G2, TSRINIVAS, ROAD NO : 4 , RANGAREDDY , Hyderabad- 500035 . Published at H.NO : 177/P , PLOT NO : 402 ANJAMMA RESIDENCY , MANIKONDA , Hyderabad - 500089, Telangana. Editor : CHITLA VIJAYKUMAR REDDY , RNI : TGTEL/26/A0153 e-mail : bhavishyatprajapalana@gmail.com , Cell : 81061 86888

దేశ చరిత్రలో చెరగని ముద్ర వేసిన ఇందిరాగాంధీ

- **నెక్లెస్ రోడ్‌లో మాజీ ఎమ్మెల్యే కోదండరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా 42వ వర్ధంతి నివాళులు..**
- **బీసీ కమిషన్ చైర్మన్ జి. నిరంజన్‌తో పాటు పలువురు ప్రముఖుల హాజరు**

మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన, రంగారెడ్డి జిల్లా: భారత రాజకీయ చరిత్రలో తనదైన ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుని, దేశ నాయకత్వంలో చెరగని ముద్ర వేసిన మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీకి హైదరాబాద్‌లో ఘనంగా నివాళులు అర్పించారు. ఇందిరాగాంధీ 42వ వర్ధంతిని పురస్కరించుకుని నెక్లెస్ రోడ్‌లో మాజీ ఎమ్మెల్యే కోదండరెడ్డి ఆధ్వర్యంలో స్మరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీసీ కమిషన్ చైర్మన్ జి. నిరంజన్‌తో పాటు పలువురు ప్రముఖులు, నాయకులు హాజరై ఇందిరాగాంధీకి ఘనంగా నివాళులర్పించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి దేశానికి ఆమె అందించిన సేవలను, ప్రజా జీవితంపై చూపిన ప్రభావాన్ని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ రాజకీయ ప్రస్థానం, దేశ అభివృద్ధికి ఆమె చేసిన కృషి, అంతర్జాతీయ వేదికపై భారతదేశ గౌరవాన్ని నిలబెట్టేందుకు తీసుకున్న నిర్ణయాలను నాయకులు గుర్తుచేసుకున్నారు. భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టి, అనేక సవాళ్ల మధ్య దేశ పాలనను ముందుకు నడిపించిన నాయకురాలిగా ఆమె చరిత్రలో నిలిచిపోయారని పేర్కొన్నారు. రాజకీయాల్లో మహిళల నాయకత్వానికి ఒక కొత్త గుర్తింపును తీసుకొచ్చిన ఆమె ధైర్యం, ఆత్మవిశ్వాసం, నిర్ణయాత్మక నాయకత్వం నేటి తరానికి కూడా స్ఫూర్తిదాయకమని అభిప్రాయపడ్డారు.

దేశ సేవలో ప్రత్యేక అధ్యాయం

ఇందిరాగాంధీ పాలనా కాలంలో దేశం అనేక రాజకీయ, ఆర్థిక, సామాజిక పరిణామాలను ఎదుర్కొందని, ఆ సమయంలో ఆమె తీసుకున్న నిర్ణయాలు భారత రాజకీయాలపై దీర్ఘకాలిక ప్రభావాన్ని చూపాయని నాయకులు గుర్తుచేసుకున్నారు. దేశ సమగ్రత, ఐక్యత,

స్వావలంబన, అభివృద్ధి వంటి అంశాలకు ఆమె ప్రాధాన్యత ఇచ్చారని పేర్కొన్నారు. అంతర్జాతీయ రాజకీయాల్లోనూ భారతదేశానికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావడంలో ఆమె నాయకత్వం కీలకంగా నిలిచిందని స్మరించుకున్నారు. ప్రజా జీవితంలో నాయకుల పాత్ర కేవలం పదవులకే పరిమితం కాదని, వారు తీసుకునే నిర్ణయాలు, ప్రజల కోసం చేసే సేవలు, దేశ భవిష్యత్తుపై చూపే ప్రభావమే వారి చరిత్రను నిర్ణయిస్తాయని ఈ సందర్భంగా పలువురు అభిప్రాయపడ్డారు. ఇందిరాగాంధీ రాజకీయ జీవితం కూడా అలాంటి ఎన్నో అనుభవాలు, కీలక నిర్ణయాలు, చారిత్రక సంఘటనలతో కూడినదని పేర్కొన్నారు.

నెక్లెస్ రోడ్‌లో స్మరణ కార్యక్రమం

మాజీ ఎమ్మెల్యే కోదండరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బీసీ కమిషన్ చైర్మన్ జి. నిరంజన్ పాల్గొని ఇందిరాగాంధీకి నివాళులు అర్పించారు. నాయకులు, ప్రముఖులు కలిసి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి గౌరవం తెలియజేశారు. దేశ రాజకీయాల్లో ఆమె పోషించిన పాత్రను, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఆమె నాయకత్వానికి ఉన్న ప్రాధాన్యతను స్మరించుకున్నారు. కార్యక్రమం ద్వారా ఆమె సేవలను మరోసారి గుర్తుచేసుకుంటూ, దేశం కోసం పనిచేసిన నాయకుల త్యాగాలు, సేవలను భావితరాలకు తెలియజేయాల్సిన అవసరాన్ని చాటిచెప్పారు. నాయకత్వం అంటే కేవలం అధికారాన్ని నిర్వహించడం మాత్రమే కాదని, క్లిష్ట పరిస్థితుల్లో బాధ్యతతో నిర్ణయాలు తీసుకోవడం, దేశ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ముందుకు సాగడం కూడా అని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలు, దేశ అవసరాల మధ్య సమతుల్యత సాధించేందుకు కృషి చేసిన నాయకుల జీవితాలను అధ్యయనం చేయడం నేటి తరానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు.

నాయకుల సేవలే చరిత్రకు చిరునామా

ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన ఈ నివాళి కార్యక్రమం ఆమె రాజకీయ జీవితాన్ని, దేశానికి చేసిన సేవలను స్మరించుకునే సందర్భంగా నిలిచింది. చరిత్రలో నిలిచిపోయే నాయకత్వం ఎప్పుడూ ప్రజల మదిలో మిగిలిపోతుందని, దేశ అభివృద్ధికి చేసిన కృషి తరతరాల పాటు గుర్తుండిపోతుందని నాయకులు పేర్కొన్నారు. ఆమె జీవితంలోని విజయాలు, సవాళ్లు, నిర్ణయాలు భారత రాజకీయ చరిత్రలో అధ్యయనం చేయదగిన అంశాలని గుర్తుచేశారు. "నాయకులు కాలగమనంలో కనుమరుగైనా.. ప్రజల కోసం చేసిన సేవలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయి. దేశం కోసం అంకితభావంతో పనిచేసిన వారి ఆలోచనలు, కార్యాచరణ భవితరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయి" అనే సందేశంతో ఇందిరాగాంధీకి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కోదండరెడ్డి, బీసీ కమిషన్ చైర్మన్ జి. నిరంజన్‌తో పాటు పలువురు ప్రముఖులు, నాయకులు పాల్గొన్నారు.

ఇందిరాగాంధీకి ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ఘన నివాళి

- **శక్తిస్థల్‌లో పుష్పాంజలి ఘటించిన కాంగ్రెస్ నాయకులు**

న్యూఢిల్లీ: భారతరత్న, మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా ఢిల్లీలోని శక్తిస్థల్‌లో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ దేశానికి అందించిన సేవలు, దేశ సమగ్రత, సమైక్యత కోసం చేసిన కృషిని స్మరించు కున్నారు. దేశాభివృద్ధిలో ఆమె పోషించిన పాత్ర చిరస్మరణీయమని కొనియాడారు. ఆమె ఆశయాలు, ప్రజాసేవా స్ఫూర్తిని కొనసాగించాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు.

ప్రేమ పేరుతో, పెళ్లి చేసుకొని, ఆపై గర్భం చేసి ముఖం చాటేసిన యువకుడు

- **దిక్కుతోచని స్థితిలో చావే శరణ్యం అంటున్న బాధిత బాలిక...**

జనగామ జిల్లా అక్టోబర్31 భవిష్యత్ ప్రజాపాలన: పాలకుర్తి మండలంలోని ఓ గ్రామంలో అదే గ్రామానికి చెందిన, రెడ్డి సామాజిక వర్గానికి చెందిన యువకుడు ప్రేమకు కుల మతాలతో పని లేదంటూ ప్రేమ పేరుతో ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన, బాలికను పెళ్లి చేసుకొని హైదరాబాద్ తీసుకెళ్లి కాపురం చేసి, ఐదు నెలల గర్భంతో ఉన్న బాలికను, దసరా పండుగ పేరుతో గ్రామానికి తీసుకొచ్చి వదిలి, వెళ్లి ముఖం చాటేసాడు. సదరు బాలిక ఫోన్ చేసినప్పటికీ ఫోన్ బ్లాక్ లిస్టులో పెట్టి ఫోన్ స్విచాఫ్, చేయడంతో మోసపోయానని గ్రహించి, అబ్బాయి తల్లి-దండ్రులను సంప్రదించగా, అబ్బాయిని పిలిపించి మాట్లాడదామంటూ కాలయాపన... తల్లిదండ్రుల చెప్పుడు మాటలతోనే తన భర్త తనను వదిలి వెళ్ళాడు అంటూ, బోరున విలపిస్తున్న సదరు బాలిక.. దిక్కుతోచని స్థితిలో నరమాతమవుతున్న బాలిక...! సీన్ లోకి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఎడవెల్లి సోమ చందర్ & మండల నాయకత్వం... అమ్మాయికి న్యాయం జరిగేనా...? మహిళా సంఘాలు ప్రజలు సహకరించి న్యాయం చేయాలని కోరినట్లు సమాచారం.

ఇందిరా గాంధీ చూపిన ధైర్యం దేశభక్తి నేటి తరానికి ఆదర్శం

సింగిల్ విండో చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి

చొప్పదండి.మన నేషనలిస్ట్ వాయిస్ అక్టోబర్.31: భారతదేశ కీర్తి పతాకాన్ని ప్రపంచవ్యాప్తంగా ఎగురవేసిన అపర పరాక్రమశాలి,దేశ తొలి మహిళా ప్రధానమంత్రి ఉక్కు మహిళ స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ 42 వ వర్ధంతి సందర్భంగా చొప్పదండి మండలం రుక్మాపూర్ గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద మండల కాంగ్రెస్ అధ్యక్షులు, సింగిల్ విండో చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరా గాంధీ కేవలం ఒక నాయకురాలు మాత్రమే కాదు, భారతదేశ రూపురేఖలను మార్చిన ధీశాలి.దేశ సమగ్రత సార్వభౌమాధికారం కోసం తన ప్రాణాలనే త్యాగం చేసిన అమరజీవి. బ్యాంకుల జాతీయీకరణ, హరిత విప్లవం బంగ్లాదేశ్ విముక్తి పోరాటం వంటి చారిత్రాత్మక నిర్ణయాలు ఆమె పరిపాలనా దక్షతకు నిదర్శనం. గరీబీ హటావో నినాదంతో పేదరిక నిర్మూలనకు ఆమె చేసిన కృషి దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడింది.ఆమె చూపిన ధైర్యం దేశభక్తి నేటి తరానికి ఆదర్శం అని కొనియాడారు. అనంతరం అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కర్ర ప్రేమలత శ్రీనివాస్, ఉప సర్పంచ్ కోటగిరి తిరుపతి ఆర్తికొండ సింగిల్ విండో డైరెక్టర్ ఎన్నం మనోహర్ చొప్పదండి మున్సిపల్ వైస్ చైర్మన్ వడ్లూరి సరిత శ్రీనివాస్ వైస్ చైర్ పర్సన్ వారు తీసుకునే పెరుమండ్ల మానస గంగయ్య గౌడ్ చొప్పదండి సింగిల్ విండో వైస్ చైర్మన్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నిజనపురం చందు కౌన్సిలర్స్ ముద్దం రాజేశ్వరి తిరుపతి గౌడ్ వార్డ్ సభ్యులు,నాయకులు నెరువట్ల మల్లేశం మహేశుని మల్లేశం దొంగరి రమేష్ పత్తిపాక నరేష్ నెరువట్ల మోహన్ కుమ్మరి అంజయ్య, నర్సింగోజు శ్రీనివాస్ సోమిడి శ్రీనివాస్ నల్లాల అఖిల్,గ్రామ ప్రజలు నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

రేపు నిజామాబాద్‌లో విద్యా ప్రదాత పురస్కార మహోత్సవం

నిజామాబాద్ జిల్లా : నిజామాబాద్ జిల్లా కేంద్రంలో రేపు విద్యా ప్రదాత పురస్కార మహోత్సవం నిర్వహించనున్నట్లు జిల్లా ట్రస్మా అధ్యక్షుడు కొడాలి కిషోర్ తెలిపారు. విద్యాసంస్థల నిర్వహణలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న కరస్పాండెంట్లను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించనున్నట్లు పేర్కొన్నారు. విద్యారంగ అభివృద్ధికి విశిష్ట సేవలందిస్తున్న కరస్పాండెంట్లను గుర్తించి గౌరవించేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ట్రస్మా సభ్యులంతా పెద్ద సంఖ్యలో హాజరై మహోత్సవాన్ని విజయవంతం చేయాలని కొడాలి కిషోర్ కోరారు.

విద్యార్థులతో కలిసి పోలీసుల క్యాండిల్ ర్యాలీ

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాల సందర్భంగా బోధన్ పట్టణంలో శనివారం క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు.కొత్త బస్టాండ్ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు పోలీసు అధికారులు, సిబ్బంది, విద్యావికాస్ కళాశాల విద్యార్థులు ర్యాలీగా సాగారు. విధి నిర్వహణలో ప్రజల రక్షణ కోసం ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల సేవలను స్మరించుకుంటూ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ శ్రీనివాస్,బోధన్ ఎస్‌హెచ్ఓ వెంకటనారాయణ, బోధన్ రూరల్ సీఐ విజయ్‌బాబు, రుద్రూర్ సీఐ కృష్ణ,డివిజన్ఎస్సైలు రాజశేఖర్,గంగాధర్, శ్రీనివాస్, వంశీ, రామ్, హబీబ్, రాజుతో పాటు పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మొకిలా పోలీస్ స్టేషన్‌లో డీసీపీ యోగేష్ గౌతమ్ ఆకస్మిక తనిఖీ

- **పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి.. పోలీస్ సిబ్బందికి దిశానిర్దేశం**

భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి : అక్టోబర్ 31 : చేవెళ్ల నియోజకవర్గం : చేవెళ్ల జోన్ పరిధిలోని మొకిలా పోలీస్ స్టేషన్‌ను చేవెళ్ల డీసీపీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ శనివారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ ఆవరణ, పరిసరాలను పరిశీలించిన అనంతరం స్టేషన్‌లోని రికార్డులు, కేసుల ఫైళ్లను క్షుణ్ణంగా సమీక్షించారు. ఎఫ్ఐఆర్ రిజిస్టర్లు, నేర చరిత్ర, రౌడీషీట్లు, కోర్టు పెండింగ్ కేసులు, పిటిషన్లు, స్టేషన్ డైరీ తదితర రికార్డులను పరిశీలించి కేసుల దర్యాప్తు పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసుల పరిష్కారంలో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని, బాధితులకు త్వరితగతిన న్యాయం అందించాలని సూచించారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలు, సైబర్ నేరాలు, డ్రంక్ అండ్ డ్రైవ్, గంజాయి, అక్రమ మద్యం వ్యవహారాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్సైలు, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు, సిబ్బందితో మాట్లాడి వారి విధులు, బీట్ వ్యవస్థ, రాత్రి గస్తీ, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదుల స్వీకరణపై వివరాలు తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుడితో మర్యాదగా వ్యవహరించాలని, ప్రజలకు పోలీసులపై నమ్మకం కలిగించేలా ఫ్రెండ్లీ పోలీసింగ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. మొకిలా పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణతో పాటు గంజాయి, డ్రగ్స్ నిర్మూలనకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్‌ను బలోపేతం చేసి ప్రజలతో మమేకమై విధులు నిర్వహించాలని పోలీస్ సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ఈ తనిఖీలో సీఐ, ఎస్సైలు, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

రామన్నపేట, అక్టోబర్ 31: యువత మాదకద్రవ్యాల (డ్రగ్స్) కు దూరంగా ఉండాలని రామన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధానాచార్యులు సి.జగదీశ్ అన్నారు. శనివారం మాదకద్రవ్యాల జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. మాదకద్రవ్యాల వినియోగం వల్ల యువత ఆరోగ్యం పూర్తిగా దెబ్బతినడమే కాకుండా, భవిష్యత్,కుటుంబాలు రోడ్డున పడతాయన్నారు. విద్యార్థులందరూ మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటామని, సమాజంలో దీనిపై అవగాహన కల్పిస్తామని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణ నుండి గ్రామ పంచాయతీ కార్యాలయం వరకు సాగిన ఈ మినీ మారథాన్‌లో ఎన్.ఎస్.ఎస్ (బీసా) విద్యార్థులు, అధ్యాపకులు, పోలీస్ సిబ్బంది, స్థానికులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు అశోక్ కుమార్, అశోక్ రెడ్డి, కళాశాల అధ్యాపక సిబ్బంది ప్రసూన దేవి, పున్నారావు, మాధే వెంకటరెడ్డి, మండది వెంకట్ రెడ్డి, నిర్మల, కవిత, నర్సింహా రావు, రాజేశ్వర్, శ్రీకాంత్, నరేష్, కరుణ, మారాజీ, నాగమణి, పరుశురాములు, శ్రవణ్, నర్సయ్య, వెంకటయ్య పాల్గొన్నారు.

సర్దార్జీ గల్లీలో పోలీసుల తనిఖీలు

పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ఏసీపీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో బోధన్ పట్టణంలోని సర్దార్జీ గల్లీలో శనివారం కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపట్టి 20 ద్విచక్ర వాహనాలను సీజ్ చేశారు. కార్యక్రమంలో రూరల్ సీఐ విజయ్ బాబు, రుద్రూర్ సీఐ కృష్ణ, ఎస్సైలు రాజశేఖర్, గంగాధర్, రామ్, శ్రీనివాస్, హబీబ్, రాజుతో పాటు 80మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ముఖంపై మొటిమలు ఇబ్బంది పెడుతున్నాయా.. అయితే సింపుల్ టిప్స్ ట్రై చేయండి..!

యుక్త వయస్సులో ఉన్న చాలామంది ఎదుర్కొనే సాధారణ సమస్య మొటిమలు. ముఖంపై మొటిమలు వస్తే నలుగురిలోకి వెళ్లేందుకు ఇబ్బందిగా ఉంటుంది. ముఖ్యంగా అమ్మాయిలు బాధ వర్ణనాతీతం. ముఖం చూపించేలేక స్కార్ఫ్‌తో కప్పేసుకుంటారు. మొటిమలను తొందరగా తగ్గిపోయేందుకు రకరకాల క్రీమ్‌లను వాడుతుంటారు. అయినా సమస్య తగ్గక ఆవేదన చెందుతుంటారు. కానీ చిన్నచిన్న జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా మొటిమల సమస్య నుంచి సులువుగా బయటపడవచ్చని బ్యూటీ ఎక్స్‌పర్ట్స్ చెబుతున్నారు.

రూ. 26 కోట్ల సైబర్ ఫ్రాడ్ కేసు.. హైదరాబాద్‌లో ఈడీ సోదాలు

హైదరాబాద్ : హైదరాబాద్‌లో మూడు ప్రాంతాల్లో ఈడీ సోదాలు అల్లంరాజు సత్యనారాయణమూర్తి ఆస్తులే లక్ష్యంగా దాడులు భారీగా నగదు, రూ. 5 కోట్ల విలువైన స్థిరాస్తులు గుర్తింపు అధిక లాభాల ఆశ చూపి వెబ్‌సైట్ ద్వారా మోసం చేసినట్లు ఆరోపణలుసైబర్ మోసానికి సంబంధించిన భారీ మనీలాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) హైదరాబాద్‌లో సోదాలు నిర్వహించింది. అల్లంరాజు సత్యనారాయణమూర్తికి చెందిన మూడు ప్రాంగణాల్లో ఈ తనిఖీలు చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు. కేరళలోని ఎర్నాకుళం సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఎఫ్.ఐ.ఆర్ ఆధారంగా ఈడీ ఈ చర్యలు చేపట్టింది.కేసు వివరాల ప్రకారం.. నిమేష్ అనే వ్యక్తిని ఫోన్ కాల్స్, టెలిగ్రామ్ సందేశాల ద్వారా కొందరు గుర్తుతెలియని వ్యక్తులు సంప్రదించి, అధిక లాభాల పేరుతో ప్రలోభపెట్టారు. ఝుజూఝుశ్రీఅఞ.ఎశీఎ అనే వెబ్‌సైట్‌లో పెట్టుబడులు పెడితే భారీ రాబడి లభిస్తుందని నమ్మించారు. వారి మాటలను విశ్వసించిన బాధితుడు, 2023 మే నుండి 2024 మే మధ్య కాలంలో సుమారు రూ. 26.02 కోట్లను నిందితులు సూచించిన వివిధ బ్యాంకు ఖాతాలకు బదిలీ చేశాడు. అయితే, పెట్టిన పెట్టుబడి గానీ, లాభాలు గానీ తిరిగి రాకపోవడంతో తాను మోసపోయానని గ్రహించిన బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు.ఈ కేసును మనీలాండరింగ్ కోణంలో విచారించిన ఈడీ, బాధితుల నుండి అక్రమంగా సేకరించిన నిధులను నిందితులు బినామీ ఖాతాలు, వివిధ కంపెనీలకు మళ్లించినట్లు గుర్తించింది. బీటీఆర్ ఇండస్ట్రీస్, వెలుగు ట్రేడింగ్ కంపెనీ, ఆశ్రిత మెగా సొల్యూషన్స్, ఆశ్రిత ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ వంటి సంస్థల పేర్లతో లావాదేవీలు నిర్వహించినట్లు దర్యాప్తులో తేలింది. ఈ అక్రమ నిధులతో హైదరాబాద్‌లో ఒక విల్లా ప్రాజెక్టును కూడా ప్రారంభించినట్లు ఈడీ విచారణలో వెల్లడైంది.తాజాగా నిర్వహించిన సోదాల్లో అధికారులు కీలక పత్రాలను, డిజిటల్ ఆధారాలను స్వాధీనం చేసుకున్నారు.ఈ కేసును మనీలాండరింగ్ కోణంలో విచారించిన ఈడీ, బాధితుల నుండి అక్రమంగా సేకరించిన నిధులను నిందితులు బినామీ ఖాతాలు, వివిధ కంపెనీలకు మళ్లించినట్లు గుర్తించింది. బీటీఆర్ ఇండస్ట్రీస్, వెలుగు ట్రేడింగ్ కంపెనీ, ఆశ్రిత మెగా సొల్యూషన్స్, ఆశ్రిత ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ వంటి సంస్థల పేర్లతో లావాదేవీలు నిర్వహించినట్లు దర్యాప్తులో తేలింది. ఈ అక్రమ నిధులతో హైదరాబాద్‌లో రూ. 6.40 లక్షల నగదును సీజ్ చేయడంతో పాటు, 11 బ్యాంకు ఖాతాల్లో ఉన్న రూ. 14 లక్షల నగదును స్తంభింపజేశారు. వీటితో పాటు దాదాపు రూ. 5 కోట్ల విలువైన ప్లాట్లు, విల్లా వంటి స్థిరాస్తులను గుర్తించినట్లు ఈడీ తన అధికారిక ప్రకటనలో పేర్కొంది.

జీఎస్ఎల్వీ-ఎఫ్18 ప్రయోగం విజయవంతం.. ఇస్రోకు సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు

హైదరాబాద్, అక్టోబర్ 31: శుక్రవారం అర్ధరాత్రి 11.51 గంటలకు ఆంధ్రప్రదేశ్‌లోని షార్ (శ్రీహరికోట సతీష్ ధావన్ స్పేస్ సెంటర్) నుంచి భారత అంతరిక్ష పరిశోధన సంస్థ జీఎస్ఎల్వీ-ఎఫ్18 రాకెట్‌ను విజయవంతంగా ప్రయోగించింది. దీని ద్వారా అత్యాధునిక నావిగేషన్ ఉపగ్రహం ఎన్‌విఎస్-03 ని నింగిలోకి పంపింది. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇస్రోను ప్రశంసిస్తూ.. శాస్త్రవేత్తలు, ఇంజినీర్లు, సాంకేతిక సిబ్బందికి అభినందనలు తెలిపారు.అత్యాధునిక నావిగేషన్ ఉపగ్రహం ఎన్‌విఎస్-03 ద్వారా భారత నావిగేషన్ సామర్థ్యాలకు మరింత బలం చేకూరుతుందని ముఖ్యమంత్రి రేవంత్ పేర్కొన్నారు. రవాణా, విమానయానం, సముద్ర నావిగేషన్ రంగాలకు మెరుగైన సేవలు అందుతాయన్నారు. పర్యవేక్షణ, అత్యవసర సేవల్లోనూ కీలకంగా మారనుందని తెలిపారు. ఇస్రో విజయం యావత్ దేశానికి గర్వకారణమన్న సీఎం.. భవిష్యత్తులో ఇస్రో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

కండరాల క్షీణతతో బాధపడే చిన్నారులకు అండగా ఉంటాం

హైదరాబాద్, అక్టోబరు 31 : కండరాల క్షీణత, బలహీనత (మస్క్యులర్ డిస్ట్రోఫీ)తో బాధపడే చిన్నారులకు అండగా ఉంటామని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ భరోసా కల్పించారు. మస్క్యులర్ డిస్ట్రోఫీని జెనెటిక్ టెస్టుల ద్వారానే అరికట్టగలమని వ్యాఖ్యానించారు. కండరాల క్షీణత వ్యాధిపైన దేశవ్యాప్తంగా విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. (శనివారం) హైదరాబాద్‌లో మీడియాతో సీపీ సజ్జనార్ మాట్లాడారు. చాలా ప్రాంతాల్లో కండరాల క్షీణతతో బాధపడుతున్న చిన్నారులను తాను చూశానని తెలిపారు. బాధిత పిల్లలకు భారత్ ఎండీ ఫౌండేషన్ అండగా నిలుస్తోందని వెల్లడించారు. ఈ సందర్భంగా భారత్ ఎండీ ఫౌండేషన్‌ను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని అన్నారు.ప్రతి ఒక్కరికీ సామాజిక బాధ్యత ఉండాలి..మనలో ప్రతి ఒక్కరికీ సామాజిక బాధ్యత ఉండాలని సీపీ సజ్జనార్ సూచించారు. కండరాల క్షీణత అనేది చాలా తీవ్రమైన వ్యాధి అని చెప్పుకొచ్చారు. ఈ రోజుల్లో చాలామంది పిల్లలను కన్న తర్వాత చెత్తకుప్పల్లో పడేస్తున్నారని.. కానీ పిల్లలకు తీవ్రమైన వ్యాధి ఉన్నప్పటికీ, వాళ్లను అపురూపంగా చూసుకుంటున్నారని... అలాంటి తల్లిదండ్రులు చాలా గ్రేట్ అని అభినందించారు. ఈ వ్యాధి ఉన్న చిన్నారుల సింగిల్ పేరెంట్స్‌ను కూడా తాను చాలామందిని చూశానని అన్నారు. అలాంటి తల్లిదండ్రులకు తగిన గుర్తింపు ఇవ్వాలని సూచించారు.

జీహెచ్ఎంసీ తీరుపై హైకోర్టు ఆగ్రహం.. కూల్చివేతలపై ప్రశ్నల వర్షం

హైదరాబాద్: నిర్మాణాలపై జీహెచ్ఎంసీ వైఖరిపై హైకోర్టు ఆగ్రహం అనుమతులిచ్చి, క్రమబద్ధీకరించి మీరే కూల్చేస్తారా? అని ప్రశ్న మల్కాజ్‌గిరి డిఫెన్స్ హౌసింగ్ సొసైటీ కేసులో తీవ్ర వ్యాఖ్యలు కౌంటర్లు దాఖలు చేసేందుకు జీహెచ్ఎంసీ, హైడ్రాకు తుది గడువు 'నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడం, అక్రమ నర్మాణాలను క్రమబద్ధీకరించడం మీరే చేసి, ఇప్పుడు మళ్లీ వాటిని కూల్చివేయమని అడగడమేంటి?' అంటూ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ)పై తెలంగాణ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. భవన నిర్మాణ అనుమతులు, కూల్చివేతల విషయంలో జీహెచ్ఎంసీ వైరుధ్యపూరిత వైఖరిని కోర్టు తీవ్రంగా తప్పుబట్టింది.మల్కాజిగిరి మున్సిపాలిటీ పరిధిలో ఉన్న డిఫెన్స్ హౌసింగ్ కోఆపరేటివ్

సొసైటీకి సంబంధించిన వివాదంపై శుక్రవారం హైకోర్టులో విచారణ జరిగింది. ఈ సొసైటీ పరిధిలోని ప్లాట్లలో హైడ్రా చేపట్టిన కూల్చివేతలను సవాల్ చేస్తూ నర్సింహారెడ్డి తదితరులు పిటిషన్ దాఖలు చేశారు. మరోవైపు, సొసైటీకి చెందిన 6,039 చదరపు గజాల స్థలంలో జీహెచ్ఎంసీ డంపింగ్ యార్డ్ నిర్మించి, వాహనాలు పార్క్ చేస్తోందని సొసైటీ మరో పిటిషన్ వేసింది.జస్టిస్ జి.ఎం. మొహియుద్దీన్ ఈ కేసును విచారించారు. తమ వద్ద అన్ని అనుమతులు ఉన్నాయని, లేఅవుట్ కూడా క్రమబద్ధీకరించారని పిటిషనర్ల తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. దీనిపై స్పందించిన న్యాయమూర్తి, లేఅవుట్లను క్రమబద్ధీకరించిన తర్వాత, అందులోని ప్రజా వినియోగ స్థలాలను కాపాడాలని రెవెన్యూ, హైడ్రా శాఖలకు జీహెచ్ఎంసీ లేఖలు రాయడమేమిటని ప్రశ్నించారు. తమ సొంత స్థలంలోని నిర్మాణాలను తొలగించుకోకుండా, రెవెన్యూ శాఖను ఆశ్రయించాల్సిన అవసరం ఏమొచ్చిందని జీహెచ్ఎంసీని నిలదీశారు.ఈ నేపథ్యంలో, కౌంటర్లు దాఖలు చేసేందుకు జీహెచ్ఎంసీ, హైడ్రాలకు చివరి అవకాశంగా మూడు వారాల గడువు ఇస్తూ, తదుపరి విచారణను వాయిదా వేసింది.

తెలంగాణ పబ్లిక్ స్కూళ్లుగా మోడల్ పాఠశాలలు - రూ.787 కోట్లతో విద్యాశాఖ ప్రణాళిక

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలోని మోడల్ స్కూళ్లను సమూలంగా మార్చేందుకు విద్యాశాఖ చర్యలు చేపడుతోంది. అన్ని మోడల్ స్కూళ్లను తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు (టీపీఎస్?) గా మార్చే లక్ష్యంతో విద్యాశాఖ రూ.787 కోట్ల వ్యయంతో ప్రణాళికను రూపొందించింది. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించింది. దీనికి ఆమోదం లభిస్తే, వచ్చే విద్యా సంవత్సరం 2027-28 నుంచి ఈ మార్పులు అమల్లోకి వస్తాయి. ప్రస్తుతం ఈ పాఠశాలల్లో 6వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు తరగతులు ఉన్నాయి. కొత్త ప్రణాళిక ప్రకారం 1 నుంచి 5వ తరగతులను కూడా చేర్చనున్నారు.ప్రాథమిక తరగతుల కోసం రూ.582 కోట్లురాష్ట్రంలో 2012-13 విద్యా సంవత్సరంలో 194 మోడల్ స్కూళ్లను ఏర్పాటు చేశారు. ప్రాథమిక తరగతులను ప్రవేశపెట్టేందుకు ప్రతి పాఠశాలలో అదనంగా ప్రతి తరగతికి రెండు చొప్పున తరగతులు అవసరమవుతాయి. ఒక్కో పాఠశాలకు రూ.3 కోట్ల చొప్పున, మొత్తం రూ.582 కోట్లు ఖర్చవుతాయని విద్యాశాఖ అం చనా వేసింది. ఈ కార్యక్రమం కోసం ప్రభుత్వం 'ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్' (ఏఐబీ) నుంచి విద్యాశాఖ కోసం తీసుకోనున్న రుణంలో కొంత భాగాన్ని ఉపయోగించాలని ప్రతిపాదించారు.అసంపూర్తి పనుల కోసం రూ.205 కోట్లు105 మోడల్ స్కూళ్లలో భవన నిర్మాణాలు అసంపూర్తిగా ఉన్నాయని లేదా ఇతర మరమ్మతులు అవసరమని విద్యాశాఖ గుర్తించింది. 38 చోట్ల నిర్మాణాలు పాక్షికంగా మాత్రమే పూర్తయ్యాయి. మరో 67 చోట్ల నిర్మాణాలు ఇంకా ప్రారంభం కావాల్సి ఉంది. వీటితోపాటు కాంపౌండ్ వాల్‌ల నిర్మాణం, పాఠశాల ప్రాంగణాల అభివృద్ధి, క్రీడా మైదానాల ఏర్పాటు, బాస్కెట్‌బాల్ కోర్టుల నిర్మాణం వంటి వివిధ పనుల కోసం సుమారు రూ.205.54 కోట్లు అవసరమవుతాయి. ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యాశాఖ మొత్తం రూ.787.54 కోట్ల కోసం ప్రతిపాదనలను సమర్పించింది. ఇందులో ఏఐబీ రుణం నుంచి 70 శాతంకాగా, 30 శాతం నిధులను రాష్ట్ర ప్రభుత్వం సమకూరుస్తుంది.చేసింది.ప్రతి పాఠశాల వద్ద అదనంగా 300 సీట్లుప్రస్తుతం ఒక్కో పాఠశాలలో 6వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు 820 చొప్పున మొత్తం 1,59,000 సీట్లు అందుబాటులో ఉన్నాయి. వీటిలో సుమారు 1,10,000 సీట్లు భర్తీ అయ్యాయి. దీనివల్ల మొత్తం 194 పాఠశాలల్లో 58,200 సీట్లు అదనంగా అందుబాటులోకి వస్తాయి. మోడల్ స్కూల్స్‌లో ఉపాధ్యాయులు పూర్తిగా ఆంగ్ల మాధ్యమంలోనే బోధించడం ఒక ప్రత్యేకత. ఈ మార్పుల వల్ల ప్రాథమిక స్థాయి తరగతులకు మంచి స్పందన లభిస్తుందని అధికారులు ఆశిస్తున్నారు.

యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌కు విరాళాలు.. డీజీపీకి చెక్కుల అందజేత

హైదరాబాద్, అక్టోబరు 31 : యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌కు రూ.42.5 లక్షల సీఎస్ఆర్ నిధులు జమ అయ్యాయి. ఈ స్కూల్‌కు మూడు కార్పొరేట్ సంస్థల నుంచి రూ.42.5 లక్షల విరాళం అందాయి. కోహినూర్ గ్రూప్‌నకు చెందిన రూ.25 లక్షలను విరాళంగా అందజేశారు. ఈ మేరకు తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్‌కు సంస్థ ప్రతినిధులు చెక్కును ఇచ్చారు.పుజోలానా మెషినరీ ఫ్యాబ్రికేషన్స్ ఎండీ ఆదిత్య పాయ్, ఆర్యన్ ప్రెసిషన్ సంస్థ తరఫున రూ.10 లక్షల విరాళం అందజేశారు. దివ్యశక్తి గ్రూప్ వ్యవస్థాపక డైరెక్టర్ రవీంద్ర కుమార్ అగర్వాల్ రూ.7.5 లక్షలు ఇచ్చారు. విద్యాభివృద్ధికి ముందుకొచ్చిన సంస్థల ప్రతినిధులను డీజీపీ ఆనంద్ అభినందించారు. పోలీసు సిబ్బంది పిల్లల విద్యాభివృద్ధికి ఈ నిధులను వినియోగిస్తున్నట్లు తెలిపారు. సమాజానికి పోలీసు సిబ్బంది అందిస్తున్న సేవలను గుర్తిస్తూ ఆయా సంస్థలు సహకారం అందిస్తున్నాయని డీజీపీ ఆనంద్ పేర్కొన్నారు

ప్రైవేట్ ఆసుపత్రులకు లబ్ధి చేకూరుస్తున్న ఎమ్మెల్యే

మహబూబ్‌నగర్, అక్టోబర్ 31: ఇప్పటికైనా జడ్చర్ల ప్రభుత్వాసుపత్రిలో పూర్తి స్థాయిలో వైద్యులు, సిబ్బందిని కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి సి. లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం జడ్చర్లలో అంబేద్కర్ కళా భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆసుపత్రి బాగా లేదంటూ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తద్వారా ప్రైవేట్ ఆస్పత్రులకు లబ్ధి చేకూరుస్తున్నారని ఎమ్మెల్యే వైఖరిని ఎండగట్టారు.వైద్యులు, సిబ్బంది ఉంటే ఆసుపత్రికి పేషంట్స్ వస్తారా? లేక పేషంట్స్ వస్తే వైద్యులు వస్తారా? అని ఎమ్మెల్యేను ఆయన ప్రశ్నించారు. జడ్చర్ల, మిడ్జిల్ మండలాల పరిధిలోని 50 గ్రామాల ప్రజలు ఈ ఆసుపత్రికి వస్తారని వివరించారు. ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డిది బాధ్యతారాహిత్యం అని విమర్శించారు.జడ్చర్ల నియోజకవర్గంలో సమస్యల పరిష్కారాన్ని వదిలేసి ఎటువంటి రాజకీయాలు నడుస్తున్నాయో చూస్తున్నామని ఆయన పేర్కొన్నారు. హుందాగా రాజకీయాలు చేయాలని చాలా సార్లు కాంగ్రెస్ ఎమ్మెల్యేకు చెప్పానని తెలిపారు. ఎమ్మెల్యే సంస్కారం ఏమిటనేది ప్రజలంతా చూస్తున్నారని అన్నారు.జడ్చర్లకు మూడేళ్ల కిందట నీళ్లు వస్తే ఇప్పటికీ అదే వీడియో పెట్టి చూపిస్తున్నారంటూ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి వ్యవహారశైలిపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఆ తర్వాత ఎప్పుడూ నీళు రాలేదని చెప్పారు. నీ స్వగ్రామంలోని అసైన్డ్‌ల్యాండ్‌ను డబుల్ బెడ్ రూం ఇళ్లకు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేటాయించామని మాజీ మంత్రి లక్ష్మారెడ్డి గుర్తు చేశారు.

భర్త చనిపోతే భార్యకు పింఛను - దివ్యాంగ, గీత, డయాలసిస్ మొదలైన బాధితులకు భారీ ఊరట!

హైదరాబాద్ : తెలంగాణ ప్రభుత్వం ఆసరా పింఛన్ల బదిలీ ప్రక్రియలో ఒక చారిత్రాత్మక మార్పును తీసుకొచ్చింది. పింఛను పొందుతున్న వ్యక్తి మరణిస్తే, ఆ పింఛనును వారి జీవిత భాగస్వామి పేరుకు మార్చే ప్రక్రియను సులభతరం చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. గతంలో పింఛను పొందుతున్న భర్త మరణిస్తే ఆయన భార్యకు వితంతు పింఛను రావడానికి కొత్తగా దరఖాస్తు చేసుకోవాల్సి వచ్చేది. కార్యాలయాల చుట్టూ తిరగడం, అధికారుల పరిశీలన వంటి కారణాల వల్ల నెలల సమయం పట్టేది.ఇక నుంచి ఆ సమస్య లేకుండా ఆదేశాలు జారీచేసింది. ఇప్పటివరకు వృద్ధాప్య పింఛను పొందుతున్న భర్త మరణించిన సందర్భంలో అతని భార్యకు మాత్రమే పింఛను మంజూరు పొందే నిబంధన ఉండేది. దీనిని దివ్యాంగులు, గీత, చేనేత కార్మికులు, డయాలసిస్, హెచ్ఐవీ, ఫైలేరియా పింఛనుదారులకు కూడా విస్తరించాలని ప్రభుత్వం ఆదేశించింది. దీని ప్రకారం పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.దివ్యాంగ, గీత, చేనేత, ఇతర వర్గాలలో పింఛను పొందుతూ తమ భర్తలను కోల్పోయిన మహిళలు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. వారికి మద్దతుగా తక్షణ పింఛను సహాయం అందించాలని కోరుతూ సెర్ప్? సీఈఓ దివ్యా దేవరాజన్ ఇటీవల ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. వీటిని తక్షణమే ఆమోదిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని మంత్రి సీతక్క ఆదేశించారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి.భర్త మృతి చెందిన తర్వాత భార్యకు పింఛనుదివ్యాంగ, గీత, చేనేత కార్మికులు, డయాలసిస్, హెచ్ఐవీ, ఫైలేరియా వర్గాల కింద మరణించిన పింఛనుదారుడి భార్య వయస్సు 57 సంవత్సరాల కంటే తక్కువగా ఉంటే, వితంతు పింఛను ఇవ్వడం జరుగుతుంది. ఆమెకు 57 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉంటే వృద్ధాప్య పింఛను మంజూరు చేస్తారు.ు, బ్యాంకు పాస్‌బుక్ మొదటి పేజీ, మరణించిన పింఛనుదారుని ఆధార్ కార్డు, మరణ ధ్రువీకరణ పత్రంతో పాటు సమర్పించాలి. సంబంధిత అధికారులు పత్రాలను పరిశీలిస్తారు. చేయూత పోర్టల్‌లో వివరాలను నమోదు చేసి, అర్హతను నిర్ధరిస్తారు. ఆ తర్వాత పింఛను మంజూరు చేస్తారు.

ఆదివారం,
నవంబర్ 01, 2026

భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక

భారత క్రికెట్‌కు వైభవ్ సూర్యవంశీ మంచి పెట్టుబడి!

- యువ ఆటగాడిపై దిగ్గజ క్రికెటర్ సనత్ జయసూర్య ప్రశంసలు.. సహజసిద్ధమైన ఆటకు స్వేచ్ఛనివ్వాలని సూచన

టీమిండియా యువ క్రికెట్ సంచలనం వైభవ్ సూర్యవంశీపై శ్రీలంక క్రికెట్ దిగ్గజం సనత్ జయసూర్య ప్రశంసల వర్షం కురిపించారు. కేవలం 15 ఏళ్ల వయసులోనే తన అద్భుతమైన బ్యాటింగ్‌తో క్రికెట్ ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తున్న వైభవ్ భారత క్రికెట్ భవిష్యత్తుకు మంచి పెట్టుబడి అని అభివర్ణించారు. అతడిపై ఒత్తిడి పెంచకుండా సహజసిద్ధమైన ఆటతీరుతో ఆడేందుకు అవకాశం కల్పించాలని సూచించారు. ఇండియన్ సాఫ్ట్‌బాల్ క్రికెట్ లీగ్‌లో ముంబై రాయల్స్, మహారాష్ట్ర సూపర్ స్ట్రైకర్స్ జట్ల జెర్సీ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న జయసూర్య మీడియాతో మాట్లాడారు. వైభవ్ ఇంకా ఎంతోకాలం క్రికెట్ ఆడాలని, తన ప్రతిభను మరింతగా మెరుగుపరుచుకోవాలని ఆకాంక్షించారు. చిన్న వయసులోనే అద్భుతమైన ఆటతీరుతో ఆకట్టుకుంటున్న అతడికి తగిన ప్రోత్సాహం అందిస్తే భారత క్రికెట్‌కు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు.

అభిషేక్ శర్మపై ప్రశంసలు

టీమిండియా యువ ఆటగాడు అభిషేక్ శర్మను కూడా జయసూర్య ప్రశంసించారు. అతడు సమర్థవంతమైన ఆల్‌రౌండర్ అని, మైదానంలో ఎక్కడైనా తన ప్రతిభను ప్రదర్శించగలడని కొనియాడారు. భారత జట్టులో ప్రతిభావంతులైన ఆటగాళ్లకు కొదవలేదని అన్నారు. ఇంగ్లండ్‌తో ట్రై సిరీస్ ఫైనల్‌లో పాకిస్థాన్‌తో తలపడనున్న శ్రీలంక జట్టుకు ఈ ప్రదర్శనలు ఆత్మవిశ్వాసాన్ని ఇస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. వైట్‌బాల్ క్రికెట్‌లో బ్యాటర్ల ఆధిపత్యం పెరగడాన్ని స్వాగతించారు. ఇటీవల ఇంగ్లండ్‌పై 430 పరుగుల లక్ష్యాన్ని శ్రీలంక ఛేదించడం క్రికెట్‌లో పెరుగుతున్న బ్యాటింగ్ సామర్థ్యానికి నిదర్శనమని పేర్కొన్నారు.

పాక్ ప్రధాని షరీఫ్‌పై నెటిజన్ల ట్రోల్స్!

● ఆరు ఓవర్ల మ్యాచ్ విజయానికే ఇంత హడావుడా? సోషల్ మీడియాలో వ్యంగ్య వ్యాఖ్యలు

పాకిస్థాన్ ప్రధాని షహబాజ్ షరీఫ్ సోషల్ మీడియాలో నెటిజన్ల ట్రోలింగ్‌కు గురయ్యారు. భారత్‌తో జరిగిన హాంకాంగ్ సిక్సెస్ క్రికెట్ టోర్నీ మ్యాచ్‌లో పాకిస్థాన్ జట్టు విజయం సాధించడంతో ఆయన చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. ఈ విజయంపై షరీఫ్ హర్షం వ్యక్తం చేస్తూ పాకిస్థాన్ క్రికెట్ జట్టుకు అభినందనలు తెలిపారు. జట్టు ఆటతీరును ప్రశంసించడంతో పాటు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఛైర్మన్ మొహ్సిన్ నఖ్వీని కూడా అభినందించారు. అయితే ప్రధాని స్పందనపై సామాజిక మాధ్యమాల్లో భిన్నమైన అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. హాంకాంగ్ సిక్సెస్ అనేది సాధారణ క్రికెట్ మ్యాచ్‌లకు భిన్నంగా ఆరు ఓవర్లపాటు జరిగే ప్రత్యేక టోర్నమెంట్ అని, ఇందులో సాధించిన విజయానికి ఇంతటి ప్రాధాన్యత ఇవ్వడం ఏమిటంటూ పలువురు నెటిజన్లు వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. అంతర్జాతీయ స్థాయి ప్రధాన క్రికెట్ మ్యాచ్‌ల విజయాలతో పోల్చుతూ షరీఫ్ స్పందనను ఎగతాళి చేశారు. మరికొందరు పాకిస్థాన్ జట్టు విజయాన్ని అభినందించడంలో తప్పులేదని అభిప్రాయపడ్డారు. మొత్తంగా భారత్‌పై పాకిస్థాన్ సాధించిన విజయం కంటే ప్రధాని షరీఫ్ చేసిన వ్యాఖ్యలే సామాజిక మాధ్యమాల్లో ఎక్కువ చర్చకు దారితీశాయి.

సంజును తప్పించకుండానే వైభవ్‌కు ఛాన్స్!

దినేశ్ కార్తీక్ మాస్టర్ ప్లాన్.. అభిషేక్ శర్మకు విశ్రాంతి ఇవ్వాలని సూచన

భారత్, న్యూజిలాండ్ మధ్య జరుగుతున్న ఐదు టీ20ల సిరీస్‌లో చివరి మ్యాచ్‌కు ముందు టీమిండియా తుది జట్టు ఎంపిక ఆసక్తికరంగా మారింది. ఇప్పటికే 3-1తో సిరీస్‌ను కైవసం చేసుకున్న భారత జట్టు చివరి మ్యాచ్‌లోనూ విజయం సాధించి సిరీస్‌ను ఘనంగా ముగించాలని భావిస్తోంది. అయితే యువ సంచలనం వైభవ్ సూర్యవంశీకి మరో అవకాశం కల్పించాలా? సీనియర్ ఆటగాడు సంజు శాంసన్‌ను కొనసాగించాలా? అనే చర్చ క్రికెట్ వర్గాల్లో జోరుగా సాగుతోంది. ఈ నేపథ్యంలో భారత మాజీ క్రికెటర్ దినేశ్ కార్తీక్ ఆసక్తికరమైన సూచన చేశారు. వైభవ్ సూర్యవంశీని తుది జట్టులోకి తీసుకోవాలంటే సంజు శాంసన్‌ను తప్పించాల్సిన అవసరం లేదని, అభిషేక్ శర్మకు విశ్రాంతి కల్పించి వైభవ్‌కు అవకాశం ఇవ్వవచ్చని అభిప్రాయపడ్డారు. ప్రతిసారీ వైభవ్‌కు అవకాశం కల్పించే అంశం వచ్చినప్పుడు సంజు శాంసన్‌నే ఎందుకు తప్పించాలనే ప్రశ్నను ఆయన లేవనెత్తారు. సిరీస్ ఇప్పటికే భారత్ సొంతం కావడంతో చివరి మ్యాచ్‌లో ఆటగాళ్లకు విశ్రాంతి కల్పిస్తూ కొత్త కూర్పులను పరీక్షించవచ్చని సూచించారు.

అర్ష్‌దీప్‌కు విశ్రాంతి.. యువ బౌలర్లకు అవకాశం

బౌలింగ్ విభాగంలోనూ మార్పులు చేయవచ్చని కార్తీక్ పేర్కొన్నారు. అక్షర్ పటేల్‌ను జట్టులో కొనసాగిస్తూ, ఈ సిరీస్‌లో అద్భుతంగా రాణించిన అర్ష్‌దీప్ సింగ్‌కు విశ్రాంతి ఇవ్వవచ్చన్నారు. అతడి స్థానంలో మయాంక్ యాదవ్, ప్రిన్స్ యాదవ్ వంటి యువ ఆటగాళ్లకు అవకాశం కల్పించాలని సూచించారు. పరిస్థితులకు అనుగుణంగా అదనపు స్పిన్నర్‌ను పరీక్షించడం కూడా ఉపయోగకరంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. మరోవైపు, వైభవ్ సూర్యవంశీ గత మ్యాచ్‌ల్లో చూపిన దూకుడైన బ్యాటింగ్ అభిమానుల్లో అంచనాలను పెంచింది. మూడో టీ20లో 19 బంతుల్లో 45 పరుగులు చేసి తన సత్తా చాటాడు. గాయంతో దూరమైన ఇషాన్ కిషన్ తిరిగి జట్టులోకి రావడంతో నాలుగో మ్యాచ్‌లో వైభవ్‌కు చోటు దక్కలేదు. ఈ నేపథ్యంలో చివరి టీ20లో అతడికి అవకాశం లభిస్తుందా? అన్నది ఆసక్తికరంగా మారింది. కార్తీక్ సూచించిన మార్పులను జట్టు యాజమాన్యం పరిశీలిస్తుందా? అనేది మ్యాచ్‌లో తుది జట్టు ప్రకటనతో తేలనుంది.

హార్దిక్ పాండ్య కోసం భారీ ట్రేడ్ డీల్!

● శివమ్ దూబె, ఆయుశ్ మాత్రేను కోరుతున్న ముంబై ఇండియన్స్?.. సీఎస్కేకు అశ్విన్ కీలక సూచనలు

చెన్నై: ఐపీఎల్‌లో ఆటగాళ్ల ట్రేడింగ్‌పై ఇప్పటి నుంచే ఆసక్తికరమైన చర్చ మొదలైంది. ముఖ్యంగా భారత స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యను ముంబై ఇండియన్స్ నుంచి చెన్నై సూపర్ కింగ్స్‌కు తీసుకురావాలనే ఊహాగానాలు క్రికెట్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఈ నేపథ్యంలో టీమిండియా మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ చేసిన వ్యాఖ్యలు మరింత ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. హార్దిక్ పాండ్య వంటి విలువైన ఆటగాడిని జట్టులోకి తీసుకోవాలంటే చెన్నై సూపర్ కింగ్స్ భారీ మూల్యం చెల్లించాల్సి ఉంటుందని అశ్విన్ అభిప్రాయపడ్డాడు. ముఖ్యంగా శివమ్ దూబెతో పాటు యువ ఆటగాడు ఆయుశ్ మాత్రేను కూడా ట్రేడ్‌లో భాగంగా ఇవ్వాల్సి రావచ్చని పేర్కొన్నాడు. హార్దిక్ సేవలు పొందాలంటే ముంబై ఇండియన్స్ కోరే ఆటగాళ్ల విషయంలో సీఎస్కే సిద్ధంగా ఉండాలని సూచించాడు.

దూబెతో పాటు యువ ఆటగాడిపైనా కన్ను!

చెన్నై జట్టులో శివమ్ దూబె కీలక బ్యాటర్‌గా కొనసాగుతున్నాడు. ముఖ్యంగా స్పిన్ బౌలింగ్‌ను సమర్థంగా ఎదుర్కొంటూ భారీ షాట్లు ఆడగల సామర్థ్యం అతడి సొంతం. మరోవైపు యువ ఆటగాడు ఆయుశ్ మాత్రే భవిష్యత్తులో జట్టుకు ఉపయోగపడే ప్రతిభావంతుడిగా గుర్తింపు పొందుతున్నాడు. ఇలాంటి ఇద్దరు ఆటగాళ్లను వదులుకోవడం సీఎస్కేకు అంత సులభమైన విషయం కాదు. అయితే హార్దిక్ వంటి ఆల్‌రౌండర్ జట్టులో ఉంటే బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో సమతూకం పెరుగుతుందని క్రికెట్ విశ్లేషకుల అభిప్రాయం.

ఇతర ఆటగాళ్లతోనూ ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు

హార్దిక్ పాండ్య ట్రేడ్ వ్యవహారంలో మరో ప్రత్యామ్నాయంగా శివమ్ దూబె, నాథన్ ఎల్లిస్, ఉర్విల్ పటేల్ వంటి ఆటగాళ్లను కలిపి ప్రతిపాదించే అవకాశాన్ని కూడా అశ్విన్ ప్రస్తావించినట్లు కథనం పేర్కొంది. అలాగే హార్దిక్‌తో పాటు దీపక్ చాహర్‌ను కూడా తీసుకునే అంశాన్ని పరిశీలించవచ్చనే అభిప్రాయాన్ని వెల్లడించాడు. దీంతో ఈ ట్రేడ్ వ్యవహారం ఐపీఎల్ అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది. అయితే హార్దిక్ పాండ్య జట్టు మార్పుపై ఇప్పటివరకు ముంబై ఇండియన్స్ లేదా చెన్నై సూపర్ కింగ్స్ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. అశ్విన్ చేసినవి ప్రతిపాదనలు, క్రికెట్ విశ్లేషణలో భాగమైన అభిప్రాయాలు మాత్రమే. నిజంగా ఈ ట్రేడ్ కార్యరూపం దాల్చుతుందా? సీఎస్కే కీలక ఆటగాళ్లను వదులుకుంటుందా? అన్నది వేచి చూడాలి.

భారత మహిళల క్రికెట్‌కు స్వర్ణోత్సవం

- తొలి టెస్టు మ్యాచ్‌కు 50 ఏళ్లు.. చరిత్రను గుర్తుచేసిన బీసీసీఐ

బెంగళూరు, అక్టోబర్ 31: భారత మహిళల క్రికెట్ చరిత్రలో అక్టోబర్ 31 చిరస్మరణీయమైన రోజు. సరిగ్గా 50 ఏళ్ల క్రితం 1976 అక్టోబర్ 31న బెంగళూరులోని ఎం. చిన్నస్వామి స్టేడియం వేదికగా భారత మహిళల జట్టు వెస్టిండీస్‌తో తన తొలి అధికారిక టెస్టు మ్యాచ్ ఆడింది. ఈ చారిత్రక ఘట్టానికి ఐదు దశాబ్దాలు పూర్తయిన సందర్భంగా భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) ప్రత్యేకంగా స్పందించింది. అప్పటి మధుర జ్ఞాపకాలను గుర్తుచేస్తూ సామాజిక మాధ్యమాల్లో ప్రత్యేక పోస్టును విడుదల చేసింది. అలాగే భారత మహిళల జట్టుకు నాయకత్వం వహించిన మాజీ కెప్టెన్లను సత్కరించింది. ఆ తొలి టెస్టులో 17 ఏళ్ల యువ లెగ్ స్పిన్నర్ శుభాంగి కులకర్ణి తన అరంగేట్రంలోనే అద్భుత ప్రదర్శన చేసింది. ఐదు వికెట్లు పడగొట్టి వెస్టిండీస్ జట్టును 274 పరుగులకే పరిమితం చేయడంలో కీలక పాత్ర పోషించింది. మరోవైపు భారత కెప్టెన్ శాంతా రంగస్వామి తన బ్యాటింగ్‌తో ప్రత్యేక గుర్తింపు పొందారు. వెస్టిండీస్ బౌలర్ ప్యాట్రిషియా విటేకర్ బౌలింగ్‌లో భారీ సిక్స్ బాదారు. అంతర్జాతీయ క్రికెట్‌లో భారత మహిళా క్రికెటర్ సాధించిన తొలి సిక్స్‌గా ఇది చరిత్రలో నిలిచిపోయింది. భారత్ 269/6 స్కోరు వద్ద తొలి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసి విజయం కోసం ప్రయత్నించినప్పటికీ, చివరి రోజు ఆట ఆలస్యంగా ప్రారంభం కావడంతో మ్యాచ్ డ్రాగా ముగిసింది.

ఎన్నో కష్టాలను అధిగమించి.. ప్రపంచ స్థాయికి

నాటి నుంచి నేటి వరకు భారత మహిళల క్రికెట్ ఎన్నో మైలురాళ్లను అధిగమించింది. ప్రారంభ దశలో పరిమిత వసతులు, ఆర్థిక ఇబ్బందులు, తగిన గుర్తింపు లేకపోవడం వంటి సవాళ్లను ఎదుర్కొంటూ మహిళా క్రికెటర్లు ఆటను కొనసాగించారు. వారి కృషి, పట్టుదలతోనే నేడు భారత మహిళల క్రికెట్ ప్రపంచ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందుతోంది. హర్మన్‌ప్రీత్ కౌర్, స్మృతి మంధాన, షఫాలీ వర్మ, జెమీమా రోడ్రిగ్స్ వంటి స్టార్ క్రీడాకారిణులు తమ ప్రతిభతో కోట్లాది మంది అభిమానులను సంపాదించుకున్నారు. బీసీసీఐ కాంట్రాక్టులు, మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్), ప్రకటనల ద్వారా నేటి క్రీడాకారిణులకు మరిన్ని అవకాశాలు లభిస్తున్నాయి.

లార్డ్స్ మైదానంలోనూ చారిత్రక విజయం

మహిళల క్రికెట్ ప్రస్థానంలో మరో కీలక ఘట్టం లార్డ్స్ మైదానంలో చోటుచేసుకుంది. క్రికెట్‌కు పుట్టినిల్లుగా పేరొందిన లార్డ్స్‌లో తొలిసారిగా జరిగిన మహిళల టెస్టు మ్యాచ్‌లో భారత్ ఇంగ్లండ్‌పై 270 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. ఈ విజయం ప్రపంచ క్రికెట్‌లో భారత మహిళా జట్టు సత్తాను చాటింది. ఐదు దశాబ్దాల క్రితం తొలి టెస్టుతో ప్రారంభమైన ప్రయాణం నేడు అంతర్జాతీయ స్థాయిలో ఎన్నో విజయాలకు బాటలు వేసింది. ఈ స్వర్ణోత్సవం సందర్భంగా నాటి మహిళా క్రికెటర్ల త్యాగాలు, పోరాటం, అంకితభావాన్ని క్రికెట్ అభిమానులు గుర్తుచేసుకుంటున్నారు.

ఆదివారం,
నవంబర్ 01, 2026

భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక

ద్వంద్వ ప్రమాణాలపై అనుపమ ఆవేదన

యంగ్ హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ సోషల్ మీడియాలో పెట్టిన ఒక ఎమోషనల్ పోస్ట్ ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. మనుషుల ప్రవర్తనలోని ద్వంద్వ ప్రమాణాలపై ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరి పేరునూ నేరుగా ప్రస్తావించనప్పటికీ, ఆమె వ్యాఖ్యలు నెట్టింట వైరల్ అవుతున్నాయి."ఒకప్పుడు మిమ్మల్ని తప్పు చేసినట్టు భావించేలా చేసిన పనులే, పాత్రలు తారుమారైనప్పుడు సర్వసాధారణంగా మారడం విచిత్రంగా ఉంటుంది" అంటూ తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో అనుపమ పేర్కొన్నారు. సంతోషంగా ఉండటం, ఇష్టమైన వారిని మెచ్చుకోవడం వంటి చిన్న చిన్న విషయాలను కూడా తప్పుగా చిత్రీకరించారని, పదేపదే వివరణలు ఇచ్చుకునేలా చేసి, క్షమాపణలు చెప్పే స్థితికి నెట్టారని ఆమె వాపోయారు.

అయితే, అవే పనులను ఇప్పుడు ఇతరులు ఎలాంటి మొహమాటం లేకుండా బహిరంగంగా చేస్తున్నారని, దీన్నిబట్టి "సమస్య మనం ఏం చేశామన్నది కాదు, అది ఎవరు చేశారన్నదే ముఖ్యం" అని తనకు అర్థమైందని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా తన ఫాలోవర్స్‌కు కూడా అనుపమ ఒక విజ్ఞప్తి చేశారు. ఎవరి కామెంట్‌కు రిప్లై ఇచ్చానో పోల్చి చూస్తూ తనకు ట్యాగ్‌లు, మెసేజ్‌లు పెట్టవద్దని కోరారు. "నాకు సోషల్ మీడియాకు అతీతంగా సొంత బాధ్యతలు, పోరాటాలు ఉన్నాయి. ఒత్తిడి కోసం ఆన్‌లైన్‌లో నటిస్తూ బతకలేను" అని ఆమె స్పష్టం చేశారు. కొద్ది రోజుల క్రితం ఒక ప్రేమ వ్యవహారం వల్ల మానసిక ప్రశాంతత కోల్పోయానని చెప్పిన అనుపమ, ఇప్పుడు ఈ పోస్ట్ పెట్టడంతో ఇది ఎవరిని ఉద్దేశించిందనే చర్చ జరుగుతోంది.

'ఆర్‌సీ17'లో చరణ్ సరసన తెలుగమ్మాయి?.. ఎవరీ సాత్విక వీరవల్లి?

మెగాపవర్ స్టార్ రామ్ చరణ్, క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ కలయికలో 'రంగస్థలం' వంటి ఇండస్ట్రీ హిట్ తర్వాత రాబోతున్న పాన్ ఇండియా చిత్రం 'ఆర్‌సీ17'పై అంచనాలు ఆకాశాన్నంటుతున్నాయి. మైత్రీ మూవీ మేకర్స్ ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న ఈ భారీ ప్రాజెక్ట్ ముహూర్తపు పూజా కార్యక్రమాలు నవంబర్ 1న వైభవంగా జరగనున్నాయి. సినిమా సెట్స్‌పైకి వెళ్లేందుకు సర్వం సిద్ధమవుతున్న ఈ తరుణంలో చిత్ర కథానాయిక ఎంపిక టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ రేసులో ఎందరో ప్రముఖ నటీమణులను వెనక్కి నెట్టి, అమెరికాలో పుట్టి పెరిగిన తెలుగమ్మాయి సాత్విక వీరవల్లికి అవకాశం దక్కినట్లు బలమైన ప్రచారం జరుగుతోంది.'ఆర్‌సీ17' ప్రకటన వెలువడిన నాటి నుంచే హీరోయిన్ ఎవరనే దానిపై అనేక ఊహాగానాలు వినిపించాయి. గతంలో చైల్డ్ ఆర్టిస్ట్‌గా మెప్పించి, 'ధురంధర్' సిరీస్‌తో విజయాలు అందుకున్న సారా అర్జున్‌తో పాటు రుక్మిణి వసంత్, అనీత్ పడ్డ, అనస్వర రాజన్ వంటి యువ నటీమణుల పేర్లు ప్రముఖంగా పరిశీలనలో ఉన్నట్లు వార్తలొచ్చాయి. అయితే, దర్శకుడు సుకుమార్ తనదైన శైలిలో కథలోని గ్రామీణ వాతావరణానికి, పాత్రలోని సహజత్వానికి సరిగ్గా సరిపోయే కొత్త ముఖం కోసం అన్వేషించినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే ఆయన దృష్టి సాత్విక వీరవల్లిపై పడినట్లు సమాచారం. ఇప్పటికే ఆమె స్క్రీన్ టెస్ట్, నటన పట్ల చిత్ర బృందం సంతృప్తిగా ఉందని, రామ్ చరణ్ సరసన ఆమె ఎంపిక దాదాపు ఖరారైందని ఫిల్మ్‌నగర్ వర్గాలు కోడై కూస్తున్నాయి.

అందరి దృష్టి సాత్విక వీరవల్లిపైనే!

ప్రస్తుతం అందరి దృష్టిని ఆకర్షిస్తున్న సాత్విక వీరవల్లి బహుముఖ ప్రజ్ఞాశాలి. ఆమె అమెరికాలో జన్మించినప్పటికీ, ఆమె కుటుంబ మూలాలు తమిళనాడులోని చెన్నైకి చెందిన తెలుగు కుటుంబానికి సంబంధించినవి. చదువులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన సాత్విక, అమెరికాలోని ప్రఖ్యాత యూనివర్సిటీ ఆఫ్ ఇల్లినాయిస్, వాండర్‌బిల్ట్ యూనివర్సిటీల నుంచి ఇంజనీరింగ్ పట్టాలు అందుకున్నారు. విద్యతో పాటు భారతీయ శాస్త్రీయ నృత్యంలోనూ ప్రావీణ్యం సంపాదించారు. నటనపై ఉన్న ఆసక్తితో చిత్రసీమలోకి అడుగుపెట్టిన ఆమె, ఇప్పటికే దర్శకుడు పవన్ సాదినేని దర్శకత్వంలో, ప్రముఖ నటుడు దుల్కర్ సల్మాన్ హీరోగా తెరకెక్కుతున్న 'ఆకాశంలో ఒక తార' చిత్రంలో హీరోయిన్‌గా చేస్తున్నారు. తొలి సినిమా విడుదల కాకముందే, రామ్ చరణ్-సుకుమార్ వంటి భారీ పాన్-ఇండియా కాంబినేషన్‌లో అవకాశం దక్కించుకోవడం సాత్విక కెరీర్‌కు ఒక మైలురాయిగా నిలవనుంది. సుకుమార్ మార్క్ భావోద్వేగాలు, చరణ్ మాస్ స్క్రీన్ ప్రెజెన్స్‌తో రానున్న ఈ చిత్రంలో తెలుగమ్మాయికి అవకాశం దక్కడంపై సినీ ప్రియుల్లో ఆసక్తి నెలకొంది. నవంబర్ 1న జరగనున్న పూజా కార్యక్రమాల్లో కథానాయిక ఎవరనే దానిపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉన్నందున, ఈ వార్తలపై పూర్తి స్పష్టత కోసం మరికొన్ని గంటలు వేచి చూడక తప్పదు

'ఐఫా'లో 12 అవార్డులతో సత్తా చాటిన 'ధురంధర్'.. ఉత్తమ నటుడిగా రణ్‌వీర్ సింగ్

భారత చలనచిత్ర రంగంలో ప్రతిష్ఠాత్మకంగా భావించే 26వ అంతర్జాతీయ భారత ఫిల్మ్ అకాడమీ (ఐఫా) అవార్డుల ప్రదానోత్సవం అట్టహాసంగా జరిగింది. ఈ వేడుకలో, ఆదిత్య ధర్ దర్శకత్వంలో వచ్చిన స్పై-యాక్షన్ థ్రిల్లర్ 'ధురంధర్' చిత్రం తిరుగులేని ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. ఏకంగా 12 అవార్డులను కైవసం చేసుకుని ఈ ఏడాది ఐఫాలో అతిపెద్ద విజేతగా నిలిచింది. ఈ చిత్రంలో అద్భుతమైన నటనకు గాను రణ్‌వీర్ సింగ్ ఉత్తమ నటుడిగా అవార్డును గెలుచుకున్నారు. 'ధురంధర్' చిత్రానికి ఉత్తమ చిత్రంతో పాటు దర్శకుడిగా ఆదిత్య ధర్‌కు అవార్డు లభించింది. అంతేగాక ఉత్తమ ఒరిజినల్ కథ, ఉత్తమ స్క్రీన్‌ప్లే, ఉత్తమ సంభాషణల విభాగాల్లోనూ ఆదిత్య ధర్ అవార్డులు గెలుచుకోవడం విశేషం. ఇదే చిత్రంలో నటనకు గాను సంజయ్ దత్ ఉత్తమ సహాయ నటుడిగా, అక్షయ్ ఖన్నా ఉత్తమ ప్రతినాయకుడిగా ఎంపికయ్యారు. ఉత్తమ సంగీత దర్శకుడిగా శశ్వత్ సచ్‌దేవ్‌కు కూడా 'ధురంధర్' చిత్రానికే అవార్డు దక్కింది.మరోవైపు 'సైయారా' చిత్రంలో అద్భుతమైన నటన కనబరిచిన అనీత్ పడ్డా ఉత్తమ నటి (ప్రధాన పాత్ర) అవార్డును సొంతం చేసుకున్నారు. 'జాలీ ఎల్ఎల్‌బీ 3' చిత్రంలో నటనకు హ్యూమా ఖురేషి ఉత్తమ సహాయ నటిగా నిలిచారు. సంగీత విభాగంలో 'సైయారా' చిత్రం పలు అవార్డులు గెలుచుకుంది.

ఈ చిత్రంలోని పాటకు ఇర్షాద్ కమిల్ ఉత్తమ గేయ రచయితగా, ఫహీమ్ అబ్దుల్లా ఉత్తమ నేపథ్య గాయకుడిగా, శ్రేయా ఘోషల్ ఉత్తమ నేపథ్య గాయనిగా అవార్డులు అందుకున్నారు.

కాగా, ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించిన 'అవతార్: ఫైర్ & యాష్' ఉత్తమ అంతర్జాతీయ చిత్రంగా ఎంపికైంది.

డిజిటల్ విభాగంలోనూ ఆసక్తికర ఫలితాలు వెలువడ్డాయి. షారుఖ్ ఖాన్ తనయుడు ఆర్యన్ ఖాన్ దర్శకత్వం వహించిన 'ది బాడ్స్ ఆఫ్ బాలీవుడ్' ఉత్తమ వెబ్ సిరీస్‌గా, ఉత్తమ దర్శకత్వ సిరీస్‌గా రెండు అవార్డులను గెలుచుకుంది.

విమర్శకుల ప్రశంసలు పొందిన 'పాతాళ్ లోక్ సీజన్ 2' సిరీస్‌లో నటనకు గాను జైదీప్ అహ్లావత్ ఉత్తమ నటుడిగా, తిలోత్తమ షోమ్ ఉత్తమ నటిగా అవార్డులు అందుకున్నారు.

సుకేశ్ కేసు: నటి నోరా ఫతేహీకి ఢిల్లీ హైకోర్టు సమన్లు

బాలీవుడ్ నటి, డ్యాన్సర్ నోరా ఫతేహీకి ఢిల్లీ హైకోర్టు సమన్లు జారీ చేసింది. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సుకేశ్ చంద్రశేఖర్ రూ. 200 కోట్ల మనీలాండరింగ్, దోపిడీ కేసులో ప్రాసిక్యూషన్ తరఫున సాక్షిగా హాజరుకావాలని ఆదేశించింది. నవంబర్ 2న వ్యక్తిగతంగా కోర్టు ముందు హాజరు కావాలని స్పష్టం చేసింది. ఈ కేసుకు సంబంధించి దాఖలు చేసిన మూడో అనుబంధ ఛార్జిషీట్‌లో నోరా ఫతేహీని ప్రాసిక్యూషన్ విట్నెస్ గా చేర్చారు.సీనియర్ అధికారులమంటూ బెదిరింపులకు పాల్పడిన సుకేశ్ చంద్రశేఖర్... 2020-21 మధ్య ఢిల్లీలోని రోహిణి జైలు నుంచే ఓ పెద్ద దోపిడీ రాకెట్‌ను నడిపినట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు. రాన్‌బాక్సీ మాజీ ప్రమోటర్ శివిందర్ మోహన్ సింగ్ భార్య అదితి సింగ్‌ను టార్గెట్ చేసి, జైలులో ఉన్న ఆమె భర్తను విడిపిస్తానని నమ్మించి ఆమె నుంచి దాదాపు రూ. 200 కోట్లు వసూలు చేశాడనే ఆరోపణలు ఆయనపై ఉన్నాయి. ఈ వ్యవహారంపై ఢిల్లీ పోలీసుల ఆర్థిక నేరాల విభాగం విచారణ జరిపి... మహారాష్ట్ర కంట్రోల్ ఆఫ్ ఆర్గనైజ్డ్ క్రైమ్ యాక్ట్ కింద అభియోగాలు నమోదు చేసింది.ఈ కేసు విచారణలో భాగంగా గతంలోనే ఆర్థిక నేరాల విభాగం అధికారులు నోరా ఫతేహీని సుదీర్ఘంగా ప్రశ్నించారు. సీఆర్‌పీసీ సెక్షన్ 164 కింద ఆమె వాంగ్మూలాన్ని కూడా నమోదు చేశారు. తనకు సుకేశ్‌తో నేరుగా పరిచయం లేదని, అతని భార్య లీనా మరియా పాల్ ద్వారానే మాట్లాడానని నోరా అధికారులకు తెలిపారు. 2020 డిసెంబర్‌లో చెన్నైలో జరిగిన ఓ ప్రైవేట్ కార్యక్రమానికి కేవలం వృత్తిపరంగానే హాజరయ్యానని ఆమె వివరించారు.

Edited,Printed,Published and Owend by CHITLA DIVYA ,Printed at POTHUGANTI RACHANA , G2, TSRINIVAS, ROAD NO : 4 , RANGAREDDY , Hyderabad- 500035 . Published at H.NO : 177/P , PLOT NO : 402 ANJAMMA RESIDENCY , MANIKONDA , Hyderabad - 500089, Telangana. Editor : CHITLA VIJAYKUMAR REDDY , RNI : TGTEL/26/A0153 e-mail : bhavishyatprajapalana@gmail.com , Cell : 81061 86888